ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-1-2026 మంగళవారం సంపుటి: 31 సంచిక: 343 పేజీలు: 16 వెల: 6.50


జెకెలో మసీదులను జల్లెడ పడుతున్న పోలీసులు

ఇరాన్‌పై సైనిక చర్యకు యుఎస్ రెడీ!

5లో






# 16% వృద్ధిరేటు లక్ష్యం



సోమవారం మంత్రులు, కలెక్టర్లతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

## 2026లోనూ ఉత్తమ ఫలితాలు సాధిద్దాం

### విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.1.19 తగ్గిస్తాం

### ఈ యేడాదిలోనే ల్యాండ్ రికార్డుల పూర్తి ప్రక్షాళన

### పోలవరం మిగులు జలాలు తెలంగాణ వాడుకోవచ్చు

### మంత్రులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** సవాళ్లను అధిగమించి 2025లో సాధించిన ఫలితాలకు మించి ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. విధ్వంసమైన వ్యవస్థలను గాడిన పెట్టి సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. 2025 ఏడాదిలో మంచి ఫలితాలతో ప్రజల ఆశల్ని నిలబెట్టి విశ్వాసాన్ని మళ్లీ నింపామని తెలిపారు. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో మంత్రులు, సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరయ్యారు.

**సంక్షేమ పాలనకు మరొక మైలురాయి:** గత ప్రభుత్వ విధానాలతో కనీసం అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని పరిస్థితి నుంచి సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని సీఎం చంద్రబాబు అన్నారు. 'తల్లికి వందనం ద్వారా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు వేశాం. స్త్రీశక్తి ద్వారా 3.5 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారు. దీని కోసం ఇప్పటి వరకూ రూ.1114 కోట్లు వ్యయం చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశాం. దీపం 2.0 ద్వారా 2 కోట్ల సిలిండర్లను ఇప్పటికి పంపిణీ చేయగలిగాం. దీనికి రూ.2684 కోట్లు వ్యయం చేశాం. ఏడాదిన్నరలో రూ.50 వేల కోట్ల మేర సామాజిక పెన్షన్లను అందించటంలో సంక్షేమంలో కొత్త మైలు రాయిని సాధించాం. 70 వరకూ పెద్ద పథకాలు, >>2



## తెలంగాణ పిటిషన్‌కు విచారణ అర్హత లేదు..

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు

### పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై పిటిషన్ ఉపసంహరించిన తెలంగాణ సర్కార్

**విజయవాడ.జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను కొనసాగించలేమని, ఈ కేసుతో కర్ణాటక, మహారాష్ట్రవంటి ఇతర రాష్ట్రాలు కూడా ముడిపడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. అందుకే, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు (మీడియేషన్ లేదా సివిల్ సూట్) ద్వారా పరిష్కారం కోరవచ్చని సూచించింది. దీంతో, తమ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టుకు సింఘ్వీ తెలిపారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం >>2



## పిఎస్ఎల్‌వి-సి62 ప్రయోగం విఫలం

### నాలుగో దశలో సాంకేతిక లోపం

**సూళ్లూరుపేట, జనవరి 12 ప్రభాతవార్త:** ఇస్రో విజయాల పరంపరకు బ్రేక్ పడింది. నూతన సంవత్సర ప్రారంభంలో నిర్వహించిన ప్రథమ ప్రయోగం విఫలమై ఇస్రోలో నిరాశ నింపింది. సోమవారం ఉదయం 10 గంటల 18 నిమిషాలకు శ్రీహరికోటలోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి కౌంట్‌డౌన్ పూర్తి కాగానే పిఎస్ఎల్‌వి- సి62 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. 18 నిమిషాల ప్రయోగ గమనం జరగాల్సి ఉండగా, 8 నిమిషాల 41 సెకన్లు మాత్రమే పయనించిన రాకెట్ గ్రౌండ్ స్టేషన్‌తో లింక్ తెగిపోయింది. మొదటి దశ, రెండో దశ, మూడవ దశలు పూర్తయిన తర్వాత నాలుగవ దశలో రాకెట్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపేందుకు మొరాయించింది. అప్పటి నుంచి ప్రయోగం లైవ్ ఇస్తున్న ఇస్రో వర్గాలు లైవ్ లింకును నిలిపేశారు. దీంతో ఏమి జరుగుతుందో తెలియక ప్రతి ఒక్కరు ఉత్కంఠకు గురయ్యారు.

**శాస్త్రవేత్తల్లో ఉత్కంఠ:** నాలుగో దశలో రాకెట్ గమనం గతి తప్పి ఇగ్నిషియం నిలిచిపోవడమే కాకుండా కక్ష్యలోకి వెళ్లకుండా పల్టీలు కొట్టింది. మూడో దశల గమనం విజయంపై మిషన్ కంట్రోల్ >>2

## భారత్, జర్మనీ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం



### రక్షణ,భద్రత రంగాల్లో పరస్పర సహకారం, ఎఐ, సెమికండక్టర్, స్పేస్‌లో తోడ్పాటు

### జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌తో ప్రధాని మోడీ ద్వైపాక్షిక భేటీ

**గాంధీనగర్, జనవరి 12:** భారత్ జర్మనీలమధ్య రక్షణ, భద్రత రంగాల్లో పరస్పరసహకారం మరింత పెంపొందించుకునేదిశగా ద్వైపాక్షిక భేటీ జరిగిందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. జర్మనీ ఛాన్సలర్‌ఫ్రెడరిక్ మెర్జ్‌తో నిర్వహించిన ద్వైపాక్షిక భేటీ అనంతరం సోమవారం ఇరువురు నేతలు మీడియాతో మాట్లాడారు. రక్షణరంగ వాణిజ్యం మరింత సులభతరం అయిందని ఆయన అన్నారు. పునరుత్పత్తి విద్యుత్‌రంగంలో కూడా భారత్ జర్మనీలు ఒకే విధమైన ప్రాధాన్యతలతోముందుకుపోతున్నాయన్నారు. రెండుదేశాలు ఇండియా జర్మనీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటుచేసి భవిష్యత్తు సహకారం మరింతపెంపొందించుకుంటామన్నారు. జర్మనీ ఛాన్సలర్ మెర్జ్‌మాట్లాడుతూ భారత్ జర్మనీ దేశాల దౌత్యబంధం నేటికి 75 ఏళ్లు పూర్తవుతుందని వాణిజ్యం పెట్టుబడులపరంగా మరింత బంధం పెరుగుతుందని, వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త సంకల్పాన్ని ఇస్తుందన్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యానికి 25 ఏళ్ల అవుతున్నదని, దౌత్యసంబంధాలు 75 ఏళ్లుగా కొనసాగుతున్నాయన్నారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 50 బిలియన్ డాలర్లకు పెరిగిందని చెప్పారు. యూరోపియన్ దేశాల కూటమితో జరిగే వాణిజ్యంలో 25శాతం జర్మనీ వాటాయే ఉందని అన్నారు. ప్రధానిమోడీ మాట్లాడుతూ భారత్‌లో రెండువేలకుపైగా జర్మనీ కంపెనీలు ఉన్నాయని భారత్‌లో అపార అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనడానికి ఈ కంపెనీలు దీర్ఘకాలంగా >>2

## 14 మంది ఐఎఎస్‌ల బదలీ

### పౌర సరఫరాల డైరెక్టర్‌గా శ్రీనివాస్ నూపుర్ అజయ్ కుమార్ నియామకం

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సమతుల్యంగా నడిపించేందుకు 14 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ జారీ చేశారు. ఈ మార్పులు జిల్లాస్థాయి పరిపాలనా శాఖల్లో కీలక బాధ్యతలను పునర్విభజన చేసేలా ఉన్నాయి. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా శ్రీవాస్ నుపుర్ అజయ్ కుమార్,గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీ కల్పన కుమారి బదిలీ, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పన కుమారి నియమించారు. విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కతవాటె మయూర్ అశోక్ బదిలీ చేసారు. ఆయనను గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. తిరుపతి జేసీ, తుడా వైఎస్ ఛైర్మన్ గా ఆర్.గోవిందరావు >>2 నియమితుల

**ఉద్యోగులకు శుభవార్త**

## డిఏ అరియర్స్ రూ.1,100 కోట్లు విడుదల

### పోలీసుల కివ్వాల్సిన సరెండర్ లీవులకు రూ.110 కోట్లు మంజూరు

**విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులకు కూటమి ప్రభుత్వం సంక్రాంతి పండుగ వేళ శుభవార్త చెప్పింది. పెండింగ్‌లో ఉన్న డిఎ, డిఆర్ అరియర్స్ చెల్లింపుల కోసం రూ.1,100 కోట్లు విడుదల చేసింది. అలాగే పోలీసులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవులకు రూ.110 కోట్లు మంజూరు చేసింది. >>2

## సొంతూరుకు సీఎం

### నారావారిపల్లెలో కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటున్న సీఎం చంద్రబాబు

### నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అక్కడే

### నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు


నారావారిపల్లెలో స్థానికులను నుంచి విజ్ఞాపనలను స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్లారు. ఏటా కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునే సీఎం చంద్రబాబు ఈ ఏడాది కూడా స్వగ్రామానికి చేరుకున్నారు. సోమవారం మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లతో సచివాలయంలో సమీక్షా సమావేశం అనంతరం సాయంత్రం నారావారిపల్లెకు చేరుకున్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నేతలతో కలిసి రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. మంగళవారం నారావారిపల్లెతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు. మంగళవారం ఉదయం 8 గంటలకు గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం శేషాచల లింగేశ్వర స్వామి దేవస్థానం వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. రూ.70 లక్షలతో ఎరంగంపేట-భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారు. నారావారిపల్లెలో 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్, రూ.1.4 కోట్లతో పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతకు శిక్షణ ఇచ్చేలా నిర్మించిన స్కిల్ బిల్డింగ్ సెంటర్, సంజీవని ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఇక తిరుపతిలో రూ.45 లక్షలతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర రామ్‌నారాయణ్ రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ అటెండెంట్ అమీనిటీస్ కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్సిటీలో రూ.7.5 కోట్లతో నిర్మించిన బాయ్స్ హాస్టల్, రూ.5కోట్లతో నిర్మించిన గర్ల్స్ హాస్టల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మూలపల్లిలో నీటి సరఫరాకు >>2

## హైవే నిర్మాణంలో ప్రపంచ రికార్డులు గర్వకారణం

### బికెవికి అమరావతి- బెంగుళూరు కారిడార్ పేరు పెట్టండి: సీఎం చంద్రబాబు

### చంద్రబాబు తన జీవితాన్ని ప్రజా శ్రేయస్సుకు అంకితం చేశారు: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

### బికెవి గిన్నిస్ రికార్డు కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన సీఎం, కేంద్ర మంత్రి

**విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వంలో రహదారుల నిర్మాణంలో ప్రపంచ స్థాయిలో రికార్డులను సాధించటం గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బెంగుళూరు- విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో నాలుగు గిన్నీస్ రికార్డులు సాధించడంపై సత్యసాయి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రినితిన్ గడ్కరీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం >>2

## కన్నుమూసిన 'సిక్కోలు సూర్యుడు'



### మాజీ మంత్రి అప్పల సూర్య నారాయణ ఇక లేరు

**శ్రీకాకుళం, జనవరి 12 ప్రభాతవార్త:** సిక్కోలు రాజకీయాల్లో ఓ శిఖరం నేలకొరిగింది. నీతి నిజాయితీకి చిరునామాగా పాలన సాగించిన మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అస్తమించారు. సిక్కోలు సూర్యుడు అస్తమించారంటూ జనం అంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రజా సేవే ధ్యేయంగా, విలువలే ఆయుధంగా గుండ అప్పలసూర్యనారాయణ రాజకీయ జీవితాన్ని గడిపారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన పని చేశారు. కౌన్సిలర్ నుంచి రాష్ట్ర మంత్రి స్థాయికి >>2

13-1pg2exHMNWJQE.qxd OK:13-1pg2exHMNWJQE.qxd 1/1/02 9:26 AM Page 1





సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## స్వామి వివేకానందకు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా యువత పనిచేయాలని సీఎం చంద్రబాబు అన్నారు.స్వామి వివేకానంద స్ఫూర్తి రాజధాని అమరావతి విశ్వనగరం తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత నిరంతరం పట్టిష్టమైన పేదరికంలేని వ్యవస్థకు కృషి చేయాలన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తు సృజనాత్మక, నైపుణ్యతతో కూడిన యువతేదన్నారు. సీఎంతో పాటు సీఎస్ విజయానంద్, మంత్రులు, అధికారులు వివేకానందకు నివాళులర్పించారు.

## సూర్యలంక బీచ్‌ను ఏరియల్ సర్వే చేసిన సిఎం చంద్రబాబు,లోకేష్

**విజయవాడ,జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సూర్యలంక బీచ్‌ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలతో సూర్యలంక బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద రూ.97 కోట్లను కేంద్రం విడుదల చేసింది. షాపింగ్ స్ట్రీట్, పార్కింగ్ సదుపాయాలు, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ బిల్డింగ్ పనులు చేపట్టారు. వీటితో పాటు సూర్యలంక ఎక్స్‌పీరియన్స్ జోన్ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్‌లో నారావారిపల్లె వెళ్తున్న సమయంలో ఈ ప్రాంతాన్ని సీఎం, మంత్రి లోకేష్ పరిశీలించారు.

# రూ.1,100 కోట్లు విడుదల

>> ఇదిలా ఉండగా, ఇఎపి, నాబార్డ్, సాస్కి, సిఆర్ఐఎఫ్ పనులు చేసి, దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.1,243 కోట్లు విడుదల చేసింది. తక్షణమే ఆయా నిధులను సంబంధిత ఉద్యోగులు, పెన్షనర్లకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేయనున్నారు. కాంట్రాక్టర్ల బిల్లులను సత్వరమే చెల్లించాలని పేర్కొంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ విజయానంద్ తెలిపారు.

# సముద్ర తీరంలో 'గ్రేట్ గ్రీన్ వాల్'

### 5 కిలోమీటర్ల వెడల్పుతో పర్యావరణ కారిడార్ ఏర్పాటు: డిసిఎం పవన్

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి విపత్తుల నుంచి తీర ప్రాంతాన్ని రక్షి ంచడం, వాటి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించటమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర అటవీ శాఖ గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మహా హరిత కుడ్యం) ప్రాజెక్టును చేపట్టింది.. అందులో భాగంగా రాష్ట్రంలోని మొత్తం తీరప్రాంతం పొడవునా 5 కిలోమీటర్ల వెడల్పుతో పర్యావణ కారిడార్‌ను ఏర్పాటు చేస్తామని ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ తరచు స్పష్టం చేస్తున్నారు..తీరప్రాంతానికి 5 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజలు తరచూ తుపానులు, సునామీలు, వరదలు, సముద్రమట్టం పెరుగుదల, తీరప్రాంత కోత ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు. కృష్ణాగోదావరి డెల్టాల్లోకి ఉప్పు నీరు చొచ్చుకుపోకుండా కాపాడే సహజ రక్షణ కవచాలైన నదీ ముఖద్వారాల పరిసర ప్రాంతాల్లో సముద్రపు కోత తీవ్రంగా ఉంది. దీని వల్ల భూమిని కోల్పోతున్నాం. పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. వరదలు పెరుగుతున్నాయి. తుపానులు, వరదల వల్ల పంటలు, పశుసంపదతో పాటు మత్స్యకార మౌలిక వసతులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. కలుషిత నీరు, క్షీ ణిస్తున్న వ్యవసాయ భూములు ఆహార సరఫరా వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఈ తరహా సహజ విపత్తుల నుంచి రక్షి ంచేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. గ్రేట్ గ్రీన్ వాల్‌ను పూర్తి చేసి దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలుపుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అనేక సందర్భాల్లో వెల్లడించారు. రాష్ట్రంలో తీరప్రాంతానికి 5 కిలోమీటర్ల పరిధిలో 33 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. తీరప్రాంతాల్లో 32 శాతం మేర కోతకు గురవుతున్నారు. సముద్రమట్టాల పెరుగుదల వల్ల 282 గ్రామాలు ముప్పు ఎదుర్కొంటున్నాయి. 10 లక్షల మంది పైగా ప్రజలు ఆవాసాలు కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో గత 30 ఏళ్లలో ప్రకృతి విపత్తుల కారణంగా వాటిల్లిన ఆర్థిక నష్టం రూ.2.25 లక్షల కోట్లుగా ఉన్నట్లు సంబంధిత అధికారులు వివరించారు.పర్యావరణ కారిడార్ ఏర్పాటు చేయనుంది. దీన్ని తీరానికి బయోషీల్డ్‌గా (జీవ రక్షణ కవచం) తీర్చిదిద్దనుంది. మొత్తం మూడు జోన్లతో గ్రేట్ గ్రీన్ వాల్‌ను ఏర్పాటు చేయనుంది.

## హైవే నిర్మాణంలో ప్రపంచ రికార్డులు గర్వకారణం

>> చంద్రబాబు మాట్లాడుతూ "మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్ల అందరితో కలిసి ఈ ఉమ్మడి విజయంలో వర్చువల్‌గా పాల్గొంటున్నాం. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ పరిచయమే. రాజ్‌పథ్ ఇన్‌ఫ్రా కామ్ సంస్థను కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. వేగంగా అత్యంత పొడవైన బిటుమిన్‌తో కూడిన 6 లేన్ల జాతీయ రహదారిని వేగంగా నిర్మించి గిన్నిస్ రికార్డును సాధించారు. 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ నిరంతరాయంగా వేస్తూ మరో ప్రపంచ రికార్డు సాధించారు. జనవరి 6 నుంచి 11 వరకూ ఏకబిగిన 52 కిలోమీటర్ల మేర 6 లేన్ కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించారు. అలాగే 84.4 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారిని నిర్మించిన రికార్డును తిరగ రాశారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు 10 వేల కిలోమీటర్ల మేర వేగంగా చేపడుతున్నారు. అమరావతి నుంచి బెంగుళూరుకు వేగంగా చేరుకునే విధంగా రోడ్డును వేయాలని నిర్ణయించాం. కొత్తగా నిర్మిస్తున్న ఈ కారిడార్ అమరావతి- బెంగుళూరు రోడ్డుగా దీనికి పేరు పెట్టాలని కోరుతున్నాం. బృందంగా పనిచేసి విజయం సాధించిన అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను" అని సిఎం అన్నారు.

**నేషనల్ హైవే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఎపి నుంచి పూర్తి సహకారం : కేంద్రమంత్రి**

భగవాన్ సత్యసాయి ఆశీర్వాదంతో బెంగుళూరు- విజయవాడ కారిడార్ నిర్మాణంలో ప్రపంచ రికార్డులను సాధించగలిగామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. "సత్యసాయి జిల్లాలో బెంగుళూరు- విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు సాధించడంపై అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. ఎక్కడా నాణ్యతలో రాజీ లేకుండా వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

# ఆరోగ్య ,భాగ్యాలు అందించే భోగి

**విజయవాడ,జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ సాంస్కృతిక చైతన్య నిదర్శనం సంక్రాంతి ఉత్సవ వేడుకలు,వీటిలో కీలకం భోగి పర్వదినం.ఇది శీతాకాలంలో మంచును తరిమే ప్రయత్నం.పర్యావరణ హితం.ఇది లౌకిక కథనం.ఇక అలౌకిక ఆలోచనను అనుసరించి హిందూ మత విశ్వాసాల ప్రకారం, సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేస్తారు. ఈ విషయం మనందరికీ తెలిసిందే.. అదే విధంగా చిన్నారులపై భోగి పళ్లను పోస్తారు. భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మలకొలువును కూడా జరుపుతారు. అయితే సరిగ్గా భోగి రోజు మంటలెందుకు వేస్తారు.. అసలు భోగి పేరేలా వచ్చింది.. దీని వెనుక ఉన్న కారణాలు, కథనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షి ణాయనం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. ఈ వర్షపు వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షి ణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని పెద్దలు చెబుతారు. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదా దేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్టు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేసేందుకు గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు శివుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. ఈ భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల క్రిమిసంహారక గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పల్లెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కలపాలని ఆశిస్తూ అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంపొందించేందుకు భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవుడికి గౌరవం ఇచ్చినట్టు భావిస్తారు. భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో (శ్రీహరిని పిల్లల మార్పై) దేవతలంతా బదరీ పళ్ల(రేగి పళ్ల)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పుల్లో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు.

# 16% వృద్ధిరేటు లక్ష్యం

>> కార్యక్రమాలు, పనులు చేశాం. సంక్షేమ పాలనలో మరో మైలురాయిని దాటాం" అని సిఎం అన్నారు. **పోలవరం పూర్తయితే ఏ రాష్ట్రమూ పోటీ పడలేదు:** గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారని ఎగతాళి చేశారని, కానీ ఇదొక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. "పోలవరం అత్యద్భుతమైన ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే దక్షి ణ భారత్‌లో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదు. ప్రతీ ఏటా 3 వేల టిఎంసిల మేర నీరు వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వటం ద్వారా శ్రీశైలంలోని నీటిని పొదుపు చేసి రాయలసీమకు ఇస్తున్నాం. నల్లమల సాగర్ ద్వారా రాయలసీమ, ప్రకాశం తదితర ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఎవరికీ నష్టం లేదు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటి. పోలవరంలో మిగిలిన నీళ్లు తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలూ గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవచ్చు. పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తాం" అని అన్నారు.

**త్వరలో భోగాపురం విమానాశ్రయం జాతికి అంకితం:** విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న ఎయిర్ పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామని సిఎం స్పష్టం చేశారు. కేంద్ర సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12 వేల కోట్ల రాబట్టి కాపాడుకున్నామని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామని ఉద్ఘాటించారు. "దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25శాతం పెట్టుబడులు ఎపికే వచ్చాయి. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్ మారింది. సిఐఐ ద్వారా చేసుకున్న ఒప్పందాలు అన్నీ సాకారం అయితే 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎస్ఐపిబి ద్వారా రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం కూడా ఇచ్చాం. వీటి ద్వారా కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ కూడా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు రావటంలో కృషి చేసిన అధికారులు, ప్రభుత్వ విభాగాలను అభినందిస్తున్నాను. అమరావతిలో క్వాంటం వ్యాలీకి త్వరలో ఫౌండేషన్ వేస్తాం. ఆరు నెలల్లో క్వాంటం కంప్యూటర్ ఇక్కడి నుంచి పనిచేస్తుంది. విద్యుత్ కొనుగోలు ధరను గణనీయంగా తగ్గించగలిగాం. భవిష్యత్తులో రూ.1.19 పైసల మేర యూనిట్ కొనుగోలు ధర తగ్గించటం లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రిజర్వాయర్‌లలోనూ 970 టిఎంసిలను నింపగలిగాం. రాయలసీమలోనూ పెద్ద ఎత్తున నీటిని నిలిపాం' అని అన్నారు.

**కమ్యూనిటీ ఆస్తులు పెరుగుతాయి:** 12 శాతానికి పైగా గత ఏడాది వృద్ధి సాధించామని, ఈసారి రెండో త్రైమాసికంలోనే 11.28 గ్రోత్ రేట్ సాధించామని సిఎం చంద్రబాబు అన్నారు. "మన లక్ష్యం 16 శాతం వృద్ధి రేటు. దానికి అనుగుణంగా పనిచేయాలని కోరుతున్నాను. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం తీసుకువచ్చాం. అలాగే పౌర సేవల్లో కూడా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు సాధించగలిగితే 2026లో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చు. పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతో జారీ చేస్తున్నాం. గతంలో ఫోటోలు వేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరించారు. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. అలాగే రీసర్వే ప్రక్రియను కూడా వేగంగా చేపడుతున్నాం. గతంలో ఎన్టీఆర్ మునసబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేశారు. ఈ 2026 ఏడాదిలో ల్యాండ్ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. రిజిస్ట్రేషన్ విభాగంలోనూ పూర్తి పారదర్శకంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. టెక్నాలజీ వినియోగించుకుని పూర్తి పారదర్శకంగా ఈ వ్యవస్థను మారుస్తాం. ప్రభుత్వ కార్యాలయాల్లో వేగంగా దస్త్రాలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. విబి జి రామ్ జి ఉపాధి హామీ చట్టాన్ని సమర్థంగా వినియోగించుకోవాలి. తద్వారా కమ్యూనిటీ ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది" అని సిఎం అభిప్రాయపడ్డారు.

**దేవుడితో రాజకీయాలు బాధాకరం:** దేశంలో 25 ఏళ్ల క్రితమే పిపిపి విధానంలో జాతీయ రహదారుల నిర్మాణం ప్రారంభమైందని, ఇవాళ గిన్నిస్ రికార్డును సాధించే దిశగా రహదారుల నిర్మాణం జరుగుతోందని చంద్రబాబుఅన్నారు. చేసిన పనులు సమర్థంగా ప్రజలకు చెప్పుకోవటం ముఖ్యమన్నారు. 'కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం. శ్రీ వేంకటేశ్వరస్వామిపై ప్రజలకు అంత నమ్మకం. అలాంటి క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలు జరిగాయి. పరకామణిలో దొంగతనం జరిగితే సమర్థించే ప్రయత్నం చేశారు. కల్తీనెయ్యితో ప్రసాదం తయారీ, ఖాళీ మద్యం బాటిళ్లను తిరుమలలో పెట్టడం లాంటి దుర్మార్గపు పనులకు పాల్పడ్డారు. దేవుడితో కూడా రాజకీయం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా' అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# కన్నుమూసిన 'సిక్కోలు సూర్యుడు'

>> ఎదిగినా ఎల్లప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ ఇక లేరన్న ఘటన గుండ కుటుంబంలో విషాదాన్ని నింపింది. అరసవిల్లిలోని తన నివాసంలో బాత్‌రూంలో మాజీ మంత్రి అప్పలసూర్యనారాయణ ఆదివారం మధ్యాహ్నం కాలుజారి పడిపోయారు. ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి వెంటనే గుర్తించి కుటుంబ సభ్యుల సహకారంతో చికిత్స కోసం శ్రీకాకుళం నగరంలోని బగ్గు సరోజినిదేవి ఆసుపత్రిలో చేర్పించారు. గతంలో మాజీ మంత్రి అప్పలసూర్యనారాయణ బ్రెయిన్‌కు సర్జరి కాగా కాలు జారి పడిపోవడంతో అదే ప్రాంతంలో మళ్లీ దెబ్బ తగలడంతో రక్తం గడ్డ కట్టడంతో పరిస్థితి విషమంగా మారింది. వెంటిలేటర్ ఏర్పాటు చేసి వైద్యులు చికిత్స అందించారు. చికిత్స పొందుతూనే అప్పలసూర్యనారాయణ తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త క్షణాల్లో శ్రీకాకుళం నగరం, మున్సిపాలిటీ మొత్తం వ్యాపించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు గుండ కుటుంబ అభిమానులు, అప్పలసూర్యనారాయణ, లక్ష్మీదేవి దంపతులు అనుచరులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వారు నివాసం ఉండే అరసవిల్లి ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. రాజకీయాల్లో అప్పలసూర్యనారాయణ రూటే సెపరేటు. ఎమ్మెల్యే అంటే అందనంత ఎత్తులో ఉంటే ఆయన మాత్రం జనం చెంతకే వెళ్లిపోయి ఆయన ఇంటిలోని గది వరకూ తీసుకుని వెళ్లి మాట్లాడేవారు. అది ఆయన సింప్లిసిటీకి నిదర్శనం. అటువంటి నాయకుడును సిక్కోలు జిల్లా కోల్పోయింది. సిక్కోలు జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన గుండ అప్పల సూర్యనారాయణ మృతి చెందిన వార్త అటు రాజకీయ వర్గాలనే కాకుండా ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో అప్పలసూర్యనారాయణ ప్రస్థానం చిరస్థాయిగా నిలుస్తోంది.

# సొంతూరుకు సిఎం

>> సంబంధించి నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువుతో పాటు మరో 4 చెరువులకు నీటిని తరలించేలా రూ.126 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుకు, రూ.10 లక్షలతో పశువుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన, ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో సెంట్రలైజ్డ్ అడ్వాన్స్డ్ పరిశోధన ల్యాబ్స్, విద్యా మౌలిక వసతుల్లో భాగంగా రూ.5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ 2వ అంతస్తుకు, రూ.2.91 కోట్లతో చేపట్టే కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. నాగాలమ్మకు ప్రత్యేక పూజలు: ఈ నెల 15వ తేదీన తమ గ్రామ దేవతైన నాగాలమ్మ గుడికి కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు వెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజున నారావారిపల్లె నుంచి అమరావతికి చేరుకుంటారు.

## భారత్, జర్మనీ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

>> కొనసాగడమేనన్నారు. అంతకుముందు ఇండియా జర్మనీ సిఇఒల ఫోరమ్ బిజినెస్ ప్రతినిధులతో చర్చలుజరిపినట్లు ఇరువురునేతలు వెల్లడించారు. ఐజిసిఎ ఏర్పాటుతో విజ్ఞానం, టెక్నాలజీ, సృజనాత్మకత రంగాల్లో మరింతగా పరస్పరసహకారం పెరుగుతుందని అన్నారు. రక్షణరంగపరిశ్రమలకు సంబంధించి జర్మనీ భారత్‌లు కలిసిమెలిసి పనిచేస్తాయని ఇరువురునేతలు వెల్లడించారు. ఇంటర్నెట్, డేటా సుపరిపాలన, ఎఐ, సెమికండక్టర్స్, ఇండస్ట్రీ 4.0, రానున్న కొత్త టెక్నాలజీలపై రెండుదేశాలు కలిసి పనిచేస్తాయన్నారు. అలాగే ఇస్రో, జర్మన్‌స్పేస్ ఏజెన్సీలు రెండూ కూడా కలిసి పనిచేస్తాయని, అంతరిక్ష రంగ విజ్ఞానంపై రెండుదేశాలు కలిసి పనిచేస్తాయని మోడీ, మెర్జ్‌లు వెల్లడించారు. బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థలపై ప్రస్తుతం రెండుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని గుర్తుచేసారు.

**పతంగుల వేడుక ప్రారంభించిన మోడీ:** అంతకుముందు గుజరాత్ అహ్మదాబాద్ సబర్మతీ నదీ తీరంలో అంతర్జాతీయ పతంగుల పండుగను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఛాన్సలర్ మెర్జ్‌తో కలిసి పతంగులు ఎగురవేసారు. 50దేశాలకు చెందిన ఔత్సాహికులు పాల్గొన్నారని గుజరాత్ సర్కారు వెల్లడించింది. హనుమాన్ పతంగి ఎంతో ఆకర్షణగా నిలిచింది. గత ఏడాది ఈ పండుగలకు 3.83 లక్షల మంది సందర్శకులు రాగా ఈ ఏడాది ఐదులక్షలకుపైగా వచ్చినట్లు సర్కారు వెల్లడించింది. ధోలవీర, ఐక్యతా విగ్రహాలు కూడా సందర్శిస్తుండటంతో పర్యాటకానికిరాబడులు పెరుగుతున్నట్లు నిర్వాహకులు హర్షం ప్రకటించారు.



భోగి మంటలు



సోమవారం సార్లంకలో దగ్ధమవుతున్న ఇళ్లు


# సార్లంకలో భారీ అగ్ని ప్రమాదం

**రౌతులపూడి,జనవరి12, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా రౌతుల పూడి మండల ఉపప్రణాలిక గ్రామ పంచాయతీ రాఘవపట్నం శివారు గిరిజన గ్రామమైన సార్లంకలో సోమవారంరాత్రి ఘోర అగ్ని ప్రమాదం జరిగింది.సార్లంక నుంచి గ్రామస్థులు పండగ కొరకు సరుకులు తెచ్చుకోవడానికి పైడిపాల, రౌతులపూడి తదితర గ్రామాలకు పిల్లలతో కలిసివెళ్లారు.ఈ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. ఈ కారణంగా ఆ సమయంలో ప్రజలు ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఊరిలో ఉన్న 40ఇల్లులు కాలి బూడిద అయ్యాయి.పండుగ సందర్భంగా దాచుకున్న ,ధాన్యాలు,దుస్తులు,డబ్బులు బుడిదయ్యాయి. ఉన్నవన్నీ కోల్పోయి గిరిజనులు లబో దిబోమని విలపిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉండటం వలన వృద్ధులు, పిల్లలు చలికి వణుకుపోతున్నారు. ప్రభుత్వం స్పందించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరుకున్నారు.ఈ ఘటనపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ స్పందించి తక్షణమే సహాయం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రెవెన్యూ,పోలీస్, అగ్ని మాపక అధికారులు సహాయం అందించాలని సూచనలు చేశారు. పార్టీ శ్రేణులు కూడా స్పందించి బాధితులకు దుస్తులు, టార్చ్ లైట్లు,ఆహారం అందించాలని కోరారు. రౌతులపూడి యస్ ఐ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సమీప ప్రభుత్వ భవనాలకు తరలించారు.ఇతర అధికారులతో కలిసి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని గిరిజనులు కోరుతున్నారు,

# పిఎస్ఎల్‌వి-సి62 ప్రయోగం విఫలం

>> సెంటర్‌లో శాస్త్రవేత్తలు, ఇస్రో మాజీ ఛైర్మన్లు, డైరెక్టర్లు అప్పటి వరకు చప్పట్లు, హర్షధ్వానాలు చేశారు. నాలుగో దశలో రాకెట్ గమనాన్ని చూసి ఒక్కసారిగా నిశ్చేష్టులయ్యారు. ఛైర్మన్ వి.నారాయణన్, డైరెక్టర్ ఇఎస్ పద్మకుమార్‌లు, శాస్త్రవేత్తల బృందం ఏమి జరిగిందో అర్థంకాక ఒకింత ఆందోళనకు గురయ్యారు. మిషన్ కంట్రోల్ సెంటర్లో నిశ్శబ్ద వాతావరణం అలముకుంది. ప్రయోగంలో 380 సెకన్ల గమనం నుంచి ప్రారంభమైన సమస్య 390 సెకన్ల మరింత ఎక్కువైంది. 505 సెకన్లకు చేరుకునే సరికి గ్రౌండ్ స్టేషన్‌తో లింకులు తెగిపోయి టెలిమెట్రి డేటా పూర్తిగా ఆగిపోయింది. దీంతో మీడియా సెంటర్‌లో ఉన్న మీడియా ప్రతినిధులు ఈ పరిస్థితిపై ఆరా తీయడం ప్రారంభించారు.

**విఫల ప్రయోగంపై విశ్లేషిస్తున్నాం:** పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ విఫల ప్రయోగంపై పూర్తిస్థాయిలో విశ్లేషిస్తున్నామని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. పిఎస్ఎల్‌వి-సి62 ప్రయోగం విఫలమైన అనంతరం ఆయన మీడియా సెంటర్‌కు వచ్చి మాట్లాడారు. పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగం మొదటి దశలో ఘన ఇంధనం, రెండో దశలో ద్రవ ఇంధనం, మూడో దశలో ఘన ఇంధనం, నాలుగో దశలో ద్రవ ఇంధనం నింపి రాకెట్ ప్రయోగాన్ని పూర్తి చేసే విధంగా రూపొందించామన్నారు. ప్రస్తుతం మూడో దశలు సాఫీగానే జరిగినప్పటికీ నాలుగో దశలో అవరోధాలు ఏర్పడటంతో గ్రౌండ్ స్టేషన్‌తో రాకెట్ సంబంధాలు తెగిపోయాయన్నారు. దీంతో భూభాగంలోని వివిధ కంట్రోల్ సెంటర్ల నుంచి సమాచారం తెప్పించుకుని ప్రయోగం విఫలమైన కారణాలపై విశ్లేషిస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి వైఫల్య విశ్లేషణ కమిటీని ఏర్పాటు చేసినట్లు నారాయణన్ తెలిపారు. ఇది పిఎస్ఎల్‌వి-సి61 విఫలం తర్వాత జరిగిన 8 నెలల తర్వాత జరిగిన ప్రయోగం.





గతి తప్పిన దృశ్యం



మీడియా సెంటర్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

## 14 మంది ఐఎఎస్‌ల బదలీ

>> య్యారు. వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ బదిలీ చేసారు. ఆమెను వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. ప్రస్తుతం అనంతపురం జేసీగా ఉన్న శివ్ నారాయణ శర్మను బదిలీ చేసారు. అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా సి.విష్ణు చరణ్ నియమించారు.ఎపీటీఎస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ బదిలీ చేసి అనకాపల్లి జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్‌ను నియమించారు. వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎస్ఎస్ శోభిక బదిలీ చేసి గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీగా నియమించారు.

చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిల్ల విద్యాధరి బదిలీ చేసారు.విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా గొబ్బిళ్ళ, విద్యాధరి నియమించారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శివ్‌నారాయణ్ శర్మ నియమించారు. తెనాలిసబ్ కలెక్టర్ వి.సంజనా సింహ బదిలీ చేసి పల్నాడుజిల్లా జేసీగా నియమించారు.

## విచారణ అర్హత లేదు..

>>చేపడుతున్న విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలిపింది. సుప్రీంకోర్టులో పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టుపై దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దాంతో పిటిషన్ డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ప్రధాన న్యాయమూర్తి ప్రకటించారు. అంతకుముందు నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం కాగా, తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసినటువంటి రిట్ పిటిషన్ వల్ల ఏ విధమైనా ఉపయోగం ఉండదని న్యాయస్థానం సూచించింది. ఒకవేళ సూట్ దాఖలు చేస్తే గోదావరి నది పరీవాహక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి వస్తాయని ధర్మాసనం పేర్కొంది. ఇంకా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వాదనలు కూడా వినాల్సి ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## వారం - వర్జ్యం

13-01-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,ఉత్తరాషాఢ కార్తె
దశమి మ.3.18, విశాఖ రా.12.06
వర్జ్యం : తె.4.35-6.23
దు.ఉ.8.55-9.40, 2) రా.10.24-11.08
శుభసమయం : ఉ.10.00-10.45,
సా.6.30-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలు ఆలస్యంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** విధుల నిర్వహణలో గానీ, వ్యాపారములలో గానీ, మంచి మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తతో మెలగండి.

**కర్కాటకం:**సన్నిహితుల ప్రోత్సాహం ఆశించిన స్థాయిలో లభించదు. సంఘసేవా కార్యక్రమాలకు మీవంతు సాయం అందిస్తారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు సమర్థవంతంగా ఎదుర్కొంటారు. వాహనసౌఖ్యం.

**కన్య :** అహంభావ ధోరణిని విడనాడి సహోద్యోగులతో స్నేహభావంతో మెలగడం మంచిది.కాంట్రాక్టులు లాభిస్తాయి.

**తుల :**వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. సమయానికి నిద్రాహారాలు ఉండవు. విలువైన ఆభరణాలు కొనుగోలు.

**వృశ్చికం:**కొన్ని నిబంధలనలను అతిక్రమించవలసి వస్తుంది. దీర్ఘకాలిక సమస్యలకు గాను పరిష్కార మార్గాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగులకు కార్యాలయంలో అనుకూలమైన వాతావరణాన్ని సూచిస్తోంది. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మకరం:**నిష్కారణమైన చికాకులు తప్పక పోవచ్చు. నూతన ప్రయత్నాలలో పురోగతి ఉంటుంది. ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. పెద్దవారికి సంబంధించిన విషయాలను పునః పరిశీలించుకుంటారు.

**మీనం :** సెంటిమెంట్లకు ప్రాధాన్యత నిస్తారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాష్ట్రంలో యువత పరిస్థితి దుర్భరంగా మారుతోంది: మాజీ సిఎం జగన్

**విజయవాడ,జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో యువత పరిస్థితి చాలా దుర్భరంగా మారుతుందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు.జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఆయన ప్రస్తావిస్తూ... యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని వివేకానంద నమ్మారని వివరించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం ఆ ఆశయానికి భిన్నంగా ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 త్రైమాసికాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు చెల్లించలేదని, రూ.4,900 కోట్ల విద్యా దీవెన, రూ.2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని జగన్ విమర్శించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన... నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి కూడా రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా మోసం చేస్తున్నా రని మండిపడ్డారు.

# అంతర్రాష్ట్ర కార్ల దొంగల ముఠా అరెస్ట్




## - రూ. 1.25కోట్లు విలువ చేసే 5 కార్లు స్వాధీనం

**నెల్లూరు క్రైం, జనవరి 12, ప్రభాతవార్త:** సులభంగా నగదు సంపాదించాలని అత్యాశతో స్నేహితులే ముఠాగా ఏర్పడి పథకం ప్రకారం ఇతర రాష్ట్రాల్లో కార్లు దొంగతనాలకు పాల్పడుతూ, వాటిని తీసుకొని వచ్చి నెల్లూరు, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో విక్రయిస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు నెల్లూరు దర్గామిట్ట పోలీసులు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు ఎస్పీ ఆదేశాల మేరకు దర్గామిట్ట సి.ఐ కళ్యాణ్ రాజు తన సిబ్బందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, అన్నమయ్య సర్కిల్ వద్ద వాహనాల తనిఖీ సమయంలో అనుమానాస్పదంగా బీవీ నగర్ కు చెందిన తూపిలి శివ, ఆత్మకూరుకు చెందిన పరవస్తు లక్ష్మణ్ కుమార్ లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. విచారణలో వారి వద్ద సుమారు రూ.కోటి 20 లక్షలు విలువ గల ఐదు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ముఠా నాయకుడు ఏ వన్ ముద్దాయి తన అనుచరులతో కలిసి ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో కార్లు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగిలించిన కార్లను నెల్లూరు ప్రాంతానికి తీసుకువచ్చి తూపిలి శివ, పరవస్తు లక్ష్మణ్ కుమార్ సహాయంతో వారికి ఉన్న కారు షెడ్‌లో ఉంచుకొని, కార్ల నెంబర్ ప్లేట్లు మార్చి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన నెంబర్ ప్లేట్లు అమర్చి విక్రయాలు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా కార్లకు సంబంధించి డూప్లికేట్ రికార్డుల జెరాక్స్ కాపీలను ఉపయోగించి, సాధారణ వాహనాలుగా చూపిస్తూ నెల్లూరు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ముఠా గుట్టురట్టు చేసిన దర్గామిట్ట పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా యస్.పి. ప్రత్యేకంగా అభినందించారు. కీలక ముద్దాయి మరొకరు తన అనుచరులతో కలిసి ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా ప్రాంతాల్లో కార్లు దొంగతనాలకు పాల్పడుతూ, కార్లను తీసుకొని వచ్చి తూపిలి శివ, పరవస్తు లక్ష్మణ్ కుమార్ సహాయంతో వారికి ఉన్న కారు షెడ్ లో ఉంచి, దొంగిలించిన కార్ల నెంబర్ ప్లేట్ లను మార్చి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా నెంబర్ ప్లేట్‌లు అమర్చి, డూప్లికేట్ రికార్డ్స్ జెరాక్స్ కాపీలతో నెల్లూరు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అమ్ముతున్నారు. ఈ విషయమై పక్కా సమాచారంతో ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య సూచనల మేరకు, నెల్లూరు టౌన్ ఇంచార్జ్ డిఎస్పీ ఎం.గిరిధర్ రావు ఆద్వర్యంలో దర్గామిట్ట సి.ఐ. బి.కళ్యాణ రాజు, యస్.ఐ. వి. బ్రహ్మయ్య, క్రైమ్ సిబ్బంది వేణు, మహేంద్ర, ఖాజా, శామ్యూల్‌లతో కలిసి అన్నమయ్య సర్కిల్ వద్ద ముద్దాయి లలో ఇద్దరిని అదుపులో తీసుకొని వారి రూ. కోటి 20 లక్షలు విలువ గల ఐదు కార్లను స్వాధీన పరుచుకున్నారు. నేరస్తులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన నెల్లూరు టౌన్ ఇంచార్జ్ డిఎస్పీని, ఇన్స్పెక్టర్ కళ్యాణ్ రాజుని, క్రైమ్ సిబ్బందిని, యస్.పి అభినందించారు.

# తిరుమల సమాచారం

## 15నుండి తిరుమల ఆలయంలో సుప్రభాతం పునఃప్రారంభం



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారు జామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్ర నుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ గురువారం నుండి పున: ప్రారంభంకానుంది.ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపధ్యంలో 15వతేదీ సంక్రాంతిపర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభమైన తరువాత నెలరోజులపాటు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవకు గృహస్థభక్తులను అనుమతినిస్తారు. కాగా 16వతేదీ శుక్రవారం తిరుమలలోని పార్వేటమండపంలో పార్వేట ఉత్సవం జరుగుతుంది. కనుమపండుగ రోజు శ్రీనివాసుడు వేటకు వెళ్ళడం పరిపాటి. ఈ సాంప్రదాయాన్ని తిరుమల ఆలయ అర్చకులు కొనసాగిస్తారు.

## ఏప్రిల్ నెల ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో

### - 19న విడుదల చేయనున్న టిటిడి - 22న వర్చువల్ సేవా టిక్కెట్లు - 23న అంగప్రదక్షణ టోకెన్లు

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవగా నిర్వహించే ఆర్జిత సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ లో డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్‌లైన్‌విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 19వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 21వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 21వతేదీ నుండి 23వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. వర్చువల్ సేవా టిక్కెట్లను 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షణ టోకెన్లు ఉదయం 10గంటలకు, శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 1,300 లెక్కన ఉదయం 23న 11గంటలకు విడుదల చేస్తారు.

వృద్దులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట్ 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లోమాత్రమే బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది.

## స్వామి దర్శనం మహదానందం

### - అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మహదానందం కలిగించిందని, శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు పలువురు సినీప్రముఖులు తెలిపారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని సినీనటుడు మంచు మోహన్‌బాబు దంపతులు, మంచు కుటుంబం, టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, సినీరచయిత చంద్రబోస్, నటుడు అరుణ్‌విజయ్, నటి డింపుల్ హయతి వేర్వేరుగా ఆలయంలోనికిచేరుకుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

## ప్రజల సంక్షేమం కోసం షిర్డిసాయిని ప్రార్థించా..

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి లోకేష్, బ్రాహ్మణి



**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:**షిర్డీలోని సాయినాథుడ్ని మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి దర్శించుకున్నారు, సాయిబాబాకు నిర్వహించే కాగడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ దంపతులకు ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం బాబాను ప్రార్థించినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో సంక్రాంతి పండగ జరుగుతున్న నేపథ్యంలో ఆయన పౌరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాయి బాబా సమాధిని దర్శనం చేసుకున్న తర్వాత, నారా లోకేశ్ దంపతులు ద్వారకామాయి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే వారిద్దరూ సాయిబాబా గురుస్థానాన్ని కూడా దర్శించుకుని, గురుస్థాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. దర్శనం పూర్తి అయిన అనంతరం, సాయిబాబా సంస్థాన్ సీఈవో గోరక్ష్ గడిల్కర్ నారా లోకేశ్ కు శాలువా కప్పి సాయిబాబా విగ్రహాన్ని ఇచ్చి సత్కరించారు. హారతి అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. మంత్రి లోకేశ్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ఉన్నారు.ఈ క్రమంలో నారా లోకేశ్ సాయిబాబా సంస్థాన్ సీఈఓ గోరక్ష్ గడిల్కర్ తో భేటీలో పాల్గొన్నారు. దక్షిణ భారతదేశం నుంచి సాయిబాబా దర్శనం కోసం ప్రతిరోజూ ఎంత మంది భక్తులు శిర్డీకి వస్తారు? సాయిబాబా సంస్థ వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తుంది అనే పలు అంశాల గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ, తాను మొదటిసారి శిర్డీకి వచ్చానన్నారు. సాయిబాబా సమాధి దర్శనం చేసుకునే అదృష్టం తనకు కలిగిందని, ఉదయం కాగడ హారతి చూడటం ఎంతో సంతృప్తిగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## స్వయంగా కార్గో బుకింగ్స్ చేసిన ఆర్టీసి విసి

### - సంస్థలోని అధికారులకు,జోన్ ఈడీలకు స్వయంగా ఆర్టీసి కార్గో ద్వారా పుస్తకాలు పంపించిన సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం,జనవరి 12,ప్రభాతవార్త :** తక్కువ ఖర్చుతో,తక్కువ సమయంలో,అందరికీ అందుబాటులో కార్గో సేవలను అందిస్తూ ఏపిఎస్ఆర్టీసి అందరి మన్ననలు పొందుతోంది.డిసెంబర్ 20నుంచి జనవరి 19వ రకు కార్గో మాసోత్సవాలు జరుగుతున్నాయి.ఈ కార్గో ప్రచార మాసోత్సవాల్లో భాగంగా సోమవారం సంస్థ వైస్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు స్వయంగా విజయవాడ కార్గో కార్యాలయానికి వెళ్ళి ఆర్టీసీ జిల్లా అధికారులకు,అన్ని జోన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు తన వంతు బాధ్యతగా రుజుతా దివేకర్ రచించిన "డోన్ట్ లాస్ యువర్ మైండ్,లాస్ యువర్ వెయిట్" అనే పుస్తకాన్ని డోర్ డెలివరీ విధానంలో పంపించారు.ప్రచార మాసోత్సవాల్లో కార్గో వృద్ధికి ప్రతి ఆర్టీసి ఉద్యోగి తనవంతుగా కార్గో డోర్ డెలివరీ బుకింగ్స్ పెరిగేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.తన వంతు బాధ్యతగా డోర్ డెలివరీ కార్గో బుకింగ్స్‌ను చేయడం జరిగింది. ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు విజయవాడ పిఎన్‌బిలోని ఎరైవల్ బ్లాక్‌లో గల కార్గో కార్యాలయానికి చేరుకోగానే అక్కడి అధికారులైన జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ రత్నం,కార్గో అధికారులు ఎండికి సాదర ఆహ్వానం పలికారు.అనంతరం నూతనంగా నిర్మించిన కార్గో కార్యాలయాన్ని ఆయన సందర్శించి ఆనందం వ్యక్తంచేశారు.స్వయంగా ఆర్టీసీ కార్గో ద్వారా పుస్తకాలు పంపించారు.కొరియర్ చార్జీలకు అయిన ఖర్చును స్వయంగా స్కాన్ చేశారు.అంతేకాకుండా ప్రతి ఒక్క అధికారికి పేరు పేరున ఈ పుస్తకం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ,ఆహార విషయంలో ఫాలో అవ్వాల్సిన డైట్ గురించి,ఆరోగ్యం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను ఆకాంక్షిస్తూ,ఒక ఉత్తరం కూడా ఆయన జత చేశారు.ఈ పుస్తకం చదవడం వలన శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా,ఆరోగ్యకరమైన శరీరం,భావోద్వేగ సమతుల్యత,అలాగే మన వ్యక్తిత్వ,వృత్తిపరమైన జీవితాల్లో సామర్థ్యం కూడా మెరుగుపడుతుంది.అధికారులకు పంపించిన ఈ పుస్తకాల ఖరీదుకి,కార్గో బుకింగ్స్ కోసం ఆయన స్వయంగా రూ.20,000లు ఖర్చు చేశారు.కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వి.రవివర్మ,కార్గో అధికారులు,బస్టేషన్ ఏటిఎం,డిసిటిఎం,విజయవాడ జోన్,ఎన్టీఆర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు రాయలసీమలో పెట్టాలి

### - కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్




కుప్పంలో జాతీయ జెండాలు ప్రదర్శిస్తున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

**కుప్పం, జనవరి 12 ప్రభాతవార్త** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల దేశంలో పెట్టనున్న పది లక్షల కోట్ల పెట్టుబడులను తిరుపతి నగరం లేదా రాయలసీమ జిల్లాల్లో పెట్టాలని కేంద్రమాజీమంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహం వద్ద జాతీయ జెండాలను ప్రదర్శించారు. ఇటీవలే సత్య నాదెళ్ల ప్రధాని మోడీని కలిశారన్నారు. ఈపెట్టుబడులు ఎపిలోని రాయలసీమలో పెట్టేలా సిఎం చంద్రబాబునాయుడు కృషి చేయాలని పేర్కొన్నారు. సత్యనాదెళ్ల రాయలసీమ వాసేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం యుపిఎ హయాంలో తెచ్చిన గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని మార్చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా విధానంతో పోరాడిన గాంధీజీ పేరును కనుమరుగు చేయాలని చూడడం దారుణమన్నారు. కేంద్రం తెస్తున్న కొత్త విబి రామ్‌జీ చట్టం ద్వారా దేశంలోని నలభై కోట్ల మంది ఉపాధిహామీ కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. గతంలో సుర్జిత్ సింగ్ బర్నాలా వంటి సీనియర్ల సూచనలతో సోనియా గాంధీ ఉపాధిహామీ చట్టాన్ని దేశంలో అమలు చేయించారన్నారు. గాంధీజీ పేరు మార్చరాదని సిఎం చంద్రబాబు కేంద్రానికి సూచించాలని పేర్కొన్నారు.

# సైబర్ ముఠాకు చిక్కిన 22 మంది.. ఎపి యువతను రక్షించిన సిఐడి




మీడియాతో మాట్లాడుతున్న సీఐడీ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా

**విజయవాడ.జనవరి 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లి సైబర్ మోసాల ముఠాకు చిక్కుకున్న ఏపీకి చెందిన 22మందిని సీఐడీ పోలీసులు రక్షించారు.ఈ అంశంపై సీఐడీ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా మీడియాతో మాట్లాడుతూ సైబర్ శ్లావరీ స్లేవరీలో భాగంగా ఈస్ట్ ఆసియా దేశాలలో చిక్కుకున్న భారతీయులకు విముక్తి కలిగించామన్నారు. ఫ్రీ జాబ్ ఆఫర్స్ కోసం విదేశాలకు వెళ్లి సైబర్ క్రైమ్ కూపంలో ఇరుక్కుంటున్నారని.. బ్యాంకాక్, మయన్మార్, కంబోడియా వంటి దేశాలలో జాబ్ కోసం వెళ్లిన భారతదేశ యువకులు ఈ సైబర్ ముఠా ట్రాప్‌లో పడుతున్నారని తెలిపారు. కాల్ సెంటర్ల ద్వారా యువతను ఆకట్టుకునేలా మాటలు చెబుతున్నారని.. ఫ్లైట్ టిక్కెట్లు కూడా ఏర్పాటు చేసి, మంచి ఉద్యోగం ఇస్తామని నమ్మబలుకుతారని సీఐడీ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా వెల్లడించారు. ఆయా దేశాల్లో 15 గంటల ప్రయాణం తర్వాత అటవీ ప్రాంతంలో ఉంచి.. సైబర్ క్రైమ్ లో భాగస్వామ్యులుగా చేస్తున్నారని అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. యువకుల పాస్‌పోర్టు, ఫోన్లు లాగేసుకుని.. అనేక విధాలుగా సైబర్ క్రైమ్‌లు చేయిస్తున్నారని చెప్పారు. ఫోన్లు చేసి హనీ ట్రాప్‌లు చేసేలా వీరిని బలవంతంగా ఒప్పించి పని చేయిస్తారన్నారు. మాట వినకుంటే.. తిండి పెట్టకుండా.. ఇబ్బందులు పెడతారని.. బెదిరించి, చెప్పినట్లు మోసం చేస్తేనే వారికి తిండి పెడతారని ఆయన తెలిపారు. ఎవరైనా వెళ్లిపోతామంటే.. రూ.10లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. దీంతో ఏ దారి లేక చాలా మంది భారతీయ యువత ఈ తరహాలో మోసపోయి.. సైబర్ క్రైమ్ లకు పాల్పడుతున్నారని సీఐడీ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. భారతదేశ ప్రభుత్వం ఈ తరహా మోసాలను గుర్తించి వారిని తీసుకు వచ్చేలా ఏర్పాట్లు చేసిందని సీఐడీ ఎస్పీ తెలిపారు. ఈ విధంగా తాజాగా 22మంది ఏపీకి చెందిన వారిని క్షేమంగా తీసుకురాగా, వారిని సీఐడీ విచారించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా 1,586మంది ఇలా సైబర్ మోసాల బారిన పడిన వారిని మూడు నెలల్లో వెనక్కి తీసుకువచ్చారన్నారు. వీరిలో ఏపీకి చెందిన వారు 120 మంది ఉన్నారని తెలిపారు. వీరిలో పురుషులతోపాటు మహిళలు, యువత కూడా చాలా మంది ఉన్నారన్నారు. అక్కడ ఎలా మోసం జరుగుతుంది.. ఆకర్షితమైన ప్రకటనలు ఎలా ఉంటాయో వారు తెలిపారని చెప్పారు. భారతీయ రీజనల్ లాంగ్వేజ్ బాగా మాట్లాడే వారిని గుర్తించి మరీ ఈ మోసాల్లోకి దింపుతున్నారని చెప్పారని సీఐడీ ఎస్పీ తెలిపారు. ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పుడు, పెద్ద జీతం చూపినప్పుడు పూర్తిగా వెరిఫై చేసుకున్నాకే ఆయా దేశాలకు వెళ్లాలని సూచించారు అదిరాజ్ సింగ్ రాణా. ఇటువంటి ఆఫర్లు వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం ఇస్తే.. ఆ సంస్థ గురించి ఆరా తీసి వివరాలు ఇస్తారన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల గురించి ఆలోచన చేయాలని.. మంచి ఉద్యోగం, జీతం అనగానే అప్పులు చేసి పిల్లలను ఆయా దేశాలకు పంపవద్దని సూచించారు. డబ్బులతోపాటు, పిల్లల భవిష్యత్ కూడా నాశనం అవుతుందని హెచ్చరించారు. ఇటువంటి మోసాలపై మీడియా కూడా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఐడీ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా కోరారు. సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి సంప్రదించాం. మంచి ఉద్యోగం ఇస్తామని చెప్పి ఫ్లైట్ టిక్కెట్లు వారే ఇచ్చారు. అక్కడకు వెళ్లిన తర్వాత మారుమూల ప్రాంతానికి తరలించారు. రెండు నెలలు వీసా ఇచ్చి.. వారి ఆధీనంలో ఉంచుకున్నారు. పాస్ పోర్ట్, ఫోన్లు కూడా లాగేసుకుంటారు. వారు ఇచ్చే ఫోన్లనే ఆపరేట్ చేయాలి. ఫేక్ ఎకౌంట్లను క్రియేట్ చేసి వాటి ద్వారా ఆపరేటివ్ చేయిస్తారు. 500ల్ టూ 1000ల్ వరకు మాకు లక్ష్యాలు ఇచ్చి.. మాట్లాడిస్తారు. మయన్మార్‌లో గత రెండు నెలలుగా చాలా ఇబ్బందులు పడ్డాం. అసలు ఎవరితో అక్కడ మేము మాట్లాడే అవకాశం ఉండదు. వారికి స్పెషల్ ఆర్మీ ఉంటుంది.. చేతిలో గన్‌లు ఉంటాయి. ఏదైనా మాట్లాడితే .. చంపేస్తామని బెదిరిస్తారు. ఒక్కో గదిలో పది మంది సభ్యులకు షెల్టర్ ఇస్తారు. ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే.. గదిలో బంధించి చిత్ర హింసలు పెడతారు.

## ఆసియా గేమ్స్ ..అంటే తెలియకపోవడం సిగ్గుచేటు!

### - మాజీమంత్రి రోజాపై శాప్స్‌ఛైర్మన్ రవినాయుడు మండిపాటు



**తిరుపతి,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియా గేమ్స్ అంటే తెలియని రోజాను క్రీడాశాఖ మంత్రిగా చేసిన వైసిపి ప్రభుత్వం అవినీతిమయమైందని శాప్స్ ఛైర్మన్ ఎ.రవినాయుడు మండిపడ్డారు. గతంలో క్రీడల శాఖ మంత్రిగా పనిచేసిన ఆమెకు ఏషియా గేమ్స్ అంటే తెలియకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం రోజా, కొడాలి నాని, పేర్ని నాని అని, పోలీసులను కించపరిచేలా మాట్లాడటం రోజాకు తగదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. సోమవారం తిరుపతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆంధ్రాకు పరిశ్రమలు వస్తే అడ్డుకుంటున్నారని, కేంద్ర నిధులను అడ్డుకోవడానికి వైసీపీ నేతలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి లేఖలు రాస్తున్నారని రవినాయుడు విమర్శించారు. రాయలసీమ కోసం మాటల పోరాటం చేయడం కాదు, కడప స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం చేయాలని జగన్ మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు. మీ హయాంలో రాయలసీమకు ఏ పరిశ్రమ తెచ్చారో చెప్పాలని, అనంతపురానికి కియా పరిశ్రమ తీసుకొచ్చింది సీఎం చంద్రబాబునాయుడు అని గుర్తుచేశారు. ఐఐటీ, ఐసర్ తీసుకొచ్చామని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నా చూసి తెలుసుకోలేకపోవడం మూర్ఖత్వమన్నారు. గత ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడ్డారని, జగన్ ప్రభుత్వంలో యువత గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు..తిరుమల శ్రీవారిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం మంచిదికాదన్నారు. గత ప్రభుత్వంలో టీటీడీ సొత్తును కాజేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రశ్నించిన విద్యార్థుల పైన అక్రమ కేసులు పెట్టారు..ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడని రవినాయుడు పేర్కొన్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయొద్దు

### -'డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి'లో శివశంకర్ లోతేటి

**తిరుపతి,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారులు తమ సమస్యలను విన్నవిస్తే వాటిని పరిష్కరించడంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయరాదని, తక్షణం సమస్యలు పరిష్కరించేలా అధికారులు చూడాలని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి స్పష్టం చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల మార్పు, లోఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థం పెంపు, విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వంటి సమస్యలను సంబంధిత అధికారులు తక్షణం పరిష్కరించి తనకు తెలియజేయాలన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం "డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి" కార్యక్రమం తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి 63సమస్యలు అందాయి. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన ఫోన్‌ద్వారా వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912, 1800 425 155333కు కాల్ చేసి తెలియజేయవచ్చని కోరారు. ఇంకా 91333 31912కు వాట్సాప్‌నంబర్‌కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్,ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్,హెచ్‌ఆర్డి) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి రామ్, జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎన్. శోభావాలెంటీనా, కె. ఆది శేషయ్య, యం. మురళీ కుమార్, యం. కృష్ణా రెడ్డి, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, వి. విజయన్, చక్రపాణి, సురేంద్రరావు, వెంకటరాజు, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, జగదీష్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## కాశీబుగ్గ వెంకటేశ్వరాలయంలో చోరీ

### అరకోటి విలువ చేసే బంగారం, వెండి, నగదు అపహారణ

**శ్రీకాకుళం, జనవరి 12 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర ఆలయం చిన్నతిరుపతిగా ప్రఖ్యాతిగాంచిన ఆలయంలో అరకోటి విలువ గల బంగారం, వెండి, నగదును ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత దుండగులు చోరీకి పాల్పడి ఆపహరించుకుపోయారు. పోలీసులు, ఆలయధర్మకర్త ముకుంధవండా కధనం ప్రకారం చిన్నతిరుపతిగా ప్రఖ్యాతిగాంచిన కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత దుండగులు వెనుక ద్వారం తాళం పగలగొట్టి లోపలకు చొరబడి సుమారు అరకోటి విలువ గల వెంకటేశ్వరస్వామి విగ్రహంపై ఉన్న 9 తులాల బంగారం, 11 కిలోల వెండి ఆభరణాలు అవహరించారు. అలాగే ఆలయంలో ఉన్న రెండు హుండీలలో భక్తులు వేసిన ఆభరణాలు, నగదును కూడా దోచుకువెళ్లారు. సి.సి. టివీ డివిఆర్‌లకు సైతం లూటీ చేశారు. ఫిర్యాదు అందుకున్న కాశీబుగ్గ డి.ఎస్.పి షేక్ సహబాజ్ అహ్మద్, సి.ఐ. వై.రామక్రిష్ణ, కాశీబుగ్గ ఎస్.ఐ నరసింహామూర్తి, క్లూస్ టీంలు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి, వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. గత ఏడాది నవంబర్ 1 బీష్మ ఏకాదశి రోజున జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. మరికొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి భక్తులు స్వామి వారిని దర్శించు కునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ధర్మకర్తకు పోలీసులు, దేవాదాయశాఖ అధికారుల సూచనలు మేరకు ఆలయంలో క్యూ లైన్ ఏర్పాట్లు పూర్తి చేశారు.

GREATER VISAKHAPATNAM SMART CITY CORPORATION LIMITED (GVSCCL)
Ref. No: GVSCCL/Project/422 (Rain water harvesting Pits) /2025-26; Dt: 31-12-2025 (2nd call)
Ref.No: GVSCCL/Projects/Open Wells/2025-26 / Dt.12-01-2026(2nd call)

TENDER NOTICE

GVSCCL desires to invite the tender towards 1) Providing Rain Water Harvesting pits near Open wells in various locations of GVMC under SSASCI. 2) Rejuvenation of Open Wells in Visakhapatnam City Under SSASCI. The detailed tender documents can be downloaded from website of https://apeprocurement.gov.in/ from 12/01/2026 onwards. The last date for online submission of bids is 23/01/2026 up to 05:00 PM.

For more details contact:
E-mail: visakhapatnamsmartcity@gvsccl.in
Mobile No: +91 9848308824

MD & CEO, GVSCCL

# వార్త

స్వల్ప విషయాలే మనల్ని చికాకుపరచి బాధ పెట్టేవి. ఏనుగుని తప్పించుకోగలం కానీ దోమను ఏం చేయగలుగుతాం.

-హౌస్‌మాన్

# రాజ్యాంగ వ్యవస్థలు విమర్శలకు అతీతంగా ఉండాలి

**రాజకీయాల్లో ఇంతవరకు మునుపు సహజ చతురోక్తులూ సాంప్రదాయాలు, గౌరవాన్ని ఇచ్చిపుచ్చుకోవటాలూ, రాజకీయ వాసనలేని కార్యక్రమాల్లో హుందాగా పాల్గొని పదవులూ హోదాలు కావు ముఖ్యం. సమత్వం సమదృష్టి నిజాయితీతత్వం ముఖ్యం అని ఆనాటి నాయకుల ప్రవర్తన తీరులో స్పష్టంగా ద్యోతకమయ్యేది. ఈనాటి రాజకీయాల్లో పెద్ద పదవులు అనుభవిస్తున్నవారు కూడా తక్కువ స్థాయిలో, నీచపదాలతో అసభ్యకరంగా వ్యవహరించటం చూస్తుంటే జాలివేస్తున్నది. అందు కనే రాజకీయాల్లో ఉన్నవారి పట్ల తేలిక భావం ప్రజల్లో ఏర్పడుతున్నది. ప్రజాస్వామ్యంలో పాలన 'నమ్మకం' పై ఆధారపడి ఉంది. ఎవరు, ఎంత పెద్ద పదవిలో ఉన్నా ప్రొటెస్టు కార్యక్రమాలు చేస్తున్నప్పుడు విషయాన్ని అగౌరవ పర్చకుండా వ్యక్తం చేయటమేముఖ్యం. అప్పుడు అసలు విషయం మరుగునపడదు. అలా కానప్పుడు అసలుపోయి 'కొసరు' మిగిలి రసాభాస పర్వం ఆవిష్కరించబడుతుంది. తస్మాత్ జాగ్రత్త.**



రావులపాటి సీతారాం రావు

ప్రభుత్వాల మధ్య గొడవలు వేర్వేరు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు గత కాలంలో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో కూడా పెద్దగా ఉండకపోయేవి. అటు తర్వాత కొన్ని సంవత్సరాల వరకూ రాజకీయ నాయకుల మధ్య తగాదాలు రాజకీయాల వరకే పరిమితమయ్యాయి. అంతేగాని రాయలసీమను ఫాక్షన్ తరహాలో మొహమొహాలు చూసుకోని పరిస్థితి లేదు. కానీ ఈ మధ్యకాలంలో రాష్ట్రాలలోనే కాదు కేంద్రం వరకూ ఈ ఫాక్షన్ రాజకీయాలు విస్తరించడం దురదృష్టకరం. ఇప్పుడు వ్యవస్థలకు కూడా అంటుకుంటున్న ప్రమాదకర ధోరణి కళ్లకు కొట్టొచ్చినట్లు కనపడుతుండటం మరింత దురదృష్టకరం. వెస్ట్‌బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ప్రధాని మోడీలాగానే జనంతో, అధికారంలో వారి అభిమానంతో ఉన్న నాయకురాలు! అదే విధంగా ఫెడరలిజం ప్రజాస్వామ్యం రాజ్యాంగంలో పొందుపర్చుకున్న భారత్ ఆ విధానాలను సర్వదా, శతథా ఆచరించాలని అనుకోవటంలో ఇసుమంతైనా తప్పులేదు! అధికారాలను రాజ్యాంగ ప్రకారం శాసనాలు చేసే వ్యవస్థ, వారి పాలన చేసే వ్యవస్థ, న్యాయాన్ని కాపాడే వ్యవస్థలుగా విభజింపబడి రాజ్యాంగానికి లోబడి వ్యవహరించే వ్యవస్థలు స్వాతంత్ర్యం ముందూ అటు తర్వాత స్వతంత్ర పాలనలో కూడా ఏర్పడినప్పుడు దేశ పాలన కానీ, రాష్ట్ర పాలన కానీ అందుకనుగుణంగా నడవక తప్పదు. ఇలాంటి అవగాహనతో భారతదేశంలో పాలన సాగుతున్నప్పుడు వెస్ట్‌బెంగాల్ రాష్ట్ర సి.యం ఇ.డి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్)లు తన పార్టీ రాజకీయ ఎలక్షన్ కమిటీ వ్యవహారాల్లో దర్యాప్తు నిమిత్తం జోక్యం చేసుకోవటాన్ని బాహాటంగా ఖండిస్తూ ఇ.డి దాడులను భౌతికంగా నిలిపేసేందుకు తన పార్టీ మద్దతుదారులతో ప్రయత్నించింది. జనవరి 8 నాడు ఇది జరిగింది. ఇ.డి కోల్‌కత్తా లోని ఈ కమిటీ లొకేషన్లలో 2021 ఎన్నికల ముందు చేసిన దాడుల మాదిరే రాబోయే ఎన్నికల ముందు కూడా ఇలాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు చేపట్టటాన్ని బాహాటంగా ఇదొక అప్రజాస్వామిక చర్యగా, ఎన్నికల్లో పోటీ చేస్తున్న తమ పార్టీ రాజకీయ ఎత్తుగడలను దాడుల నెపంతో కేంద్రంలోని బిజెపి తెలుసుకొని ఆడించే ప్రయత్నంగా అభివర్ణిస్తూ బాహాబాహీ పోరాటానికి దిగింది. మమతా బెనర్జీ ఆవేశంతోపాటు సమయానుకూలంగా తన పార్టీ అస్తిత్వానికి ఎంతకైనా తెగించి పోరాడే మనస్తత్వం కలిగిన రాజకీయ నాయకురాలిగా పేరు తెచ్చుకుంది. ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఇ.పి.ఎసి)గా రూలింగ్ తృణమూల్ కాంగ్రెస్ (టి.యం.సి) పార్టీ ఎన్నికల ప్రచారాన్ని పొలిటికల్ కన్సల్టెన్సీ పేరుతో తీర్చిదిద్దే వ్యవస్థగా భావించవచ్చు. ఈ లొకేషన్లలో దాడులు మనీలాండరింగ్ దర్యాప్తుకోసమని ఎన్నికలకు సంబంధించిన దాడులు కానే కావని, ఇ.డి ప్రకటించిన నేపథ్యంలో ఈ విషయం చినికి చినికి గాలి వానగా మారి ప్రజాస్వామ్య పాలనకు ఆటంకం కలిగించే బిజెపి ఎత్తుగడగా ప్రచారం జరుగుతుండటంతో విపరీతమైన సమస్యలు తలెత్తే అవకాశాన్ని విశ్లేషకులు ఎత్తి చూపుతున్నారు. ఈ దాడులు ప్రజాస్వామ్యం మీద దాడి అని యాక్షన్ కమిటీ ఆఫీసు ముందు ప్రొటెస్టు చేసిన మమతా బెనర్జీ కేంద్రప్రభుత్వాన్ని విమర్శించి కేంద్రదర్యాప్తు వ్యవస్థలను అప్రజాస్వామికంగా వినియోగించుకొని ప్రతిపక్ష పార్టీలను సమూలంగా నిర్మూలించే ఎత్తుగడ అని అనటం కూడా విపక్షాలు ఎత్తిచూపుతున్నాయి. అయితే ఇ.డి మాత్రం తను అధికారులను అడ్డుకున్నారని డాక్యుమెంట్లను ఏకకంతంతో కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు పేరుతో సిబిఐ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ వినియోగించుకుంటున్నదని వ్యతిరేకిస్తున్నారు. ఎవరు వాస్తవాలు చెబుతున్నారు? ఎవరు వక్రీకరిస్తున్నారన్న అంశాన్ని పక్కకు పెట్టి విషయాన్నిలోతుగా మథనం చేస్తే ఒక స్పష్టమైన అవగాహన బహిర్గతమవుతుంది. సమయాసమయాలు ఏ ప్రధాన నాయకుడైనా ఇటు రాష్ట్రాలు పాలించే వారు కానీ, అటు కేంద్ర పాలన చేసే వారు కానీ పాలించక తప్పదు. ప్రజాస్వామ్యం దేశంలో పదికాలాల పాటు నిలబడాలంటే అధికార పక్షం విపక్షాలూ కూడా నిలబడగలిగి ఉండాలి. ఎన్నికలల్లో నిజాయితీగా ఏ పార్టీ అటు ప్రజల మెప్పుతో, ఓట్లతో గెలవాలంటే ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించబడాలి. ఇడి ఇలాంటి చర్య అదీ ఎన్నికలు అతి త్వరలో నిర్వహించబోతున్నప్పుడు ఒక పార్టీ రాజకీయంగా న్యాయబద్ధంగా ఎన్నికలలో పాల్గొనబోయే ముందు ఎన్నికల కార్యాచరణను, ఎత్తుగడలను సమీకరించుకొనే కేంద్రాల మీద దాడులు మనీలాండరింగ్‌కు సంబంధించిన ఆరోపణలను దర్యాప్తు కోసం దాడులు చేయటానికి ఇది సమయమా? ఇది సందర్భోచితమా? న్యాయబద్ధంగా ఆలోచించే సామాన్యుడికైనా ఈ చర్య తప్పు అని అనుకోవటాన్ని ఎవరూ తప్పుపట్టలేరు. కేంద్ర, రాష్ట్రాల సంబంధాలను దెబ్బతీసే చర్యగానే ఎవరైనా భావిస్తారు. ఎన్నికల కోసం డబ్బుల వినియోగంతోపాటు ఫండింగ్ ఎంతవరకు సహేతుకంగా జరుగుతున్నదన్న సందేహం ఎవరికైనా కలగకమానదు. ఎన్నికల్లో పోటీ చేసే అన్ని పార్టీలకూ, అధికారంలో ఉన్న పార్టీతోసహా, ఏపార్టీకీ ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీకీ, మొగ్గుచూపకుండా ఎన్నికలు సజావుగా నడిపే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉండక తప్పదు. కేవలం మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణలలో కూడా ఆ దృక్పథాన్ని మెరుగైన రీతిలోచూపాలి. ఆవిధంగా ప్రభుత్వాలు చేస్తున్నాయి అనే బలమైన నమ్మకం ప్రజలకూ, ఓటర్లకూ అన్ని పార్టీల వారికీ కలిగినప్పుడే కొన్ని పొరుగుదేశాల్లో మాదిరి ఎన్నికల నిర్వహణ భ్రష్టుపట్టలేదు. సజావుగా నిజాయితీగా న్యాయబద్ధంగా ఆ అధికారంలో ఉన్నప్పుడు ఉండే అవకాశాలను దుర్వినియోగం చేయకుండా చట్టాలను అతిక్రమించకుండా కేంద్ర ప్రభుత్వం అందరికీ సమాన అవకాశాలతో ఏ వ్యవస్థనూ వాడుకోకుండా (ముఖ్యంగా ఇ.డి,సిబిఐ ఎన్నికల కమిషన్ లాంటి) ఎన్నికలను నిర్వహించాలి. అంతే కాదు ఆ విధమైన బలమైన విశ్వాసాన్ని అందరికీ కలిగించాలి. కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఉండాల్సిన బాధ్యతలను ఎత్తిచూపుతున్నప్పుడు ప్రతిపక్షాల విధులూ బాధ్యతలను ఎత్తి చూపడం, విస్మరించి ఏకపక్షంగా ఒక్క కేంద్రాన్ని తప్పుపట్టటం సమంజసం కాదు. ప్రతిపక్షాలు ఈ మధ్య ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేస్తున్నాయి. పెద్ద పెద్ద పదాలను వాడుతూ ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రుల పదవులను అగౌరవపరుస్తున్నారు. 'చోర్' అన్న పదం అధి కారంలో ఉన్న పార్టీని కానీ, ప్రధానిని ఉద్దేశించి కానీ వాడ టం ఏ విధంగా చూడాలి? వాదనలో పసఉంటే పడికట్టు పదాలు అనవసరపు వర్ణనాపూరిత మాటలు అవసరం లేనే లేదు. నిజాలను వెలికి తీసి ప్రేలెత్తిచూపాలి. అర్థ సత్యా లనూ, అసత్యాలను నిజాలను నమ్మబలకడం ఈ ఆధునిక సాంకేతిక యుగంలో కొంతకాలం చెల్లినా ఎల్లకాలం చెల్లదు. రాజకీయాల్లో గౌరవప్రదంగా బాధ్యతల నిర్వహణ ఏ పదవికైనా పదవీ లేకపోయినా వన్నెతెస్తుంది. రాజకీయాల్లో ఇంతవరకు మునుపు సహజ చతురోక్తులూ సాంప్రదాయాలు, గౌరవాన్ని ఇచ్చిపుచ్చుకోవటాలూ, రాజకీయ వాసనలేని కార్యక్రమాల్లో హుందాగా పాల్గొని పదవులూ హోదాలు కావు ముఖ్యం. సమత్వం సమదృష్టి నిజాయితీతత్వం ముఖ్యం అని ఆనాటి నాయకుల ప్రవర్తన తీరులో స్పష్టంగా ద్యోతక మయ్యేది. ఈనాటి రాజకీయాల్లో పెద్ద పదవులు అనుభవిస్తున్నవారు కూడా తక్కువ స్థాయిలో, నీచపదాలతో అసభ్యకరంగా వ్యవహరించటంచూస్తుంటే జాలివేస్తున్నది. అందు కనే రాజకీయాల్లో ఉన్నవారి పట్ల తేలిక భావం ప్రజల్లో ఏర్పడుతున్నది. ప్రజాస్వామ్యంలో పాలన 'నమ్మకం' పై ఆధారపడి ఉంది. ఎవరు, ఎంత పెద్ద పదవిలో ఉన్నా ప్రొటెస్టు కార్యక్రమాలు చేస్తున్నప్పుడు విషయాన్ని అగౌరవ పర్చకుండా వ్యక్తం చేయటమేముఖ్యం. అప్పుడు అసలు విషయం మరుగునపడదు. అలా కానప్పుడు అసలు పోయి 'కొసరు' మిగిలి రసాభాస పర్వం ఆవిష్కరించబడుతుంది. తస్మాత్ జాగ్రత్త. ●

## అంతర్యుద్ధమా! యుద్ధమా?

వెనెజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను సునాయాసంగా చెరసాల పాల్జేయడంలో విజయోత్సాహం, వీరగర్వంలో ఉన్న శ్వేతసౌధాధిపతి ట్రంప్ ఇంకా ఆగేట్టు లేరు. కారణంలేకుండా విషయం చెప్పకుండా దేశంలోని ఇతర చిన్నాచితక దేశాలపై హుంకరించే ఆయన తాజాగా ఇరాన్‌ను తమ చెప్పు చేతల్లో పెట్టుకోవాలనే ప్రయత్నంలో పడ్డారు. అది సాధ్యమో అసాధ్యమో చెప్పలేం. కానీ ఇరాక్‌పై అమెరికా సమర సన్నాహాలు చేస్తోంది. ఇరాన్‌లో ఆదేశ సుప్రీం ఆయొతుల్లా అలీ ఖొమెనీ ప్రభుత్వానికి అక్కడ 'జెన్‌జి' నిరసనలు వెల్లువెత్తిన విషయం విదితమే. ఆ నిరసనలపై ఇరాన్ పాలనాపర నిర్ణయం తీసుకొని వాటిని అణగదొక్కేందుకు ప్రయత్నిస్తోంది. ఇరాన్ తిరగపడితే ఇదో పెద్ద సైజు యుద్ధంలా మారే పరిస్థితి తలెత్తుతుంది. నిరసనకారులను అణగదొక్కడమనేది ఏ దేశంలోనైనా జరిగేదే! అందులో ప్రత్యేకత ఏమీ లేదు. పాలకులు పాలితుల మధ్య వైరుధ్యాలు ఏర్పడినప్పుడు ఇరు వర్గాలు సంయమనం పాటిస్తుండటం అవసరం. అదేలేనప్పుడు చిక్కులొస్తాయి. కానీ ఇక్కడ లాంటి పరిస్థితి ఏమీ లేదు. ఇరాన్ తన పాలన తను చేసుకుపోతూ ఉంది. వారి వ్యవహారాల్లో తలదూర్చడానికి అమెరికాకు ఏ అధికారమూ లేదు. పెద్దన్నలా వ్యవహరించేందుకు పెత్తనం చేసేందుకు ఎలాంటి అధికారమూ లేదు. దాదాపు అన్ని దేశాలపైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎగుమతులు దిగుమతుల స్థాయిని బట్టి సుంకాల వడ్డన చేస్తూ భయపెడుతోంది. అమెరికా సుంకాలు తట్టుకునే స్థాయిలో ఇండియా కూడా లేదు. స్వదేశీ తయారీకి ప్రాధాన్యతనిచ్చి అటువైపు దృష్టి సారిస్తే అమెరికా బెడద ఇండియాకు తప్పుతుందని ప్రధాని నరేంద్రమోడీ కూడా పిలుపునిచ్చారు. పరోక్షంగా చెప్పారంటే ట్రంప్ చమురు బావులున్న దేశాలు, చమురు కొంటున్న దేశాలను గుర్తించి 'చమురు' వ్యాపారాన్ని తానే చేసే విధంగా వ్యూహాలు పన్నుతున్నారు. ఇలాంటివన్నీ చమురు కోసం కాదని చెప్పుకుంటున్నా చివరాఖరకు తేలేది 'చమురు' నేపథ్యమే. ఇరాన్, అమెరికాల వైరుధ్యాలతో సమిధలయ్యేది నిరసనకారులే. ఆ విషయాన్ని వారు గుర్తించాలి. ఇరాన్ ప్రభుత్వం నిరసనకారులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడటం కొనసాగితే తాముచూస్తూ ఊరుకునేది లేదని, పరిమిత స్థాయిలో ఇరాన్‌పై దాడులు చేయనున్నట్లు అమెరికా పరోక్ష సంకేతాలిస్తోంది. ఇరాన్‌లో మళ్లీ రాచరిక వ్యవస్థను ప్రవేశపెట్టే ప్రయత్నాన్ని చేస్తున్నట్లు ఆయన చర్యలే చెబుతున్నాయి. ఇరాన్ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఎదురుచూస్తోందని ప్రజల్లోఅలాంటి ఆకాంక్ష ఉన్నట్లు తాను గుర్తించానని ఆయన చెబుతున్నారు. అందుకే తాను వారి కోసం ఇరాన్ వ్యవహారాలపై జోక్యం చేసుకుంటున్నానని ట్రంప్ బహిరంగంగానే చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ హై ఎలర్ట్ కూడా ప్రకటించింది. వీటన్నిటినీ ఇరాన్ పార్లమెంట్ ఖండిస్తోంది. పార్లమెంట్ సభ్యులు 'డెత్ టు అమెరికా' అటు నినాదాలు కూడా చేసారు. స్పందనగా ఇరాన్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ కలిబఫ్ మాట్లాడుతూ అమెరికా సైన్యం, ఇజ్రాయెల్ తమలక్ష్యాలుగా మారుతాయని హెచ్చరించారు. తాము అమెరికా దుందుడుకు చర్యలను నిరసిస్తున్నామని, తామంటూ ప్రతిఘటిస్తే అమెరికన్ మిలిటరీపైన, ఇజ్రాయెల్ ఆక్రమిత భూభాగంపైనే తమ దాడులుంటాయని ప్రకటించారు. ఇక ఇరాన్ నిరసన కారులను అదుపు చేయడంలో జరిపిన కాల్పుల్లో వందలాది మంది మరణిస్తున్నారు. ఇరాన్ దవాఖానాల్లో శవాల కుప్పలు కుప్పలుగా పేరుకుంటున్నాయి. ఇవి దాదాపు 600 మందికిపైగానే ఉంటాయని అంచనా. ఆందోళనకారుల్ని సైన్యం తీవ్రంగా అణచివేస్తోంది. ఇరాన్‌లో జరుగుతున్నది అంతర్యుద్ధంలానే భావించాలి. నిత్యావసర వస్తువులు నింగినంటడం, పెచ్చు పెరిగిన అవినీతి. అస్తవ్యస్త పాలన వెరసి ఆయాతుల్లా ఖోమెనీపై జనం తిరగపడుతున్నారు. ఇది ఇరాన్ ప్రజల్లోంచి పెల్లుబికిన ఆగ్రహం తాలూకు నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఖమేనీ పాలన అంతం కావాలని కోరుకుంటున్నారు. వారిలోని ఆగ్రహాన్ని చల్లార్చేందుకు పాలకులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. సరిగదా! సైన్యాన్ని వారి మీదకు ఉసికొల్పడం ఇరాన్‌లో కనపడుతున్న విచిత్ర విధ్వంస సన్నివేశాలు. ఇరాన్ ప్రజలపై ఖమేనీ ప్రభుత్వం విచక్షణారహితంగా బుల్లెట్ల వర్షం కురిపిస్తోందని ట్రంప్ వాపోతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలో నిరసన కార్యక్రమాల్లోపాల్గొనే ప్రతిఒక్కరికీ అత్యంత కఠినమైన శిక్షలు విధిస్తాం. అలాంటి వాళ్లంతా దేవునికి శత్రువులే కనుక వారిని వధిస్తాం. కఠిన శిక్షవేస్తాం అని ఇరాన్ అటార్నీ జనరల్ మొహమ్మద్ మొహసెన్ ఆజాద్ ఆందోళనకారులను హెచ్చరించినట్లుగా తెలుస్తోంది. వారి దుశ్చర్యలు ఉన్నాయి. దీంతో అగ్గికి ఆజ్యం పోసినట్లయింది. ఇస్లామిక్ విప్లవం తర్వాత దేశాన్ని వీడిన ఇరాన్ యువరాజు రెజా పహ్లవి ఆధిపత్యమేల మీద ఇరాన్‌లో తాను కూడా ఉద్యమకారునిగా మారుతానంటూ ఇరాన్ ప్రధాని లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేయడం అమెరికా పరోక్ష మద్దతునివ్వడంతో ఇరాన్ ప్రభుత్వ వైఫల్యాలు ఆ దేశాన్ని ఎంతవరకు తీసుకెళ్లాయో వేచిచూడాలి. ఒకవైపు గ్రీన్ లాండ్ ఆక్రమణకు ప్లాన్ వేస్తున్న ట్రంప్ క్యూబా, కొలంబియాలపై స్వారీ చేయాలని సన్నద్ధమవుతున్నారు. ఇరాన్‌లో జరుగుతున్న నిరసనలు అమెరికా వత్తాసుతో అంతర్యుద్ధానికి ప్రేరేపితమవుతుందా? లేదు అమెరికాయే ఇరాన్‌పై నేరుగా యుద్ధం ప్రకటిస్తుందా అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. కానీ ట్రంప్ దూకుడు యావత్తు ప్రపంచానికీ తెలిసిందే. ఇరాన్‌కు అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఓ కీలక హెచ్చరిక విడుదలైంది.

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం, ఈ నాలుగు వెనక్కిరావు.



ప్లినీ

శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### సమతుల్యతే మార్గం

**చెరువులు,** వీధులు, కాలనీల్లో తిరుగుతున్న వీధికుక్కల సమస్యపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతున్న వేళ, ఈ అంశంపైవిధించినఆంక్షలను సడలించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అదే సమయంలో వీధికుక్కలపై దాడులు, కుక్కలపై ద్వేషపూరిత చర్యలు వంటి అంశాలను ఈ కేసు పరిధిలోకి విస్తరించేందుకుకూడా న్యాయస్థానం ఒప్పుకోలేదు. ఈ తీర్పు ప్రజాభద్రత, జంతుసంక్షేమం అనే రెండు సున్నితమైన అంశాల మధ్య సమతుల్యతను కాపాడే ప్రయత్నంగా చూడాలి. అయితే ఈసమస్యకు పరిష్కారం భావోద్వేగాలతో కాకుండా చట్టబద్ధమైన, శాస్త్రీయమైన విధానాల ద్వారా రావాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు స్పష్టంచేసినట్టుగా ఈతీర్పు తెలియజేస్తోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### పర్యవేక్షణ తప్పనిసరి

**ఇప్పటి కాలంలో**చిన్నపిల్లల చేతుల్లోకూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటల కోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడంవల్ల కంటిచూపు తగ్గిపోవడం, నిద్రసరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్, వీడియోలతో సమయం వృథాఅవ్వడంతో చదువుపైదృష్టి తగ్గిపోతోంది. స్నేహితులతో ఆడుకోవడం, మాట్లాడడం తగ్గి పిల్లలు ఒంటరిగా మారుతున్నారు. కొన్నిసార్లుఅనుచితమైన కంటెంట్ చూసే ప్రమాదం ఉంది. అందుకే తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వాడకాన్ని పరిమితం చేసి, పర్యవేక్షణలో ఉంచాలి.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### యుద్ధాలతో ఆకలికేకలు

ఈ ప్రపంచ ఆధిపత్య పోరాటాల రూపంలో ఆకలి చావులు సంభవించే అవకాశం ఉంది అది. రష్యా, ఉక్రెయిన్ మీద చూపిన ఆధిపత్యం వల్లనే అనే విషయం విదితమే. అయితే ఇప్పుడు గ్రీన్‌ల్యాండ్ బహిరంగంగా మేము తీసుకుంటామని, ఇప్పటికే వెనుజులదేశాధ్యక్షుడిని ఎత్తుకెళ్ళాం అని బహిరంగంగా ప్రకటించిన నేపథ్యంలో ప్రజల సంక్షేమంపరిస్థితి ఏమిటి? ఆధిపత్యంపోరులో సామాన్య జనం ఆకలిచావులు సంభవించడం ఈ దాశబ్దపు విచారం.

- భారత అవినాష్, జనగామ

### సమన్వయంతో కాలుష్య నియంత్రణ

**ఏపి కాలుష్య** నివారణ మండలి ప్రస్తుత చైర్మన్ రాబోయే భోగి సందర్భంగా ఏర్పాటు చేసేబోగి మంటల్లో ఇష్టానుసారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వగైరా వేయడం చేయరాదని చెప్పారు. కట్టెలు, వ్యవసాయ వ్యర్థాలు వల్ల ఏ హానీ లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలోకి ప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేసే పొగలు చాలా ప్రమాదం. కొన్ని ఆ ప్రాంతంలో ఉన్న వారికి తక్షణమే శ్వాసకోశ ఇబ్బందితో ప్రమాదం వస్తుంది. కేవలం భోగి మంట సందర్భం మాత్రమే కాక సాధారణంగా కూడా వాటిని గుర్తించి నిరోధించాలి. ముఖ్యంగా వీధి చివరి ఇటువంటి మంటలు ఎన్నో కనిపిస్తున్నాయి. వాటిలో నిషేధిత వస్తువులు వేసే పనివల్ల అందరికీ ముప్పు అని గుర్తెరగాలి.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంచాలి

**భారత** విద్యా వ్యవస్థలో పరిశోధనా దృష్టిని విస్తరించాల్సిన అవసరం అత్యంత కీలకంగా మారింది. దేశంలో కోట్లాది మంది విద్యార్థులు, లక్షలాది పాఠశాలలు, ఉపాధ్యాయులు ఉన్న పరిస్థితిలో, పిల్లలలోజిజ్ఞాస, విచారణ, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడం ప్రధాన బాధ్యతగా నిలిచింది. చదువు అనేది కేవలం పాఠ్యపుస్తకాలు వల్లెవేయడం కాదు, ప్రశ్నించడం, అన్వేషించడం, వివిధ కోణాలలో ఆలోచించడం అనే దృక్పథాన్ని చిన్నప్పటి నుంచే అభివృద్ధి చేయాలి. పాఠశాల స్థాయి నుంచే గురువులు విచారణాత్మక పద్ధతులను బోధనా ప్రక్రియలో చేర్చాలి. తరగతిగదిలో చిన్నపాటి అన్వేషణా పనులు, పరిశీలన ఆధారిత కార్యాచరణలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆలోచనా శక్తివిస్తరిస్తుంది. వారు 'ఎందుకు', 'ఎలా'దీనికి కారణం ఏమిటి' వంటి ప్రశ్నలు అడగడం ప్రారంభిస్తారు. ఈ ప్రశ్నించే గుణమే సమాజ పురోగతికి, విజ్ఞాన విస్తరణకు పునాది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రికార్డులతో భూ సమస్యల పరిష్కారం

**తెలంగాణ** రాష్ట్రంలోని వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాల కబ్జాలు కాకుండా వివాదాలు గొడవలు కాకుండా రెవెన్యూ రికార్డులప్రకారంభూసమస్యలు పరిష్కారంచేయాలి. మండల కేంద్రాలలో ప్రభుత్వం పంచిన ఇండ్ల స్థలాలలో భూముల విలువ పెరిగిభూకబ్జాలు ఎక్కువగా అవుతున్నాయి. రెవెన్యూ రికార్డుల ప్రకారంఇండ్ల స్థలాల విస్తీర్ణం, కొలతలు, మ్యాపులు, రెవిన్యూ రికార్డులను పరిశీలించి వివాదాలను పరిష్కరించాలి.

- రాపాక రవీందర్, జనగాం

## అభివృద్ధి పేరుతో ఊపిరి దోపిడి!


టి. శ్రీనివాస్

మన దేశంలో నేడు ఊపిరి పీల్చుకోవడం కూడా అదృష్టంగా మారిన పరిస్థితి నెలకొంది. స్వచ్ఛమైన గాలి జీవన హక్కులో భాగమని రాజ్యాంగం చెబుతుంటే, వాస్తవంలో మాత్రం కోట్లాది మంది రోజూ విషగాలినే శ్వాసగా తీసుకుంటున్నారు. అభివృద్ధి అనే ముసుగులో మనం సృష్టించిన వాయు కాలుష్యం ఇప్పుడు మౌన హంతకుడిగా మారి, ఎలాంటి హెచ్చరిక లేకుండానే ప్రజల ఆరోగ్యాన్ని కబళిస్తోంది. రహదారులపై వాహనాల పొగ, పరిశ్రమల నుంచి ఎగసే దుమ్ము, చెత్త దహనం నుంచి వెలువడే విష వాయువులు ఇవన్నీ కలిసి మన ఊపిరితిత్తులపై నిరంతర దాడి చేస్తున్నాయి. ఈ దాడికి బాధ్యులు ఎవరు? ప్రభుత్వాలా? పరిశ్రమలా? ప్రజలా? నిజానికి ఈ మూడు కలిసిన నిర్లక్ష్యమే ఈ సంక్షోభానికి మూలం. నగరాల అభివృద్ధిని వాహనాల సంఖ్యతో కొలిచే మన దృక్పథమే గాలిని విషపూరితం చేసింది. ప్రతి కుటుంబానికి రెండు, మూడు వాహనాలు సాధారణమవుతున్న ఈ కాలంలో, ట్రాఫిక్ జామ్‌లు కేవలం సమయాన్ని కాదు, ఆరోగ్యాన్ని కూడా తినేస్తున్నాయి. డీజిల్, పెట్రోల్ వాహనాల నుంచి వెలువడే కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు గాలిలో కలసి కనిపించని గోడలా మన చుట్టూ ఏర్పడుతున్నాయి. పిల్లల ఊపిరితిత్తులు ఇంకా ఎదుగుతున్న దశలోనే విష వాయువులతో నిండిపోతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత ఆరోగ్య సమస్య కాదు. ఇది భవిష్యత్ తరాలపై మోపుతున్న సామూహిక నేరం. పరిశ్రమల కాలుష్యం మరో ఘోరమైన వాస్తవం. లాభాల కోసం నిబంధనలను పక్కన పెట్టే పరిశ్రమలు, పర్యవేక్షణలో వైఫల్యం చూపుతున్న పాలకులు కలిసి గాలిని విషపూరితం చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ పరికరాలు పత్రాలపై మాత్రమే ఉండటం, తనిఖీలు కాగితాలకే పరిమితం కావడం ఈ వ్యవస్థల నిర్లక్ష్యాన్ని ఎండగడుతోంది. విద్యుత్ అవసరాల పేరుతో బొగ్గును విపరీతంగా కాల్చడం, ప్రత్యామ్నాయ శక్తులపై నిర్లక్ష్యం చూపడం వల్ల వాతావరణ మార్పుల ముప్పు మరింత పెరుగుతోంది. అరణ్యాల నాశనం ఈ సమస్యకు నూనెపోస్తున్నట్లే. చెట్లులేకుండా అభివృద్ధి సాధ్యమన్న అపోహ మనకు ఊపిరాడనీయకుండా చేస్తోంది. అడవులు కేవలం కలప నిల్వలు కాదు అవి గాలిని శుద్ధి చేసే సహజ ఫిల్టర్లు. కానీ రియల్ ఎస్టేట్, మైనింగ్, రహదారి ప్రాజెక్టుల పేరుతో అడవులను నరికేస్తూ, అదే సమయంలో గాలి విషమవుతోందని ఆందోళన వ్యక్తం చేయడం పరస్పర విరుద్ధత కాదు మరేమిటి? గ్రామీణ ప్రాంతాల్లో పంట అవశేషాలను కాల్చడం, పట్టణాల్లో చెత్తను తగలబెట్టడం వంటి అలవాట్లు ఈ విషవలయాన్ని మరింత బిగిస్తున్నాయి. వాయు కాలుష్యం ప్రభావాలు ఇక గణాంకాలకే పరిమితం కావడం లేదు అవి ఆసుపత్రులలో కనిపిస్తున్నాయి. ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. వైద్య ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. వాయుకాలుష్యం వల్ల ఏర్పడేఆమ్లవర్షాలు, ఉష్ణోగ్రతల పెరుగుదల, అసాధారణ వర్షాలు ప్రకృతిలో అసమతుల్యతను సృష్టిస్తున్నాయి. ఇది మనిషి ప్రకృతితో చేస్తున్న యుద్ధఫలితం. ఈ సంక్షోభం నుంచి బయట పడాలంటే మాటలతో కాదు, కఠిన నిర్ణయాలతో ముందుకు రావాలి. ప్రజా రవాణాను బలపరచకుండా, వ్యక్తిగత వాహనాలపై ఆధారాన్ని తగ్గించకుండా గాలి శుద్ధి సాధ్యం కాదు. ●

## భూమి, కౌలు సంస్కరణలు అవసరం

డా. సునీల్ కుమార్ పోతన

భారతదేశంలో దాదాపు సగం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఐదవ వంతు కంటే తక్కువ వాటా దక్కుతోంది. ఆర్థిక అవసరం, నిర్మాణాత్మక సవాలు రెండింటినీ ఈ సూచిక సూచిస్తోంది. భారత ప్రభుత్వ గణాంకాల మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం పంట ఉత్పాదకత, సంస్థాగత క్రెడిట్ వంటివి వ్యవసాయ విలువలో మెరుగుదలను సూచిస్తున్నాయి. కానీ, నిర్మాణాత్మక అసమానతలు, పర్యావరణ ఒత్తిడి, విధాన పరిమితులతో పురోగతి అసమానంగా ఉందని అనేక విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రకారం, 2030నాటికీ చిన్నతరహా ఆహార ఉత్పత్తిదారుల వ్యవసాయ ఉత్పాదకత, ఆదాయాలను రెట్టింపు చేయాలి. భారతీయ రైతులలో 85 శాతం కంటే ఎక్కువ మంది రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమిపై పనిచేస్తున్నారు. కమతాలను విచ్ఛిన్నం చేయడంతో ఆర్థిక వ్యవస్థలు తగ్గాయి. ఇది యాంత్రీకరణను పరిమితం చేస్తోంది. ఉత్పత్తి ఖర్చులను పెంచుతోంది. హెక్టారుకు వరి, గోధుమల దిగుబడి వంటి ఉత్పాదకత సూచికలు 2025 నాటికి మెరుగుపడ్డాయి. నిర్మాణాత్మక పరిమితుల కింద ఉత్పాదకతను రెట్టింపు చేయడానికి పరివర్తనాత్మక భూమి, కౌలుసంస్కరణలు అవసరం. ఇవి రాజకీయంగా సున్నితంగా, పరిపాలనా పరంగా బలహీనంగా ఉన్నాయి. భూమి ఏకీకరణ, లీజు భద్రత, కార్యాచరణ స్థాయిని పరిష్కరించకుండా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోలేం. 2030 నాటికి నికర ఆదాయాలు నిజంగా రెట్టింపు కావడానికి ప్రస్తుత ఆదాయ వృద్ధి సరిపోదని ఆందోళనలను కలిగిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాలు 2025 ప్రకారం వ్యవసాయ స్థూల విలువలో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోంది. ఇది సగటు ఆదాయాలలో మెరుగుదలను సూచిస్తుంది. కానీ, క్లిష్టమైన సమస్య ఏమిటంటే విత్తనాలు, ఎరువులు, విద్యుత్, కార్మికశ్రమతో సహా పెరుగుతున్న సాగు ఖర్చులకు అనుగుణంగా ఆదాయ వృద్ధి లేదు. చిన్నతరహా ఉత్పత్తిదారులకు వాస్తవ ఆదాయలాభాలు నామమాత్రపు పెరుగుదల సూచించిన దానికంటే తక్కువగా ఉన్నాయి. ప్రధాన తృణధాన్యాలకు కొంత ఆదాయ స్థిరత్వాన్ని కనీస మద్దతు ధర విధానాలు అందించాయి. ఇది భౌగోళికంగా, పంటల వారీగా పరిమితంగానే ఉంది. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యానవన పంటలను పండించే లేదా పశువులు, మత్స్య సంపదలో నిమగ్నమైన చిన్న రైతులలో ఎక్కువ మంది మార్కెట్ అస్థిరతకు గురవుతున్నారు చిన్నతరహా ఆహార ఉత్పత్తిదారులలోఉత్పాదకతకు ఒక కోణాన్ని సూచించే గోధుమలు, బియ్యం వంటి ప్రధాన పంటలలో ఉత్పాదకత ఇటీవలి సంవత్సరాలలో సాపేక్షంగా స్వల్ప పెరుగుదల ధోరణిని చూపింది. గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వశాఖ ప్రచురించిన ఎస్‌డిజి జాతీయ సూచిక ఫ్రేమ్‌వర్క్ పురోగతి నివేదిక 2025ప్రకారంగోధుమ దిగుబడి 2015-16లో హెక్టారుకు సుమారు 3,034 కిలోలు ఉండగా 2024-25నాటికి సుమారు 3,540 కిలోలకు పెరిగింది. బియ్యం ఉత్పాదకత కూడా అదేకాలంలో హెక్టారుకు 2,400 కిలోల నుండి 2,859 కిలోలకు పెరిగింది.



ఉత్పాదకతలో క్రమంగా జరుగుతున్న మెరుగుదలలను ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. కానీ, మార్పువేగాన్ని గమనిస్తే 2030 నాటికి రెట్టింపు లక్ష్యాన్ని చేరుకోవడానికి గణనీయమైన వేగవంతం అవసరమని తెలుస్తోంది. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తుల సగటు ఆర్థిక సహకారాన్ని వ్యవసాయ రంగంలో స్థూల విలువ జోడింపు (జీవీఏ)ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ప్రతి కార్మికుడికి వ్యవసాయ జీవీఏ గత దశాబ్దంలో స్థిరంగా పెరిగింది. 2015-16లో సుమారురూ.61,427 ఉండగా 2024-25లో సుమారు రూ.94,110కి చేరింది. ఈ పెరుగుదల ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ, వ్యవసాయ రంగంలో ఆదాయాల వృద్ధి వ్యవసాయేతర రంగాల కంటే వెనుకబడి ఉందని స్పష్టంచేస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరచడంలో సాంకేతిక పురోగతి కీలకం. డిజిటల్‌వ్యవసాయ వేదికలు, సూక్ష్మ నీటిపారుదలని భారత ప్రభుత్వం ప్రోత్సహించింది. విస్తరణ సేవల పరిధి ప్రభావం అసమానంగానే ఉంది. ప్రధాన పంటలలో నీరు, ఎరువులు, రసాయనాల తీవ్రమైన వాడకంపై భారతదేశ ఉత్పాదకత లాభాలు ఆధారపడి ఉంటాయి. పెరుగుతున్న భూగర్భజల క్షీణత, నేల క్షీణత, వాతావరణ సంబంధిత ప్రమాదాలు, ముఖ్యంగా వేడి ఒత్తిడి, క్రమరహిత వర్షపాతం ఆందోళన కలిగించే అంశాలు. ఇండోగంగా మైదానాలు వంటి ప్రాంతాలలో సాంప్రదాయిక తీవ్రత ద్వారా మరింత ఉత్పాదకత పెరుగుదల పర్యావరణపరంగా నిలకడలేదు. వాతావరణస్థిరమైన, వనరులసమర్థవంతమైన వ్యవసాయంవైపు నిర్ణయాత్మక మార్పు లేకుండా ఉత్పాదకతను రెట్టింపుచేసే ప్రయత్నాలు దీర్ఘకాలిక దుర్బలత్వాలను తీవ్రతరం చేస్తాయి. ఆదాయాలు, ఆహార భద్రత రెండింటికీ ప్రమాదమే. భూమి, వనరులు, జ్ఞానం, ఆర్థిక సేవలకు సురక్షితమైన, సమాన ప్రాప్యతనుస్పష్టంగా ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం గుర్తుచేస్తోంది. ఈ రంగాలలో భారతదేశం అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వ్యవసాయ శ్రామిక శక్తిలో మహిళలు గణనీయమైన వాటాను కలిగి ఉన్నారు. కానీ, అధికారిక డేటా ప్రకారం కార్యాచరణ భూమిలో 15శాతం కంటే తక్కువ మంది మహిళల పేర్లపైన వ్యవసాయ ఆస్తులున్నాయి. ఇది సంస్థాగత క్రెడిట్, భీమా, ప్రభుత్వ పథకాలకు వారి ప్రాప్యతను పరిమితం చేస్తుంది. కిసాన్ క్రెడిట్ కార్డులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వంటి కార్యక్రమాలు 2025నాటికి గణనీయంగా విస్తరించినప్పటికీ, నాయకత్వం, నిర్ణయం తీసుకునే విషయంలో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. అనధికారిక కౌలుదారుల నిలకడ, భూమి హక్కులు లేకపోవడం కౌలు రైతులకు మేలు జరగడం లేదు. ఆదాయాలను మెరుగుపరచడానికి అధిక ఉత్పత్తి మాత్రమే కాకుండా మెరుగైన మార్కెట్ ఏకీకరణ అవసరం. వ్యవసాయ మార్కెట్లు, మౌలిక సదుపాయాల నిధులు, వ్యవసాయ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించడం వంటి సంస్కరణలు 2025 నాటికి పురోగమించినప్పటికీ, చిన్నతరహా ఉత్పత్తిదారులు ఇప్పటికీ బలహీనంగానే ఉన్నారు. లోతైన భూ సంస్కరణలు, మహిళలు, అట్టడుగు ఉత్పత్తిదారుల భాగస్వామ్యం పెరగాలి. స్థిరమైన వనరుల నిర్వహణ, బలమైన మార్కెట్ సంస్థలులేకుండా పురోగతి అసమానంగానే ఉంటుంది. ఇప్పటికే ఉన్న పథకాలనుహెచ్చించి వ్యవసాయ అభివృద్ధిని సమానత్వం, స్థితిస్థాపకత, దీర్ఘకాలిక స్థిరత్వం వైపు తిరిగి మార్చడం అవసరం. ●

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇరాన్‌పై సైనిక చర్యకు యుఎస్ రెడీ!

- ట్రంప్ తాజా వ్యూహరచన.. - ఇరాన్ రెడ్‌లైన్ దాటుతోంది, జోక్యం చేసుకుంటామని హెచ్చరికలు - ఇజ్రాయెల్ ప్రధానితో అమెరికా విదేశాంగ కార్యదర్శి సమాలోచనలు - యుద్ధం కోరుకోవడం లేదు, చర్చలకు సిద్ధం: ఇరాన్ విదేశాంగ మంత్రి

**వాషింగ్టన్, జనవరి 12:** ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టడానికి అమెరికా సన్నద్ధమవుతోంది. ఇప్పటికే వెనిజులాపై అర్ధరాత్రి దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను బందీగా పట్టుకుని విజయం సాధించింది. అదే ఊపులో ఆర్కిటిక్‌లో అత్యంత కీలకమైన గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు డెన్మార్క్‌పై ట్రంప్ నిరంతరం పలు రూపాల్లో ఒత్తిడి తెస్తున్నారు. తాజాగా డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై దృష్టి సారించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. టెహ్రాన్‌లో అమెరికా జోక్యం చేసుకునే అంశానికి సంబంధించి చాలా వేగంగా ట్రంప్ పావులు కదుపుతున్నారు. ఓ వైపు బహిరంగంగా ఇరాన్ పాలకులను హెచ్చరించడం... మరోవైపు కలిసిసొచ్చే దేశాలతో దౌత్య సంబంధాలు నెరుపుతున్నారు. ఇందులో భాగంగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహుతో సమావేయ్యారు. ఇరాన్‌లో అమెరికా జోక్యంపైనే ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. గత ఏడాది ఇరాన్ అణుకేంద్రాలపై దాడులకు ఆదేశించిన ట్రంప్, తాజా పరిస్థితులను నేరుగా పర్యవేక్షిస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం. తాజాగా ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, "ఇరాన్‌లో నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ చూస్తే ఇరాన్ స్వేచ్ఛ కోసం చూస్తోంది. అయితే, పాలకులు మాత్రం నిరసనలను అణచివేయడానికి ప్రయత్నిస్తోంది. నిరసనకారులపై నేరుగా కాల్పులు జరుపుతోంది. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి చర్యలు కొనసాగితే తాము చూస్తూ ఊరుకోం" అంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా ప్రభుత్వం కొన్ని చలా కఠినమైన చర్యలను పరిశీలిస్తోందంటూ తెలిపారు. సైనిక చర్యకు దిగుతామని చెప్పకుండా కఠిన చర్యలంటూ ట్రంప్ దాటవేశారు. ఇప్పటికే ఇరాన్ రెడ్‌లైన్ దాటుతోంది. నిరసనకారులను చంపడమేంటి? అని మండిపడ్డారు. కేవలం హింస ద్వారా పరిపాలిస్తున్నారో నాకు తెలియదు కానీ తాము దీనిని చాలా తీవ్రంగా పరిశీలిస్తున్నాము. సైన్యం దీనిని పరిశీలిస్తోంది. తాము కొన్ని చాలా కఠినమైన చర్యలను పరిశీలిస్తున్నాము. తాము ఒక నిర్ణయం తీసుకుంటాము" అని ట్రంప్ పునరుద్ఘాటించారు. ట్రంప్ తాజా ప్రకటనపై అంతర్జాతీయ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. టెహ్రాన్‌లోని పలు ప్రాంతాలు సహా ఇరాన్ భద్రతాదళాలే లక్ష్యంగా దాడులుచేసే పలు ప్రతిపాదనలను సైన్యం వివరించినట్లు అమెరికా అధికారులు చెప్పారు. పశ్చిమాసియాలోని అమెరికా రాయబార కార్యాలయాలు, భద్రతాదళాలపై టెహ్రాన్ ప్రతీకార చర్యలకు అవకాశం లేకుండా దాడులు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు అగ్రరాజ్యం సైనికాధికారులు తెలిపారు. బలమైన సైనిక చర్య జరపటానికి వీలుగా వనరుల సమీకరణకు కొంత సమయం కావాలని మిలిటరీ కమాండర్లు కోరినట్లు చెప్పారు. మిడ్‌నైట్ హ్యామర్ పేరుతో ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై 6 నెలల క్రితం దాడులు జరిపిన అమెరికా మళ్లీ ఆ దిశగా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై సైనిక చర్యకు దిగడం ఖాయం, అది ఎలా ఉంటుందనే దానిపైనే సర్వత్రా ఉత్కంఠ.

**యుద్ధం కోరుకోవడం లేదు... చర్చలకు సిద్ధం**

యుద్ధాన్ని కోరుకోవడం లేదు కానీ, యుద్ధానికి ఇరాన్ పూర్తిగా సిద్ధంగా ఉందని విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి స్పష్టం చేశారు. టెహ్రాన్‌లో విదేశీ రాయబారులను ఉద్దేశించి అబ్బాస్ మాట్లాడుతూ, తాము చర్చలకు కూడా సిద్ధంగా ఉన్నాము, కానీ ఈ చర్చలు న్యాయంగా, సమాన హకునకలతో, పరస్పర గౌరవం ఆధారంగా ఉండాలి అని పేర్కొన్నారు. గత ఏడాది జూన్‌లో ఇజ్రాయెల్‌తో 12 రోజుల యుద్ధంలో కంటే ఇరాన్ మరింత సిద్ధంగా ఉందని అరాఘ్చి అన్నారు.

**చర్చల కోసం ఇరాన్ నాయకులు ఫోన్ చేశారు: ట్రంప్**

సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ఇరాన్ నాయకత్వం తనతో చర్చల జరిపేందుకు ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతోన్న ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలపై చర్చల కోసం ఇరాన్ నాయకులు తనకు ఫోన్ చేశారని తెలిపారు. అమెరికా చేతిలో దెబ్బలు తినడం వారికి విసుగు చెంది ఉంటుందని అందుకే చర్చలకు వచ్చినట్లు తెలుస్తోందన్నారు. త్వరలోనే ఇరాన్ నాయకత్వంతో భేటీ అయ్యే అవకాశం ఉందని, అది కూడా ఒక సమావేశం మాత్రమే జరుగుతుందన్నారు. అయితే, ఇరాన్ తన పరిమితులు దాటినట్లుగా కనిపిస్తోందని భేటీకి ముందే తాము చర్యలు తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.



## పట్టాలపైకి వస్తున్న వందేభారత్ స్లీపర్

ఎమర్జెన్సీ, విఐపి కోటాలుండవు..

**న్యూఢిల్లీ, జనవరి 12:** వందే భారత్ స్లీపర్ రైలు మరి కొన్ని రోజుల్లో పట్టాలెక్కనుంది. కోల్‌కతా, గువాహటి మధ్య తొలి వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ పరుగులు పెట్టనుంది. ఈ రైలు రాకతో తూర్పు భారతం, ఈశాన్య రాష్ట్రాల మధ్య రవాణా సదుపాయం మరింత మెరుగవుతుంది. ఈ రైలు ప్రారంభం కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లను దాదాపు పూర్తి చేసింది.సామాన్యుల కోసమే ఈ రైలును ప్రవేశపెట్టినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ రైల్లో ఎమర్జెన్సీ, వీఐపీ కోటాలు వంటివేవీ ఉండవు. రైల్వే ఉన్నతాధికారుల పాస్‌లు కూడా ఈ రైల్లో చెల్లుబాటు కావు. కేవలం కన్‌ఫర్మ్‌డ్ టిక్కెట్లు ఉన్న వారికే ఇందులో ప్రయాణించే అవకాశం ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌ఏసీ టిక్కెట్స్‌కు కూడా ఈ రైల్లో అనుమతి ఉండదు. ప్యాసింజర్‌లకు అత్యద్భుత ప్రయాణ అనుభవం కల్పించేందుకు ఇలాంటి నిబంధనలు విధించినట్టు తెలుస్తోంది. ఈ రైల్లో ప్రయాణికులకు పలు సౌకర్యాలు కల్పించనున్నారు. ఆధునిక బెడ్స్, బ్లాంకెట్ కవర్స్ అందుబాటులో ఉంటాయి. సాధారణ రైళ్లల్లో కంటే ఇవి ఎంతో మెరుగ్గా ఉండనున్నాయి. ఏకీకృత నిబంధనలు, పారదర్శక టిక్కెటింగ్ విధానం అమల్లో ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

స్థానిక వంటకాలు ఈ రైల్లో అందుబాటులో ఉంటాయి. భారత సంస్కృతి ఉట్టిపడేలా రైలు లోపలి డిజైన్ ఉంటుందని కూడా అధికారులు చెప్పారు. ఈ రైల్లో మొత్తం 823 బెర్తులు ఉన్నాయి. పదకొండు 3టైర్ ఏసీ కోచ్‌లు , నాలుగు 2టైర్ ఏసీ కోచ్‌లు, 1ఏసీ కోచ్ ఒకటి ఉన్నాయి. ప్రయాణికులకు అత్యంత సౌకర్యవంతంగా ఉండేలా బెర్తులను రూపొందించారు. పటిష్ట భద్రతా ఏర్పాట్లు అనేకం చేశారు. రైలు ప్రమాదాలను నివారించే కవచ్ వ్యవస్థతో పాటు పరిశుభ్రత కోసం కోచ్‌లల్లో ప్రత్యేక డిస్‌ఇన్‌ఫెక్టెంట్ టెక్నాలజీని ఉపయోగించారని అధికార వర్గాలు తెలిపాయి. కనీస ఛార్జి రూ.960నుంచిమొదలవుతుంది. గరిష్టంగా 3500 కిలోమీటర్లకు ఫస్ట్ ఎసి ఛార్జి రూ.13,300గా ఉంది. థర్డ్ ఎసి కిలోమీటరుకు రూ.2.4, సెకండ్ ఎసికి కిలోమీటరుకు రూ.3.1, ఫస్ట్ ఎసికి కిలోమీటరుకు 3.8రూపాయలచొప్పున చెల్లించాలి.

## అల్లర్లతో అట్టుడుకుతున్న ఇరాన్.. 500 మందికిపైగా మృతి



**టెహ్రాన్, జనవరి 12:** ఇరాన్ అట్టుడుకుతున్నది. ఆ దేశ సుప్రీం లీడరన అయతొల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. అదే సమయంలో నిరసనలపై ఆ దేశం ఉక్కుపాదం మోపుతోంది. సైన్యం కాల్పుల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ ఆందోళనల్లో మృతుల సంఖ్య 500 దాటింది. దాదాపు 530 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికాకు చెందిన మానవ హక్కుల సంఘం తెలిపింది. దాదాపు 490 మంది నిరసనకారులు కాగా, 48 మంది భద్రతా సిబ్బంది మరణించినట్లు సమాచారం. రెండు వారాల్లో దాదాపు 10,600 మందికిపైగా అరెస్టు అయినట్లు పేర్కొంది. ఇరాన్ దవాఖానాలు శవాల కుప్పలతో నిండిపోయినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. టెహ్రాన్ సహా దేశవ్యాప్తంగా దవాఖానాల్లో శవాలు ఒకదానిపై మరొకటి పడి ఉన్నాయని, రోగులతో వార్డులు కిటకిటలాడుతున్నాయని మెడికల్ వర్కర్లు తెలిపారు. మరోవైపు ఇరాన్‌లో తాజా పరిస్థితులపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఖమేనీ ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌పై సైనిక చర్య అవకాశాన్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తోంది. ఆందోళనకారులకు ఏమైనా జరిగితే తాము రంగంలోకి దిగుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే హెచ్చరిస్తున్నారు. దీంతో ఇరాన్ సైతం అమెరికాకు కీలక హెచ్చరికలు చేసింది. సైనిక చర్య బెదరింపులు చేస్తే అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని టెహ్రాన్ బెదరింపులకు పాల్పడింది.

## డేటా మిస్‌మ్యాచ్.. అసలైన ఓటర్లకు సమస్య

### సిఇసికి లేఖ రాసిన మమతా బెనర్జీ



**కోల్‌కతా, జనవరి 12:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ ప్రక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషన్ జ్ఞానేష్‌కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సిఇసికి దీదీ లేఖ రాయడం ఇది అయిదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ ప్రక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్ద ఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారి తీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కన పెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఇసి తన సొంత పద్ధతులను విస్మరించడం, ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు.

ఈ ప్రక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోంది అని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58లక్షల మంది పేర్లను ఇసి తొలగించిన విషయం తెలిసిందే.

## భార్యను పోలీస్‌స్టేషన్‌లో కాల్చి చంపిన భర్త!

**లక్నో, జనవరి 12:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. 36 ఏళ్ల వ్యక్తి తన భార్యను పోలీస్‌స్టేషన్‌లోనే కాల్చి చంపాడు. ఈ ఘటన రాంపూర్ అతారియాలో జరిగింది. వివరాల్లోకి వెళితే తన భార్య లవర్‌తో కలిసి వెళ్లిపోయినట్లు కొన్ని రోజుల క్రితమే భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందిత వ్యక్తిని అనూప్‌గా గుర్తించారు. భార్యను పోలీస్‌స్టేషన్‌లో చంపిన అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హర్దోయి ఎస్పీ అశోక్‌కుమార్ మీనా మాట్లాడుతూ ఈ కేసులో దర్యాప్తు అధికారితో పాటు మహిళా కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. డ్యూటీలో నిర్లక్ష్యం కింద ఆ ఇద్దర్నీ సస్పెండ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం అనూప్ భార్య సోని వయసు 35 ఏళ్లు. ఆమె స్వస్థలం రామాపుర్ అతారియా. అయిదు రోజుల క్రితం లవర్‌తో కలిసి ఆమె పరారీ అయింది. ఈ నేపథ్యంలో అనూప్ ఎఫ్ఐఆర్ నమోదు చేశాడు. నగలు, 35 వేల నగదు తీసుకెళ్లినట్లు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆదివారం అనూప్ భార్యను అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఉదయం కోర్టులో ఆమెను ప్రవేశపెట్టాల్సి ఉంది. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న క్యాంటిన్‌కు సోనీని ఓ మహిళా కానిస్టేబుల్ తీసుకెళ్లింది. అక్కడ వేచి ఉన్న భర్త అనూప్ సోనిపై దాడి చేసి కాల్చేశాడు. సోనీ తీవ్రంగా గాయపడింది. తుపాకీ శబ్దానికి పోలీసులు ఆందోళన పడ్డారు. వేగంగా అక్కడికి పరుగెత్తుకు వచ్చారు. తప్పించుకోబోతున్న అనూప్‌తో పాటు మరో వ్యక్తిని పట్టుకున్నారు. హత్యకు వాడిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. తీవ్రంగా గాయపడిన సోనీని ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోనే సెక్యూరిటీ లోపం ఎలా జరిగిందన్న కోణంలోనూ ప్రత్యేక దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో మసీదులను జల్లెడపడుతున్న పోలీసులు



**శ్రీనగర్, జనవరి 12:** జమ్మూకాశ్మీర్ లో పోలీసులు మరో ఆపరేషన్ మొదలుపెట్టారు. తీవ్రవాదానికి అడ్డాగా మారిన ఈ ప్రాంతంలో మసీదుల్ని జల్లెడ పడుతున్నారు. ప్రతి మసీదుకు వెళ్లి, పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం నాలుగు పేజీల ఫాంలు రెడీ చేశారు. మసీదుల్లో ఉండే ప్రతి ఒక్కరూ ఈ డాక్యుమెంట్ నింపాల్సి ఉంటుంది. మసీదు వివరాల కోసం 4 పేజీల డాక్యుమెంట్, వ్యక్తిగత వివరాల కోసం మూడు పేజీల మరో డాక్యుమెంట్ ఫిల్ చేయాల్సి ఉంటుంది. పోలీసులు ఇలాంటి ఆపరేషన్ చేపట్టడం ఇదే తొలిసారి. మసీదులు నిర్వహించే ఇమామ్‌ల దగ్గరి నుంచి ముయెజ్జిన్ , ఖతీబ్స్, బైట్ ఉల్ మాల్ వంటి వారి వివరాలు సేకరిస్తున్నారు. అంటే అక్కడ మసీదు పెద్దతోపాటు, ప్రార్థనలు చేయించే వారు, సేవా కార్యక్రమాలు చూసే వారితోపాటు అక్కడికి వచ్చే వారి సంఖ్య, వారి పేర్లు, ఇతర వివరాల్ని కూడా నమోదు చేసుకుంటున్నారు. ఈ డాక్యుమెంట్లలో మసీదు ఎప్పుడు కట్టారు, ఎన్ని ఫ్లోర్లు, వైశాల్యం, ఆదాయ వనరులు, నిధులు, ల్యాండ్ టైప్, బ్యాంకు వివరాలు, దాతల వివరాలు, ఖర్చులు అక్కడ సాగించే కార్యకలాపాలు, టైమింగ్స్ తోపాటు మసీదు నిర్వహించే వారు, ఇతర సిబ్బందికి సంబంధించిన పేర్లు, ఫోన్ నెంబర్లు, వారి బ్యాంక్ డీటైల్స్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్, పాస్ పోర్ట్, వాడే మొబైల్ మోడల్, ఐఎంఈఐ నెంబర్లు, ఈ మెయిల్, ట్రావెల్ హిస్టరీ, బర్త్ డేట్, ఆదాయ వివరాలు, ఏటీఎం, క్రెడిట్, రేషన్ కార్డులు, మసీదుల విలువ, అనుమతులు వంటివన్నీ సేకరిస్తున్నారు. దీని ద్వారా ఇక్కడి అసాంఘిక, తీవ్రవాద కార్యకలాపాల్ని అడ్డుకోవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## నేవీ మాజీ చీఫ్ అడ్మిరల్‌కు ఇసి నోటీసులు



**న్యూఢిల్లీ, జనవరి 12:** తన గుర్తింపు నిరూపించుకోవాలంటూ నేవీ మాజీ చీఫ్ అడ్మిరల్ అరుణ్ ప్రకాశ్‌కు ఈసీ నుంచి నోటీ సులు ఇచ్చిన వైనంపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. నేవీ మాజీ చీఫ్ ఎన్యుమరేషన్ ఫామ్‌లో అనేక వివరాలు లేవని చెప్పింది. గోవాలో ఓటర్ల జాబితా సవరణ చేపడుతున్న సందర్భంగా సర్ అధికారులు మాజీ నేవీ చీఫ్ ఇంటికి వెళ్లారు. రిటైర్మెంట్ తర్వాత ప్రకాశ్ గోవాలో స్థిరపడ్డారు. అయితే సర్ కోసం ఆయన తన ఐడెంటిటీ చూపాలని ఈసీ అధికారులు కోరారు. 1971 ఇండోపాక్ వార్‌లో పనిచేశారని, వీర చక్ర అవార్డు గెలిచారని, ఆయనకు నోటీసులు ఇవ్వడం ఆందోళనకరంగా ఉన్నట్లు కొందరు సైనిక దళాల విరమణ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం దీనిపై ఈసీ క్లారిటీ ఇచ్చింది. కోర్టాలిం అసెంబ్లీ నియోజకవర్గంలో నేవీ మాజీ చీఫ్ అరుణ్ ప్రకాశ్ నుంచి పార్ట్ నెంబర్ 43కి చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ సమాచారాన్ని సేకరించారని, అయితే ఎన్యుమరేషన్ దరఖాస్తులో అవసరమైన వివరాలు లేవని, గతంలో సర్ చేపట్టినప్పుడు కూడా ఆ వివరాలు లేవని, వాటిల్లో ఓటరు పేరు, ఎపిక్ నెంబర్, బంధువు పేరు, అసెంబ్లీ నియోజకవర్గ పేరు, నెంబర్, పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్ లేవని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ మెడోరా ఎర్మోమిల్లా డీకాస్టా తెలిపారు. కీలకమైన ఐడెంటిఫికేషన్ వివరాలు లేనందు వల్లే బీఎల్ఓ అప్లికేషన్ ఆటోమేటిక్‌గా అప్‌డేట్ కాలేదన్నారు.

## వెయ్యిమందికిపైగా ఆత్మాహుతి వీరులు సిద్ధం!

### భారత్‌పై దాడులకు వీరంతా రెడీ: మసూద్ అజహర్



**న్యూఢిల్లీ, జనవరి 12:** నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజహర్‌దిగా చెబుతున్న ఓ కొత్త ఆడియో రికార్డింగ్ ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. భారత్‌పై దాడులకు వేలాది మంది ఆత్మాహుతి దళ సభ్యులు సిద్ధంగా ఉన్నారంటూ అందులో చేసిన హెచ్చరికలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆడియో క్లిప్‌లో, వెయ్యి మందికి పైగా ఆత్మాహుతి బాంబర్లు ఏ క్షణంలోనైనా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని అజహర్ చెప్పినట్టుగా ఉంది. వీళ్లు ఒకరు, ఇద్దరు, వంద కాదు.. వెయ్యి మంది కూడా కాదు. అసలు సంఖ్య చెబితే ప్రపంచ మీడియాలో రేపు పెను సంచలనం అవుతుందని అందులో హెచ్చరించాడు. తమ యోధులు ప్రాపంచిక సుఖాల కోసం కాకుండా షహాదత్ (అమరత్వం) కోసం సిద్ధంగా ఉన్నారని కూడా ఆ వాయిస్ పేర్కొంది. అయితే, ఈ ఆడియో రికార్డింగ్ ఎప్పటిది, దీని ప్రామాణికత ఎంతవరకు నిజమనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిని స్వతంత్రంగా ధృవీకరించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన మసూద్ అజహర్, పాకిస్థాన్ గడ్డపై నుంచి భారత్‌పై విషం చిమ్ముతూ అనేక ఉగ్రదాడులకు కుట్ర పన్నిన విషయం తెలిసిందే. 2001 పార్లమెంట్ దాడి, 2008 ముంబై దాడులతో సహా పలు భారీ ఉగ్రవాద ఘటనలకు ఇతడే ప్రధాన సూత్రధారి. ఆపరేషన్ సిందూర్‌లో భారత బలగాల చేతిలో భారీగా నష్టపోయిన తన సంస్థకు మళ్లీ ఊపు తేవడానికే అజహర్ ఈ బెదిరింపులకు దిగి ఉంటాడని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం ప్రచారం కోసం చేస్తున్న ఓ ఉత్తుత్తి బెదిరింపుగానే వారు అభివర్ణిస్తున్నారు.

## అమెరికా నిర్బంధంలో భారతీయ నేవీ అధికారి.. వచ్చే నెలలో పెళ్లి



**వాషింగ్టన్, జనవరి 12:** రష్యా జెండాతో వెళ్తున్న వెనిజులా 'మ్యారినెలా' నౌకతోపాటు మరో నౌకను అమెరికా సీజ్ చేసిన విషయం తెలిసిందే. మ్యారినెలా పేరుతో ఉన్న నౌక సిబ్బందిలో ముగ్గురు భారతీయులు ఉన్నట్లు రష్యా మీడియా ఇప్పటికే వెల్లడించింది. వారు హిమాచల్‌ప్రదేశ్, కేరళ గోవాకు చెందిన వారు కాగా.. హిమాచల్‌ప్రదేశ్‌లోని పాలంపూర్‌కు చెందిన రక్షిత్ చౌహాన్ మర్చంట్ నేవీ ఆఫీసర్. వచ్చే నెల ఆయన వివాహం జరగాల్సి ఉంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. చౌహాన్‌ను రష్యా సంస్థ తొలిసారి సముద్రంపై విధులకు పంపింది. అది కూడా వెనిజులాకు. ఈ నెల 7న చివరిసారి చౌహాన్‌తో మాట్లాడామని ఆయన కుటుంబం వెల్లడించింది. ఆ తర్వాత కొన్ని గంటలకే అమెరికా దళాలు నౌకను సీజ్ చేశాయి. 'మా కుమారుడు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడండి' అని రక్షిత్ తల్లి రీతాదేవి ప్రధాని మోడీని అభ్యర్థించారు. ఫిబ్రవరి 19న తన కొడుకు వివాహాన్ని నిశ్చయించామని చెప్పారు. 'రక్షిత్ 2025లో రష్యా సంస్థలో మర్చంట్ నేవీ ఆఫీసర్‌గా చేరాడు. కొన్ని రోజుల క్రితం చివరిసారి మాట్లాడినప్పుడు అంతా బాగానే ఉందన్నాడు. వెనిజులాలో అమెరికా మిలిటరీ చర్య కారణంగా వెంటనే ఆ దేశం నుంచి తిరిగి రావాలని రష్యా సంస్థ సూచించినట్లు చెప్పాడు. ఇంతలో తమ కుమారుడు ఉన్న షిప్ సీజ్ అయిందని ఈ నెల 10న మాకు తెలిసింది' అని చౌహాన్ తండ్రి వెల్లడించారు. ఈ పరిణామాలపై ఇప్పటికే విదేశాంగ శాఖ స్పందించింది. అందులో ఉన్న భారతీయుల వివరాలను నిర్ధారిస్తున్నట్లు చెప్పారు.

## సంక్షిప్తంగా..

### వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే: ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 12:** వెనిజులాకు తాత్కాలిక అధ్యక్షుడిని తానేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించుకున్నారు. తన సొంత సోషల్‌మీడియా ట్రూత్‌లో పెట్టిన పోస్టు ఇపుడు ప్రపంచ దేశాల్లో వైరల్ అవుతోంది. వికీపీడియాను పోలిన ఎడిటెడ్ ఫొటోను ఆయన పంచుకున్నారు. ఈ ఫొటోలో డొనాల్డ్ ట్రంప్ ను వెనిజులా యాక్టింగ్ ప్రెసిడెంట్ గా చూపించారు. ట్రంప్ ఫొటో కింద ఈ ఏడాది జనవరి నుంచి వెనిజులాకు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినట్లుగా ఉంది. వెనెజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా బలగాలు బలవంతంగా అరెస్ట్ చేసి ఫ్లోరిడాకు తరలించిన విషయం తెలిసిందే. దీంతో వెనెజువెలా అధ్యక్ష బాధ్యతలను తాత్కాలికంగా ఆ దేశ ఉపాధ్యక్షురాలు డెల్సి రోడ్రిగ్జ్ చేపట్టారు. ఆమె 90 రోజుల పాటు అధికారంలో ఉంటారని వెనెజువెలా రక్షణమంత్రి వెల్లడించారు.

### హిందీని బలవంతంగా రుద్దితే తరిమికొడతాం: రాజ్‌థాకరే

**ముంబయి, జనవరి 12:** హిందీ మీ భాష కాదనే విషయాన్ని ఉత్తరప్రదేశ్, బీహార్ వలసదారులు గుర్తుంచుకోవాలి. నాకు భాషపై ద్వేషం లేదు కానీ, దానిని మాపై బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం తరిమికొడతానని మహారాష్ట్ర నవ నిర్మాణసేన అధ్యక్షుడు రాజ్ థాకరే హెచ్చరించారు. ముంబై మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజ్‌థాకరే ఘాటుగా స్పందించారు. దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత థాకరే సోదరులు (రాజ్, ఉద్ధవ్ థాకరే) ఒకే వేదికపైకి వచ్చి మరాఠీ అస్తిత్వ నినాదాన్ని వినిపించారు. జనవరి 15న జరగనున్న ఎన్నికలను మరాఠీ మనుషుల ఉనికి కోసం జరుగుతున్న చివరి పోరాటంగా రాజ్ థాకరే అభివర్ణించారు. అన్ని వైపుల నుంచి జనం వచ్చి మహారాష్ట్ర ప్రయోజనాలను కొల్లగొడుతున్నారని, మన భాషను, భూమిని కాపాడుకోకపోతే జాతి కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

### అల్‌ఫలా వర్సిటీ ఆస్తులు జప్తు!

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దర్యాప్తును వేగవంతంచేసారు. అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన ఆస్తులను జప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సిద్ధమైంది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేసుతో సంబంధం ఉన్న వ్యవహారంలో అల్ ఫలా విద్యా సంస్థల ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని గత నవంబరులో ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న ఈ యూనివర్సిటీ భవనాలు అక్రమ మార్గాల్లో వచ్చిన నిధులతోనే నిర్మించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద చర్యలు తీసుకునేందుకు ఈడీ రంగం సిద్ధం చేస్తోంది.

### ఎలాన్‌మస్క్ గ్రోక్‌పై రెండుదేశాల నిషేధం



జకార్తా, జనవరి 12: ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు ఎలాన్ మస్క్ కు చెందిన ఎఐ కంపెనీ అభివృద్ధి చేసిన ప్రసిద్ధ చాట్‌బాట్ గ్రోక్ ఎఐని ఉపయోగించి నకిలీ, అశ్లీల డీప్‌ఫేక్ చిత్రాలు సృష్టిస్తున్నారనే ఆరోపణలు రావడంతో ఇండోనేషియా, మలేషియా దేశాలు దీనిని తాత్కాలికంగా నిషేధించాయి. మహిళలు, పిల్లలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి అభ్యంతరకరమైన కంటెంట్ తయారవుతోందని, ఇది డిజిటల్ ప్రపంచంలో కొత్త ముప్పుగా మారుతోందని ఆ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. భారత్ కూడా ఇటీవల ఇలాంటి అశ్లీల కంటెంట్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గ్రోక్ ఎఐని కొందరు దుర్వినియోగం చేసి, అనుమతి లేకుండా నకిలీ డీప్‌ఫేక్ చిత్రాలు, వీడియోలు తయారు చేస్తున్నారని మలేషియా కమ్యూనికేషన్స్ అండ్ మల్టీమీడియా కమిషన్ స్పష్టం చేసింది.

### బ్లింకిట్ డెలివరీ బాయ్‌గా ఎంపి రాఘవ్ చద్దా!



**న్యూఢిల్లీ, జనవరి 12:** ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి రాఘవ్‌చద్దా డెలివరీ బాయ్ అవతారమెత్తారు. బ్లింకిట్ డెలివరీఏజెంట్ డ్రెస్ ధరించి వస్తువులు డెలివరీ చేస్తున్నారు. ఇందుకు ఇందుకు సంబంధించి వీడియోని రాఘవ్ చద్దా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. బోర్డు రూమ్‌లకు దూరంగా, అట్టడుగు స్థాయిలో అంటూ వీడియోకి కాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం వీడియో వైరల్ అవుతోంది. కాగా, డెలివరీ భాగస్వాముల కష్టాలు, తక్కువ వేతనం, సామాజిక భద్రత, పని గంటలు వంటి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆయన డెలివరీ బాయ్‌గా మారినట్లు తెలుస్తోంది.

13-1Pg6exHMNWJQE.qxd:13-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1





పశువైద్యశిబిరాల ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

## 19 నుంచి ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

### రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అపారమైన పశు సంపదకు నిలయం అని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను, కరపత్రాలను సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు గోజాతులు, శ్రేష్ఠమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, అలాగే ఆశీల్ జాతి కోళ్లు మన రాష్ట్రంలో ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధన రంగం కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల కుటుంబాలు పశుసంవర్ధనపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా. దామోదర్ నాయుడు, డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డా. సాయి గోపాల్, అసిస్టెంట్ సర్జన్ డా. మురళీ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని శాసించే శక్తి యువతదే



● స్వామి వివేకానంద బోధనలు యువతకు ఆదర్శం ● లక్ష్య సాధనలో సంకల్పబలాన్ని పెంపొందించుకోవాలి ● రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద

విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: స్వామి వివేకానంద బోధనలను యువత రోల్ మోడల్‌గా తీసుకుని, తమ నైపుణ్యాలను, వ్యక్తిత్వాన్ని పెంపెందించుకోవాలని రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ యువజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యువజనోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద మాట్లాడుతూ.. వివేకానందుని బోధనలను యువత ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. నేటి యువత మెడిటేషన్‌ను అలవాటుగా చేసుకుని సంకల్ప బలాన్ని పెంపెందించుకోవాలన్నారు. జీవితంలో అతిపెద్ద సవాలు తమ మనస్సును నియంత్రించుకోవడమేనని, మనస్సు అదుపులో ఉంటేనే ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా సానుకూల ఆలోచనలు వస్తాయన్నారు. స్వామి వివేకానంద జీవితం, ఆయన చికాగో ప్రసంగం, ఆయన బోధనలు యువతకు గొప్ప స్ఫూర్తినిస్తాయన్నారు. ఆయన రచించిన పుస్తకాలను విద్యార్థులు చదవడం వల్ల మానసిక స్థైర్యం పెరుగుతుందన్నారు. ధృఢమైన సంకల్ప శక్తితో ముందుకెళితే యువతకు విజయం సాధ్యపడుతుందని స్వామి స్థితి కంఠానంద తెలియజేశారు. యువజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎస్వీడీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందన్నారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో రాష్ట్రానికి చెందిన 80 మంది పాల్గొనడం శుభ పరిణామమన్నారు. కృష్ణా జిల్లా స్టెప్, కృషి సీఈవో యూ. శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శనీయమని, ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ యువజనోత్సవాల్లో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అనంతరం వ్యాస రచన, క్విజ్, డిబేట్ తదితర పోటీల్లో గెలుపొందిన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ లు అందించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్ మెంట్ అధికారి శ్రీనివాసరావు, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే. రమేష్, జిల్లా విద్యా శాఖ అధికారి మధుభూషణ్, సామాజికవేత్త గోళ్ల నారాయణరావు, చెస్ ఛాంపియన్ ప్రియాంక, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ధ్యేయం

### ప్రజాదర్బార్‌లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, జనవరి 12 ప్రభాతవార్త: రాబోయే 3, సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గం రూపురేఖలు మార్చి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 3 సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టి రాయచోటి నియోజకవర్గం రూపురేఖలు మార్చడం జరుగుతుందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు రెండు సంవత్సరాల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. రాయచోటి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతోందని ఇందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు మంత్రి ఫోన్ చేసి అక్కడికక్కడే బాధితుల సమస్యలు పరిష్కరించారు. దీంతో అర్జీదారులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీగిరిలో ప్రారంభమైన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు



శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 12 ప్రభాతవార్త: శ్రీశైలక్షే త్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పుర స్కరించుకుని పంచాహ్నిక దీక్షతో నిర్వహించపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలు విద్యుత్ కాంతులతో వెలుగులు విర జిమ్ముతున్నాయి. ఏడు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 18వ తేదితో ముగియనున్నాయి. లోక కల్యాణం కోసం నిర్వహించబడుతున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామి వారికి విశేష ˘ర్చనలు, మహాశక్తిస్వరూపిణి అయిన శ్రీభ్రమరాంబా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, నవగ్రహ మండపారాధనలు, కలశార్చనలు, జపాలు, పారాయణలు నిర్వహించబడుతున్నాయి. ఆగమ శాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు భరద్వాజశర్మ, రమణ, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు. తదుపరి శివసంకల్పం, గణపతిపూజ, చండీశ్వరపూజ, కంకణపూజ-కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండదీప స్థాపన, సాయంకాలం అంకురార్పణ, ధ్వజారోహన కార్యక్రమాలు నిర్వహించారు.





## అమరావతిలో స్వదేశీ సంకల్ప పరుగు

విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని జాతీయ యువ దినోత్సవం రోజున స్వదేశీ సంకల్ప దౌడ్ కార్యక్రమాన్ని స్థానిక శ్రీ సరస్వతీ శిశువిద్యా మందిర్ చిన్నారులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలిపేందుకు, దేశ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ స్వదేశీ భావనతో ఉండాలని అన్నారు. పాఠశాల అధ్యక్షులు శనగవరపు రామమోహన్ శర్మ మాట్లాడుతూ వివేకానంద సూక్తులు యువతరానికి మంచి మేలుకొలుపు అని అన్నారు. సమితి అధ్యక్షులు పులిపాటి వెంకట పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో వారణాసి వెంకటేశ్వర శర్మ, కౌశిక ప్రసాద్, శంకరమంచి శ్రీనివాస్, కాకాని జనార్ధన రావు, కోలా మల్లికార్జున రావు, గాజుల నరేంద్ర, చెన్న నరసింహారావు, బాదినేని రామకృష్ణ, వెంపటి వెంకట్రావు, పూదోట విజయకుమార్, కోలా రమణ, కోలా వెంకన్న, సోలస రవి, ఆలయ ప్రధాన అర్చకులు కైతేపల్లి సుధీర్ శర్మ, యోగా గురువు గిరిస్వామి, ధాన్యకటక జూనియర్ కాలేజ్ డైరెక్టర్ నిమ్మల అప్పారావు, జనసేన నాయకులు రాయి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు, ఆచార్యులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యువతరం సేవా సమితి సేవలు అనిర్వచనీయం

శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువకులు కొందరు కలసి యువతరం సేవా సమితి అందిస్తున్న సేవలు అనిర్వచనీయం అని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. బాధల్లో ఉన్నవారికి మేమున్నామని సహాయం అందిస్తున్న సేవా సమితి యువకుల జీవితాలు ధన్యమన్నారు. సోమవారం వివేకానంద జయంతి సందర్భంగా యువకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వందలాది మంది పాల్గొని రక్తాన్ని ఇవ్వటం వారి సేవా నిరతికి నిదర్శనం అన్నారు. శ్రీస్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతరం సేవాసమితి శ్రీకాళహస్తి వారి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో దాదాపు 80 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని యువతరం సేవా సమితి చే ఏర్పాటు చేయడం ద్వారా ఎన్టీఆర్ ట్రస్ట్, రుయా వారు సర్టిఫికెట్లను అందించారు. అక్కడికి వచ్చిన వారందరికీ అవగాహన కోసం ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌లో నీరు తాగకుండా కలిగే నష్టాలను గురించి వివరిస్తూ స్టీల్ బాటిల్స్ ను యువతరం సేవా సమితి వారిచే పంపిణీ చేశారు.

## కోనలో నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ



రాపూరు, (నెల్లూరు), జనవరి 12, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి సోమవారం స్వర్ణ గరుడోత్సవ సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికిశాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై శ్రీవారిని వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మధ్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన, వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షణలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, పెంచలస్వామి ఇతర సిబ్బంది పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్‌కు ప్రత్యేక వాహనం



నెల్లూరు కలెక్టరేట్, జనవరి 12, ప్రభాతవార్త: నెల్లూరు జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం, న్యాయ సహాయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతుల మీదగా సఖి వన్ స్టాప్ సెంటర్‌కు కేటాయించిన ప్రత్యేక వాహనాన్ని ఈరోజు ఘనంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జెండా ఊపి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎదుర్కొనే హింస, వేధింపులు, వివక్ష వంటి సమస్యలకు తక్షణ సేవలు అందించడంలో సఖి వన్ స్టాప్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ వాహనం ద్వారా బాధితులకు తక్షణ చేరువ, కౌన్సిలింగ్, వైద్య, పోలీస్, న్యాయ సహాయం వంటి సేవలను వేగవంతంగా అందించవచ్చని తెలిపారు. ఈ వాహనం జిల్లాలోని గ్రామీణ, దూర ప్రాంతాలకు కూడా సులభంగా చేరుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని సమయానికి అందించడంలో ఉపయోగపడుతుందన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఈ విధమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఐసిడిఎస్ పీడీ హేన సూజన్, ఓఎస్సి నోడల్ ఆఫీసర్ వి.బి.అనురాధ సఖి సెంటర్ అడ్మిన్ షేక్. షహనాజ్ సఖి సిబ్బంది, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఖాదీ మహోత్సవంలో రికార్డు సేల్స్

● దాదాపు రూ.2.20 కోట్లపైగా అమ్మకాలు

విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: చేనేత కళాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో గత పది రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహించిన ఖాదీ మహోత్సవం ప్రదర్శన నేటితో విజయవంతంగా ముగిసిందని, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర సంచాలకులు డా. ఎస్. గ్రీప్, సహాయ సంచాలకులు ఆర్.ఎల్.ఎన్. మూర్తి తెలిపారు. ప్రదర్శనకు నగర ప్రజల నుండి అనూహ్య స్పందన లభించడమే కాకుండా, విక్రయాల్లో సరికొత్త రికార్డులు నమోదయ్యాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఖాదీ విక్రేతలు, చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను ప్రదర్శనల ద్వారా దాదాపు రూ.2 కోట్ల 20 లక్షలకు పైగా అమ్మకాలు జరిగాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అమ్మకాలు గణనీయంగా పెరిగి, రికార్డు స్థాయి టర్నోవర్‌ను సాధించినట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ముగిసినప్పటికీ, ఖాదీ ఉత్పత్తుల పట్ల ప్రజల్లో పెరిగిన ఈ ఆసక్తి భవిష్యత్తులో మన నేతన్నలకు మరింత ఉపాధిని కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముగింపు కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కే. ప్రియాంక, పరిశ్రమల శాఖ జిల్లా మనేజర్ ఎం. మధు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిగ్రామానికి మంచినీరు లక్ష్యం

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట, తొట్టంబేడు మండలాల్లోని ప్రతి గ్రామంలో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలులో ఆర్ఓ ప్లాంట్‌ను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఆ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రైవేటు కంపెనీలను భాగస్వాముల్ని చేస్తూ ప్రతి గ్రామంలో ఆర్ఓ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ కమిటి చైర్మన్ చెంచయ్య నాయుడు, జడ్‌పిటిసి వెంటక సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయాదవ్, బత్తిరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుడు దండి రాఘవయ్య, గ్రామస్తులు నరసయ్య, కృష్ణం నాయుడు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు పోవాలి



బుచ్చి (నెల్లూరు), జనవరి 12 ప్రభాతవార్త: స్వామి వివేకానందలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని యువత సన్మార్గంలో నడవాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ ఎన్ఆర్ హైస్కూల్‌లో "సే నోటు గాంజ" నినాదంతో తలపెట్టి 3కె రన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆమె యువతకు దిశా నిర్దేశం చేశారు. స్నేహితులు ఎవ్వరైనా దారి తప్పి వుంటే వారిని సన్మార్గంలోకి నడిపించాల్సిన భాధ్యత యువతపైన ఉందని అన్నారు. నెల్లూరు జిల్లాలో పోలీసులు అసాంఘిక శక్తుల పాలిట సింహ స్వప్నంగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. 3కె రన్ ఏర్పాటు చేసిన వారిని ఆమె అభినందించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు పిల్లలపైన పెట్టుకున్న ఆశలు అడియాశలు చేయకూడదని ఆమె హితవు పలికారు.
ఈ సందర్భంగా ఆమె పచ్చ జెండా ఊపి 3కె రన్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఎం.వి శేషయ్య, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, నగర్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, మోర్ల మురళీ, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, రాష్ట్ర చేనేత సంఘం డైరక్టర్ తాళ్ళ నరసింహా స్వామి, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, మహిళా అద్యక్షురాలు షేక్.ఫర్వీనా, కౌన్సిలర్ కోటంరెడ్డి లలితారెడ్డి, కిషోర్, చేనేత సంఘం నాయకులు కె.వి శేషయ్య, కౌన్సిలర్ నాగరాజు, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి, దర్శి బాలు, కౌన్సిలర్ రాచూరు సత్యం, పెద్దఎత్తున యువకులు పాల్గొన్నారు. విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.

## పేదల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ బోర్డు 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: పేద, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డా.డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్రంలోని బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా ముస్తాబు కార్యక్రమం ద్వారా హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా అన్ని హాస్టల్స్‌లో వసతుల మెరుగుకు కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్య క్రమంలో సామాజిక బోర్డు చైర్మన్, పాత్రికే యుడు పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈతల పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్స్ విజయదుందుభి



జగ్గయ్యపేట, జనవరి 12 ప్రభాతవార్త: సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఈతల పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మర్ స విజయ దుందుభితో పతకాలు సాధించారు. కొత్తపేట నియోజక వర్గం ఆత్రేయపురం కెనాల్ వద్ద పలు విభాగాల్లో జరిగిన పోటీల్లో 10 నుండి 60 సంవత్సరాల వయసు వరకు పురుషులకు 10 రకాలు, మహిళలకు 5 రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు ప్రోత్సాహకంతో పాటు ట్రోఫీలను బహూకరించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పోటీలను ప్రారంభించారు. కోచ్ పి.పాండురంగారావు సోమవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం 1 కిలోమీటర్ పోటీలో కస్తాల ఏసుమని ప్రథమ స్థానంతో రూ.5 వేల నగదు బహుమతి సాధించారు. అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు జంపాన శారద ద్వితీయ బహుమతిగా రూ.3 వేల నగదు, పొట్టాబత్తిన లక్ష్మి తృతీయ బహుమతిగా రూ.2 నగదు బహుమతిని, పురుషుల విభాగంలో సీనియర్ సిటిజన్ గంజి మోహన్‌బాబు ద్వితీయ బహుమతిగా రూ.3 వేల నగదు పారితోషికాలను సాధించారు. 100 మీటర్ల విభాగంలో ఇండ్ల వెంకటరమణమ్మ ద్వితీయ బహుమతిగా రూ.3 వేల నగదు, పి రమాదేవి రూ.2 వేల నగదు, 100+4 రిలే విభాగంలో వయసుల వారీగా నిర్వహించిన పోటీల్లో పి పాండురంగారావు ద్వితీయ బహుమతిగా రూ.2 వేల నగదు, అడ్డగొట్టం రమేష్‌బాబు ద్వితీయ బహుమతిగా రూ.2 వేల నగదు సొంతం చేసుకున్నారు. కోచ్ దంపతులు పాండురంగారావు-లక్ష్మి, టీమ్ మేనేజర్ అన్నంవీడి కళ్యాణ్ పోటీలకు సారధ్యం వహించారు. విజేతలను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డ్రీమర్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ సామినేని దీపక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, పి రమాదేవి, కుర్ర శ్రీనివాస్, కూరపాటి సరితాదేవి, ఏనుగుల సీతరావమ్మ, తుమ్మడపు నాగమణి, నీహారిక, యువ కోచ్ సందీప్, స్విమ్మర్స్ గంధం రాంబాబు, తుమ్మడపు నారాయణ, కో-కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్ స వ్యవస్థాపక అధ్యక్షులు మోటపోతుల కిషోర్‌బాబు, అధ్యక్షులు కె కరుణాకర్, పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్, చెరుకూరి రమేష్, గోగుశెట్టి మహేష్, పిన్నెల్లి పాండురంగారావు, సీనియర్ స్విమ్మర్ కొల్లి మార్షల్‌స్టాలిన్, ఫైర్ అధికారి కూచిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పర్చా లక్ష్మణరావు తదితర పలువురు ప్రముఖులు అభినందించారు.


# విశాఖ నూతన జేసీగా గొబ్బిళ్ల విద్యాధరి


గొబ్బిళ్ల విద్యాధరి

- గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా మయూర్ అశోక్
- ఒంగోలు జేసీగా కల్పనా కుమారి
- అనకాపల్లి జేసీగా మళ్లవరపు సూర్యతేజ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:**
విశాఖ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా గొబ్బిళ్ల విద్యాధరి (2021వ బ్యాచ్)ని నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఆమె చిత్తూరు జిల్లా జేసీగా కొనసాగుతున్నారు. విశాఖ జేసీ గా వున్న కె. మయూర్ అశోక్ ను గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా నియమించింది. అదే విధంగా జీసీసీ ఎండీగా ఉన్న కల్పనా కుమారిని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమించారు. ఆమె స్థానంలో డిప్యూటీ సెక్రటరీగా ఉన్న శోభికా ఎస్ఎస్‌ను నియమించారు. ఏపీ టెక్నాలజీస్ ఎండీగా ఉన్న మళ్లవరపు సూర్యతేజను అనకాపల్లి జాయింట్ కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


మళ్ళవరపు సూర్యతేజ


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త


## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



నగరంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో శ్రీ స్వామి వివేకానంద 163వ జన్మదినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రముఖ పారిశ్రామిక వేత్త, నాయకులు, దాత ఎం.ఎస్.ఎన్. రాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి వివేకానందుని చిత్రపటమును పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువజన దినోత్సవం సందర్భంగా చికాగో లో స్వామి వివేకానంద చేసిన ఉపన్యాసాన్ని ఒక విద్యార్థి ఉపన్యసించాడు. కొందరు విద్యార్థులు స్వామి వివేకానందుని వేషాధారణలో అందరిని అలరించారు. విద్యార్థులచే చిత్రించబడిన స్వామి వివేకానందుని చిత్రపటమును ఎం.ఎస్.ఎన్. రాజు ఆవిష్కరించారు. మిగతా 8..లో

## తెదేపా కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

- తెలుగువారి సంస్కృతి...సంప్రదాయం గొప్పది
- ఏపీ టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**



గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వేడుకలను ప్రారంభించారు. డోలు, సన్నాయి, గంగిరెద్దుల సందడి, భోగి మంటలు, రంగవల్లులు,పెద్దలు చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కూచిపూడి, భరతనాట్యం, ధింసా, లంబాడీ నృత్యాలు అలరించాయి. మిగతా 8..లో

## గాలి పటాల ఎగరవేతలో జాగ్రత్తలు పాటించండి : ఏపీఈపీడీసీఎల్ విజ్ఞప్తి

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త**

సంక్రాంతి, కనుమ పండుగ నేపథ్యంలో ప్రజలు గాలి పటాలు ఎగరవేసేటప్పుడు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్టణం సర్కిల్ ఎస్ఈ జి.శ్యాంబాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు గాలి పటాలు ఎగరవేసేటప్పుడు కరెంటు తీగల, విద్యుత్ స్తంబాలు లేని చోట మాత్రమే గాలి పటాలను ఎగరవేయవలెనని ఎస్ఈ జి.శ్యాంబాబు వివరించారు. కరెంటు తీగలపై, విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్ ఫార్మర్లపై తెగి వేలాడుతున్న గాలి పటాలను తాకరాదన్నారు. గాలి పటాలను ఎగరవేసేటప్పుడు ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగినచో వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912 తెలియచేసి, విద్యుత్ సంస్థ ప్రామాణిక నిబంధనల ప్రకారం తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. చిన్న పిల్లలు గాలి పటాలు ఎగరవేసేటప్పుడు పెద్ద వాళ్ళ పర్యవేక్షణలో కరెంటు తీగల, విద్యుత్ స్తంబాలు లేనీ చోట మాత్రమే గాలి పటాలను ఎగరవేయవలెనని ఆయన వివరించారు. విద్యుత్ కి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించాలని, ఇతర ప్రయివేటు వ్యక్తులను సంప్రదించరాదన్నారు. ఫ్లెక్సీలు అమర్చేటప్పుడు దగ్గరలో ఎటువంటి విద్యుత్ వైర్లు/లైన్లు లేని ప్రదేశంలో అమర్చుకోవాలని. ఫ్లెక్సీలు తీసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇళ్ళ డాబాపైన గాలి పటాలు ఎగరవేసేటప్పుడు, సమీపాన విద్యుత్ లైన్లు గమనించి ఎగరవేయాలని ఆయన తెలియజేసారు.

## గీతంలో యువ సంక్రాంతి

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త**



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సంక్రాంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఎప్పుడూ జీన్స్ ఫ్యాంట్ వంటి ఆధునిక వస్త్ర ధారణతో కేంపస్‌లో తిరుగాడే విద్యార్థులు తెలుగు దనం ఉట్టి పడేలా సంప్రదాయ దుస్తులు ధరించి విశ్వవిద్యాలయ ఆవరణంలో సందడి చేశారు. గీతం ప్రాంగణంలోని రహదారులపై రంగ వల్లులను తీర్చి దిద్దుతూ సంక్రాంతి శోభను తీసుకువచ్చారు. విద్యార్థుల ఆనందోత్సహాల మధ్య గీతంలో యువ ^సంక్రాంత్తి శోభ సంతరించుకుంది. మిగతా 8..లో

## వైభవంగా ముగిసిన శ్రీ నృసింహ చందన దీక్షలు

**గోపాలపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:**



కలియుగ వైకుంఠమైన సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో గత 41 రోజులుగా (మండల దీక్ష), 32 రోజులుగా అత్యంత నిష్ఠతో సాగిన శ్రీ నృసింహ చందన దీక్షల విరమణ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. "నరసింహ.. నరసింహ.." అన్న నామస్మరణతో సింహగిరి మార్మోగింది. ఉదయం నుంచే వేలాదిగా తరలివచ్చిన దీక్షాపరులు, సంప్రదాయబద్ధంగా సింహగిరికి చేరుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు, వైదిక బృందం ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా ఇరుముడి సమర్పణ, మాల విరమణ కార్యక్రమాలు జరిగాయి. స్వామివారి అనుగ్రహం పొందిన భక్తులు పరవశించిపోయారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, దీక్ష విరమణకు వచ్చిన స్వాములకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. దీక్ష విరమించిన మిగతా 8..లో

# మహా విశాఖకు సంక్రాంతి శోభ

- కిక్కిరిసిన వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్.ఫుట్ పాత్ వస్త్ర దుకాణాలు, కొనుగోలుదారుల తాకిడి..రహదారులపై ట్రాఫిక్ రద్దీ

**ప్రభాతవార్త..విశాఖపట్నం**

మహా విశాఖకు సంక్రాంతి పండగ శోభ వచ్చేసింది. ప్రధాన జంక్షన్లలో ఎటుచూసినా పండగ సందడి కనిపిస్తుంది. వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్, అలంకరణ వస్తు దుకాణాలు కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ ఇలా నాలుగు రోజులపాటు తెలుగు వారు వరుస పండుగలు చేసుకుంటారు. సంక్రాంతి పండుగకు నెల



రోజుల ముందునుంచే తెలుగు వాకిళ్లలో సందడి మొదలైంది. గత నెల రోజుల నుంచే పెద్ద పెద్ద దుకాణాలు మొదలు ఫుట్పాత్ దుకాణాల వరకూ అన్నింటా పండుగ సందడి కనిపిస్తోంది. రద్దీగా రహదారులు..దుకాణాలకు వచ్చే వారి వాహనాలతో రహదారులు సైతం రద్దీగా కనిపిస్తున్నాయి. దుకాణాలు, రోడ్లు అన్ని ఎక్కడా ఖాళీ లేకుండా కొనుగోలుదారులతో నిండిపోయాయి. జగదాంబ జంక్షన్, డాబాగార్డెన్స్, పోలీస్ బ్యారెక్స్, గోపాలపట్నం, గాజువాక ప్రధాన ప్రాంతాలు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ ఏ వేళలో చూసినా, ఎక్కడ చూసినా ఇదే వరిస్థితి. పెద్ద పండుగ సంక్రాంతి నేపథ్యం లో స్థానికులు మాత్రమే కాకుండా చుట్టూ పక్కలున్న గ్రామాల నుంచి తరలిరావడంతో విశాఖ రోడ్లన్నీ రద్దీ గా మారిపోయాయి. సంక్రాంతి హడావుడి అంతా విశాఖలోనే..! ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, శ్రీకాకుళం నుంచి కూడా కొత్త బట్టల కొనుగోళ్లకు విశాఖకు తరలివస్తున్నారు. దీంతో.. సంక్రాంతి హడావిడి అంతా విశాఖలోనే కనిపిస్తుంది.



## రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్‌లో వచ్చే
# వినతులకు సకాలంలో పరిష్కారం

- అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్ వేదికల్లో ప్రజల నుంచి వచ్చే వినతలకు సకాలంలో, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సోమవారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో వేర్వేరుగా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్, సాధారణ పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్‌కు వచ్చే వినతులను ప్రత్యేక చర్యలతో వేగంగా పరిష్కరించాలని, ఏ వారం వచ్చే వినతులను ఆ



వారంలోనే పరిష్కరించడం ఉత్తమమని అధికారులకు సూచించారు. లేనిపక్షంలో వినతులు గంపగుత్తగా పేరుకుపోయే అవకాశం ఉందన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో వచ్చే పిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపకపోవడం విచారకరమని అసంతృప్తి వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్, జీవీఎంసీ గృహ నిర్మాణ విభాగాలకు సంబంధించిన వినతులపై సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వకుండా తూతు మంత్రంగా చర్యలు తీసుకున్న మిగతా 8..లో

## 20 నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

- ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:**



202627 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల(టారిఫ్) పై ప్రజాభిప్రాయ సేకరణ ఈనెల 20వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) బృందం బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ చైర్మన్ పి.వి.ఆర్.రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని తిరుపతి, విజయవాడ, కర్నూలు లో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక(ఎఆర్ఆర్)పై జనవరి 20న తిరుపతిలో 11 గంటల నుంచి 1.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, 22, 23 వ తేదీల్లో విజయవాడ, 27 వ తేదీన కర్నూలు లో రోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీఈఆర్సీ ప్రతి రోజు మూడు విద్యుత్ పంపిణీ సంస్థల టారిఫ్ ఫైలింగ్ కు సంబంధించిన అభిప్రాయాలను స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిప్రాయాలు చెప్పదలుచుకున్నవారు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం(ఎస్ఈ ఆఫీస్) లేదా డివిజన్ కార్యాలయం(ఈఈ ఆఫీస్) నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ అభిప్రాయాలను తెలియచేసేందుకు ముందుగానే పేర్లు నమోదు చేసుకున్నవారి అభిప్రాయాలు తెలిపిన తరువాత, పేర్లు నమోదు చేసుకోనివారు కూడా విద్యుత్ నియంత్రణ మండలి వారి అనుమతితో అభిప్రాయాలు తెలియచేయ వచ్చున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

## పేటకు సంక్రాంతి కానుక.. మత్స్యకారులకు తీపి కబురు

- హోం మంత్రి అనిత చొరవతో రెండు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు!
- నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించిన ప్రభుత్వం

**నక్కపల్లి /పాయకరావుపేట/ ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. నక్కపల్లి మండలం రాజయ్యపేట, దొండ వాక గ్రామాల్లోకి ఫిష్ లాండింగ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. రాజయ్యపేట రూ. 17.9 కోట్లు, దొండవాక రూ..16.58 కోట్ల అంచాలతో ఫిష్ లాండింగ్ సెంటర్ ల నిర్మాణానికి ఏపీ మారిటైమ్ బోర్డు టెండర్లను పిలిచింది.ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల మంజూరుకు హోం మంత్రి అనిత చూపించిన చొరవతో మత్స్యకారుల జీవి తాలు మారబోతున్నాయి. ఈ రెండు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే గంగపుత్రులకు పుష్కలమైన ఉపాధి ఇక్కడే దొరుకుతుందని అంతటా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 2026-27 గ్రేటర్ వార్షికబడ్జెట్‌కు ఆమోదం

- జీవీఎంసీ స్థాయీ సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:**

జీవీఎంసీ 202526 సంవత్సరంనకు సవరించిన బడ్జెట్ అంచనాలు, 202627 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలపై స్థాయీ సంఘం సభ్యులందరూ కూలంకషంగా చర్చించి ఆమోదించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ 202627 సంవత్సరం యొక్క వార్షిక బడ్జెట్ పై స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహా విశాఖపట్నం



నగరపాలక సంస్థ బడ్జెట్ అంచనాలు 202627 సంవత్సరమునకు సంబంధించి జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యులు చర్చించి ఆమోదించారని తెలిపారు. వార్షిక బడ్జెట్ అంచనాలకు సంబంధించి ప్రారంభ నిల్వ రూ.36596.57 లక్షలు, అన్ని పద్దుల క్రింద జమలు రూ.381441.00 లక్షలు, ప్రారంభ నిల్వతో కలిపి మొత్తం జమలు రూ.418037.57 లక్షలు, అన్ని పద్దుల క్రింద ఖర్చులు రూ.404712.00 లక్షలు, ముగింపు నిల్వ రూ.13325.57 లక్షలని చైర్ పర్సన్ తెలిపారు. 2026 27కు సంబంధించి అన్ని విభాగాల పద్దుల వివరములతో సమగ్ర అంచనా బడ్జెట్ ను జీవీఎంసీ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి స్థాయి సంఘానికి వివరించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులు, అదనపు కమీషనర్లు పీఎం సత్యవేణి, డి.వి. రమణ మూర్తి, ఎస్.ఎస్.వర్మ, పి.నల్లనయ్య, చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, డి.సి.ఆర్. ఎస్.శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు,ఎకౌంట్స్ ఆఫీసర్ వి. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



8..లో

## దిగ్విజయంగా సాగుతున్న ఎమ్మెల్యే సుందరపు ఐర్లాండ్,డబ్లిన్ పర్యటన

- యలమంచిలి లో పెట్టుబడులకు ప్రవాస భారతీయుల సంసిద్ధం
- ఆటిజంపై అక్కడి వైద్యులతో మరింత లోతుగా అధ్యాయనం

తరువాయిలు

## దిగ్విజయంగా సాగుతున్న ఎమ్మెల్యే సుందరపు ఐర్లాండ్,డబ్లిన్ పర్యటన

**అనకాపల్లి, జనవరి 12, ప్రభాతవార్త**



తన కుమార్తె కాన్వికేషన్ పంక్షన్ కోసం లండన్ వెల్లి న యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తన నియోజకవర్గ అబివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని సైతం మరువలేదు. రెండవ రోజుగా సోమవారం ఐర్లాండ్,డబ్లిన్ నగరాలలో సాగించిన పర్యటనలో మంచి సత్పలితాలు సాధించారు. అక్కడి ప్రవాస బారతీయులతో పారిశ్రామిక దిశగా పరుగులు తీస్తున్న యలమంచిలి నియోజక వర్గంలో చెత్తతో సంపద తయారీకి అనువైన పరిశ్రమ ఏర్పాటుకు అక్కడి పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారు. పర్నిచర్ తయారీ తో పాటు సాఫ్ట్ వేర్ కంపెనీల ఏర్పాటు కు అనువైన అనుమతులు ఇప్పిస్తామని ఎమ్మెల్యే సుందరపు హామీ ఇవ్వడంతో పెట్టుబడులకు పారిశ్రామిక వేత్తలు సుముఖత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆటిజం పై మరింత లోతైన అవగాహన పొందే లక్ష్యం లో భాగంగా లండన్ వైద్యనిపుణులు విజయ్ కుంద్యాల, పరిపిత్యోలతో ఎమ్మెల్యే చర్చించారు. ఆటిజం దీనిని శాస్త్రీయంగా మెదడు అబివృద్ధికి సంబందించిన ఒక స్తితి ఈ అంశంపై ఎమ్మెల్యే సుందరపు అసెంబ్లీలో ప్రస్తావించగా.. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ కేంద్రాలు మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అవగాహనను ఐర్లాండ్ వైద్యనిపుణులు నుండి తెలుసుకున్నానని ఎమ్మెల్యే విజయకుమార్ ఖిప్రభాతవార్తఖికు తెలిపారు. అక్కడి జనసేన నేతలతో పాటు తెలుగుదేశం, బిజేపి నేతలు తో సమావేశమై ఆంద్ర ప్రదేశ్ లో సి ఎం చంద్రబాబు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ సారద్యంలో సాగిస్తున్న సత్పలితాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇక్కడ ఉన్న అన్ని పార్టీల అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సుందరపు విజయకుమార్ ఆహ్వానించి సన్మానించారు.

## శ్రీ ప్రకాష్ విద్యానితకేతన్‌లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు




ఎం.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ వివేకానందుని వ్యక్తిత్వాన్ని, అతని స్వయంకృషిని, ఆపరమైన మేథాశక్తిని కొనియాడారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా మారడమే కాదు చదువులోనూ, ప్రవర్తన లోనూ, క్రీడల లోనూ, ఆధ్యాత్మికతలోనూ కూడా దృష్టిని సారించాలని కోరారు. ఆత్మవిశ్వాసం, నైతిక విలువలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్, మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి పెంపొందించాలని ఆకాంక్షించి యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

## గాజువాక తెదేపా కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు



ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలన్నారు. రైతులకు ఈ సంక్రాంతి సిరులు కురిపించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, కార్పొరేటర్లు, జనసేన నాయకులు, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతంలో యువ సంక్రాంతి

రంగోలీ, సంప్రదాయ వేషధారణ, గాలిపటాలను ఎగరవేయడంతో పాటు వివిధ పోటీలను నిర్వహించడంతో సంక్రాంతి సంబరాలలో యువత ఉత్సాహన్ని నింపారు. బోధన, బోధనేతర సబ్బంది సహితం విద్యార్థులతో కలసి సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. గీతంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు తెలుగు వారి సంప్రదాయాలను తెలియజెప్పడానికి ఈ వేడుకలు ఉపయోగపడతాయని గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ నృసింహ చందన దీక్షలు



భక్తులకు శ్రీ స్వామివారిని అంతరాలయం దర్శించుకునే అద్భుత అవకాశం కల్పించారు. భక్తుల సౌకర్యార్థం కొండ దిగువ నుండి పైకి మరియు దర్శనానంతరం పై నుండి కిందకు చేరుకునేందుకు ఉచిత బస్సు సౌకర్యాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తుల ఆకలి తీర్చేందుకు నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాద వితరణను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కె.తిరుమలేశ్వరరావు, వాద్రేవు రమణమూర్తి పర్యవేక్షణ అధికారులు, కె. వెంకటేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడంలోనూ, వారికి సేవలు అందించడంలోనూ సిబ్బంది నిరంతరం శ్రమించారు. ప్రశాంత వాతావరణంలో దీక్షా విరమణ జరగడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## వినతులకు సకాలంలో పరిష్కారం

జెడ్సీ, డీసీపీ, ఏసీపీ, డీఈ, ఏఎస్ఓ స్థాయి 10 మంది అధికారులకు మెమోలు జారీ చేయాలని, 48 గంటల్లోగా వివరణతో కూడిన నివేదికలు సమర్పించాలంటూ పీజీఆర్ఎస్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఇటీవల కాలంలో వచ్చిన వినతులతో పాటు, గత ఏడాది కాలంలో వచ్చిన వినతుల నివేదికలను జిల్లా కలెక్టర్ విశ్లేషించారు. అధికారులు ఇచ్చిన ఎండార్స్మెంట్, ప్రీఆడిట్ విధానం, ప్రజల సంతృప్తి స్థాయి తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. కలెక్టరేట్ వీసీ హాలులో రెవెన్యూ క్లినిక్ నిర్వహించగా, మీటింగ్ హాలులో సాధారణ పీజీఆర్ఎస్ కొనసాగింది. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 250 వినతులు సమర్పించగా అందులో రెవెన్యూ విభాగానికి చెందినవి 86, జీవీఎంసీ 80, పోలీస్ శాఖవి 09, ఇతర శాఖలకు సంబంధించి 75 ఉన్నాయి. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్‌తో పాటు జీవీఎంసీ ఏడీసీ సత్యవేణి, డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, తహశీల్దార్లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

## 58వ వార్డు అధ్యక్షులు...కార్పొరేటర్‌కు పరామర్శ

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**




మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వ యకర్త మళ్ళ విజయ ప్రసాద్ 58వ వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ, కార్పొరేటర్ లావణ్యలను సోమవారం పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, వార్డు పార్టీ పరిశీలకులు పిల్లా అనంత్, బోగవల్ల నాగభూషణం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో దిట్ట.. నేరస్తులకు నిద్రలేని రాత్రులు

### మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రత్యేక గుర్తింపు
### ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖపట్నం నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీస్ అధికారుల్లో మహారాణిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్ పేరు ప్రత్యేకంగా వినిపిస్తోంది. హాట్ ఆఫ్ ది సిటీగా పేరుగాంచిన మహారాణిపేట సర్కిల్‌లో నేరాలను అదుపులోకి తెచ్చే క్రమంలో ఆయన చూపుతున్న కఠినత్వం, వేగం, వృత్తిపరమైన నైపుణ్యం పోలీస్ శాఖతో పాటు ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. కీలకమైన సర్కిల్ – పెరిగిన బాధ్యత మహారాణిపేట పరిధి అంటే వ్యాపార కేంద్రాలు, సినిమా థియేటర్లు, రద్దీ రహదారులు, జగదాంబ జంక్షన్ వంటి అత్యంత సున్నిత ప్రాంతాలు. ఇలాంటి ప్రాంతంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన సీఐ దివాకర్ యాదవ్, నేరాలకు ముందస్తు అడ్డుకట్ట అనే లక్ష్యంతో కార్యాచరణ చేపట్టారు. వరుసగా చేదించిన కేసులు గత కొంతకాలంగా మహారాణిపేట పరిధిలో చోటుచేసుకున్న కేసులు,పలు అంశాలపై సీఐ దివాకర్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి కేసులోనూ త్వరిత దర్యాప్తు, సీసీ కెమెరాల సమర్థ వినియోగం, సాంకేతిక ఆధారాల సేకరణ ద్వారా నిందితులను గుర్తించి నేరస్తులను అరెస్టు చేయడంలోనూ అలాగే బాధితులకు న్యాయం జరిగేలా చూడడంలోను ఆయన సిబ్బందితో కలిసి ముందున్నారు. ప్రత్యేకంగా రౌడీ షీటర్లపై నిఘా పెంచడంతో పాటు, పాత నేరస్తులను గుర్తించి వారి కదలికలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఫలితంగా మహారాణిపేట పరిధిలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు పోలీస్ రికార్డులు చెబుతున్నాయి. జగదాంబ జంక్షన్‌లో మహిళపై దాడి వెనుక వాస్తవాల చేదింపు– కీలక మలుపు ఓ మహిళపై జరిగిన దాడి వెనుక వాస్తవాలను ఛేదించి, నిందితుణ్ని అదుపులోకి తీసుకున్న సిఐ దివాకర్ యాదవ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రెండు రోజుల క్రితం విశాఖలో విజయదుర్గ అనే మహిళను జగదాంబ సెంటర్‌లో ఓ వ్యక్తి దాడి చేసి, దుర్భాషలాడినట్టు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణమే స్పందించిన సిఐ దివాకర్ .. ఈ ఘటనకు కారణమైన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే అతని మానసిక పరిస్థితి బాగోలేదని ప్రాథమిక విచారణలో తేలింది. సంఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి, వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం, నిందితుడి గుర్తింపు వివరాలు తెలియకపోయినా, కేసును ఛేదించడంపై బాధిత మహిళ సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించారని చెప్పారు. సదరు మహిళ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఆ వ్యక్తి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని నిర్ధారించుకున్నారు. అతన్ని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని కోరారు. అలాగే నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని బాధితురాలు విజ్ఞప్తి చేశారు. విశాఖలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయనేందుకు ఇది నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసుల పనితీరును ప్రశంసించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా దివాకర్ యాదవ్ వంటి అధికారులు చూపుతున్న అంకితభావం పోలీస్ శాఖకు గర్వకారణమని సీఎం అభినందించినట్లు సమాచారం. ప్రజల మధ్య పోలీస్ – ఇదే ఆయన బలం సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రజలతో నేరుగా మమేకమవడం ప్రధాన బలం. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను శ్రద్ధగా విని, సమస్యను అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేస్తుంటారు. అదే సమయంలో నేరస్తుల విషయంలో మాత్రం చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకత. యువ పోలీసులకు స్ఫూర్తి శాసనం, శాంతిభద్రతలు, ప్రజల రక్షణనే ధ్యేయంగా పనిచేస్తున్న సీఐ దివాకర్ యాదవ్, యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆధునిక పద్ధతులు, ఫీల్డ్ లెవల్ నిఘా, ప్రజా భాగస్వామ్యంతో నేరాలను అదుపులోకి తేవచ్చని ఆయన నిరూపిస్తున్నారు. భరోసా పేరే దివాకర్ యాదవ్ నేరరహిత విశాఖ లక్ష్యంగా ముందుకు సాగుతున్న మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ సేవలు, పోలీస్ శాఖకే కాదు, నగర ప్రజలకు కూడా భరోసానిస్తున్నాయి. నేరస్తులకు భయం, సామాన్యులకు ధైర్యం కలిగించే అధికారిగా ఆయన పేరు విశాఖలో నిలిచిపోతోంది

## మహావృక్షంకు సూపర్ స్టార్ కృష్ణ స్మారక అవార్డు

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**



ఎం ఎ ఎ (మా) –ఏపీ తెనాలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ షార్ట్ ఫిలిం ఫెస్టివల్–2026లో విశాఖ గాజువాకకు చెందిన శేఖర్ శకునాల రచన, దర్శకత్వంలో లత నిర్మించిన "మహావృక్షం షార్ట్ ఫిలిం ఉత్తమ ప్రథమ బహుమతి సాధించింది. ఈ చిత్రానికి రూ.50 వేల నగదు బహుమతితో పాటు సూపర్ స్టార్ కృష్ణ స్మారక అవార్డు లభించింది. దర్శకుడు దిలీప్ రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నటుడు సుమన్ విజేతలకు బహుమతులు అందజేశారు. "మహావృక్షం షార్ట్ ఫిలిం జనవరి 13న యూట్యూబ్‌లో విడుదల కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ షార్ట్ ఫిలింలో బిసాయి, నక్షత్ర, గంగాధరయ్య, రాజేష్, మనోజ్, ప్రసాద్, వాసు, బాలనటులు అద్విత్, లక్షిత్, ఆదిత్య ప్రధాన పాత్రలు పోషించారు.

## జాతీయ ఖోఖోలో రాణించాలి : డీఈఓ అప్పారావు నాయుడు

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త :**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో రాణించి రాష్ట్రానికి కీర్తి తేవాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆకాంక్షించారు. ఈనెల 16 నుంచి 21 వరకు రాజస్థాన్ కేక్రీలో జరిగే అండర్–17 బాలబాలికల పోటీలకు ఎంపికైన జట్లకు లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా దుస్తులు, స్పోర్ట్ షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, కృషితో ఆడి విజేతలుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎం. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర ప్రతి పౌరుడికి అవసరమైన పత్రి

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**



మల్కాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు విశాలాంధ్ర–2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలాంధ్ర ప్రతి పౌరుడికి అవసరమైన పత్రికగా, దేశ చరిత్రను క్లుప్తంగా తెలియజేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పత్రికను చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, టీడీపీ నాయకుడు ఆర్. బాబురావు, డిహెచ్‌పీఎస్ నాయకుడు టీ. కామేశ్వరరావు, కే. శ్రీనివాస్, వై. కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన అప్పన్నకు ఎమ్మెల్యే గణబాబు పరామర్శ

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన 62వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుడు అప్పన్నను ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సోమవారం రాజమండ్రిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గాజువాకలో రన్ ఫర్ స్వదేశీసంకల్ప యాత్ర

**గాజువాక,జనవరి12,ప్రభాతవార్త**




స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గాజువాక కణితి రోడ్డులోని విజ్ఞాన భారతి స్కూల్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ స్వదేశీ సంకల్ప యాత్ర నిర్వహించారు. స్కూల్ నుంచి పాత గాజువాక జంక్షన్ వరకు విద్యార్థులతో కలిసి ఐక్యత రన్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్, గాజువాక ఇంచార్జి కర్ణంరెడ్డి నర్సింగరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ప్రపంచ వేదికపై నిలిపిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. అమెరికా చికాగోలో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచాన్ని ఆకట్టుకుందన్నారు. జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, యువత స్వామి వివేకానంద బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుటూరు శంకరావు, మారిశెట్టి వెంకటరమణ, ఒమ్మి రంగనాయకులు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పూజలు

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**



సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్–2026 సందర్భంగా గాజువాక నియోజకవర్గంలోని పలు శివాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు, ఓంకార జపాలు నిర్వహించారు. చినగంట్యాడ మండలం 73వ వార్డు, ఉక్కునగరం మండలం 76వ వార్డు, నాతయ్యపాలెం మండలం 68వ వార్డుల శివాలయాల్లో కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్ డా. కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ సోమనాథ్ ఆలయం ఎన్నో దాడులు ఎదుర్కొన్నా సనాతన ధర్మం నిలిచిందన్నారు. 1951లో పునర్నిర్మాణం జరిగిందని, అమృతోత్సవాల్లో భాగంగా సహస్ర సంకల్ప యాత్ర ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 65వ వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## తుంగలాంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**




స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా సోమవారం తుంగలాం మార్కం దేయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత భవనంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పాల్గొన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు నావన సింహాచలం, కొల్లి కుంచారావు, గిడుతూరి అప్పారావు, నావన వెంకట అప్పారావు, కొల్లి గంగరాజు, ఉప్పాడ రామచంద్ర రావు, విరోతి భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.


**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM**
**S.O.P. 29/2025**

Between:
**Maithreyee Ramtheertha**..Petitioner
And
NIL ...Respondent

**GENERAL NOTICE**

The petitioner has filed the above S.O.P. 29/2025 on the file of Hon'ble Principal Civil Judge (Senior Division) at Visakhapatnam for obtaining Succession Certificate in her favour and the matter is pending in the Court and is posted to **30-01-2026**. If any person having any objection in respect to the above case, they may appear in-person or through an authorized person along with the record available on **30-01-2026** at **10:30 A.M.**, in the above Court, failing which the Court will treat that there are No Objectors to the above matter and the Hon'ble Court will decide the matter as per law and fact.

(By Order of the Hon'ble Court)
**K. SAILESH PRASAD**, Advocate
1, Dasapalla Hills, Visakhapatnam-02


## నిబంధనలు ఉల్లంఘించిన 10 బస్సులపై కేసులు నమోదు

**మాధవధార, జనవరి 12, ప్రభాతవార్త**




సంక్రాంతి పండుగను పురస్కరించుకుని,దూర ప్రాంతాల నుండి సొంత ఊర్లకు ప్రయాణిస్తున్న ప్రయాణికుల నుండి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అధిక చార్జీలు వసూలు చేయకూడదని ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ ఆదేశించారు. ఈ సందర్భంగా మధురవాడ మరియు కూర్మన్నపాలెం ప్రాంతాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహనాల తనిఖీలలో భాగంగా మొత్తం 10 కేసులు నమోదు చేసి, రూ.15,500 అపరాధ రుసుము వసూలు చేశారు. ప్రయాణికుల సహాయార్థం హెల్ప్‌లైన్ నెంబర్ : +91 9281607001 ఏర్పాటు చేయాలనీ సూచించారు. అనంతరం మద్దిలపాలెం జంక్షన్ వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగరాజు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, సిబ్బందితో కలిసి ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణికుల భద్రత, అధిక చార్జీల వసూలు నివారణ తదితర అంశాలపై విస్తృత ప్రచారం చేపట్టారు.

## పుట్టుకతో వచ్చే లోపాలను అరికడుదాం

**మాధవధార, జనవరి 12, ప్రభాతవార్త**



ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిద్దాండాక్టర్ నిఖిల్ తెన్నేటి చీఫ్ నియోనాటాలజిస్ట్ నియోనాటాలజీ విభాగాధిపతి కిమ్స్ కడల్స్, సీతమ్మధాజనవరి నెలను జాతీయ జన్మ లోపాల నివారణ నెలగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలను ప్రభావితం చేసే జన్మజనిత లోపాలపై అవగాహన పెంచే కీలక సమయం ఇది. ఈ ఏడాది థీమ్ "ప్రతి ప్రయాణం ముఖ్యం" పిల్లలు ఆరోగ్య సవాళ్లతో పుట్టినా లేకపోయినా, ప్రారంభం నుంచే అందే సరైన సంరక్షణ, మద్దతు, వైద్యచికిత్సలపై వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఈ సందేశం గుర్తుచేస్తోంది. పుట్టుకతో వచ్చే లోపాలు అనేవి పుట్టుకతోనే ఉండే శారీరక మార్పులు. ఇవి గుండె, మెదడు, కాళ్లు వంటి శరీరంలోని ఏ భాగాన్నైనా ప్రభావితం చేయవచ్చు. కొన్ని లోపాలు జన్యుపరమైనవిగా నివారించలేనివైనా, చాలా వరకు ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో గుర్తింపు, ఆధునిక వైద్యచికిత్సలతో నివారించవచ్చు లేదా సమర్థంగా నిర్వహించవచ్చు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్స్పోటికా, హేమూ'స్ ట్విన్ టవర్స్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in**

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్స్పోటికా, హేమూ'స్ ట్విన్ టవర్స్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది 09.10.2025 నాటికి మొత్తం రూ.1,56,903/- (అక్షరాల ఒక లక్ష యాభై ఆరు వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత/హామీదారు: 1. శ్రీ ఉరుకూటి దుర్గాలు, తండ్రి: లేటు రాములు, 19-11-4, ఫ్లాట్** నెం. 3545, ఆర్‌హెచ్ కాలనీ, మొల్లివానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం – 530044. **2. శ్రీ బి. సోములు, తండ్రి: సోములు,** డోర్ నెం. 19-3-4, అయ్యన్నపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం – 530044 వారిని కోరుతూ **తేది 09.10.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **07.01.2026** న **నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది 09.10.2025 నాటికి మొత్తం రూ.1,56,903/- (అక్షరాల ఒక లక్ష యాభై ఆరు వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్స్పోటికా, హేమూ'స్ ట్విన్ టవర్స్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గించబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించవలసినదిగా శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, పెదగంట్యాడ, మొల్లివానిపాలెం, ఆర్.హెచ్. కాలనీ, సర్వే నెం. 42, ఫ్లాట్ నెం. 3545, ఆర్.పట్టా నెం. 86 వద్ద విస్తీర్ణం 107 చ॥గ॥ల స్థలంతో అందులోని డోర్ నెం. 19-11-4 గల నివాస బిల్డింగ్. **మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం. 3546, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 3526, **పడమర:** ఫ్లాట్ నెం. 3544, **ఉత్తరం:** రోడ్డు.

తేది : 07.01.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ong-6_ong-6.qxd 1/13/2026 1:16 AM Page 1







# జిల్లా కలెక్టర్లు జిల్లా అధికారులతో సిఎం సమీక్ష సమావేశం

**పాడేరు,జనవరి 12, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి సచివాలయ కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జీఎస్టీపీ, 10 సూత్రాలు, ఆర్టిజిఎస్,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, అన్ని జిల్లాల కలెక్టర్లుతో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించిందిన ఫోన్ కాల్స్ ద్వారా తెలుసుకున్న సమాచారం మేరకు జిల్లాకు సంబంధించి పెన్షన్ డిస్ట్రిబ్యూషన్, మ్యుటేషన్స్, మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా మందులు పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా వంటి విషయాలని నెగటివ్ ఫీడ్బ్యాక్ వచ్చిన సందర్భంగా వీటిలో సంబంధిత శాఖలు అన్ని చేయాల్సిన పురోగతి వారు అందించాల్సిన సేవలు వివరాలను, ఖచ్చితంగా పాటించాల్సిన నియమ నిబంధనలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కి అల్లూరి ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు అందుతున్న అంశాలపై వివరిస్తూ,అర్జీ దారులు కొంతమందిని స్వయంగా ఫోన్ కాల్ చేసి, మరికొంత మంది వద్దకు నేరుగా వెళ్ళి తెలుసుకొని కొన్ని వీడియోగ్రఫీ కూడా చేయించడం జరిగింది అని తీలియజేస్తూ, గ్రామాల్లో ఉండే గ్రీవెన్స్ పిటిషన్ దారులతో మాట్లాడినప్పుడు వారు ఏదైతే ఒకటి ప్రెస్ చేయబోయి రెండు ప్రెస్ చేయడం వల్ల నెగటివ్ ఫీడ్బ్యాక్ వచ్చిన విషయాన్ని గుర్తించడమైనదని వివరించారు. అదేవిధంగా అల్లూరి జిల్లా ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయడంలో బాగా తక్కువగా నమోదు అయిందని చెప్పి గుర్తించడం జరిగింది. కనుక దానికి సంబంధించి డాక్యుమెంట్స్ కూడా ఏజెంట్ స్పేస్ లో అప్లోడ్ చేసే విషయమై అన్ని డిపార్ట్మెంట్స్ కి అన్ని సబ్జెక్టుల జీవోలు, మెమోలు, ప్రొసీడింగ్‌లు, అన్ని విధాల కరెస్పాండెన్స్ అప్లోడ్ చేయాలని డిపార్ట్మెంట్స్ హెడ్స్ కి కూడా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఆయా డిపార్ట్మెంట్స్ ఏజెంట్ స్పేస్ తప్పనిసరిగా వారి డిపార్ట్మెంట్ సంబంధించిన అన్ని ఆర్డర్లు ప్రొసీడింగ్స్ మెమొలు జీవోలు ఆన్ని కరెస్పాండెంట్స్ వాళ్ళు పై అధికారులు చేసిన కరస్పాండెంట్స్ అదేవిధంగా డిపార్ట్మెంట్లో ఇంటర్నల్ కరెస్పాండెన్స్ అంతా కూడా అప్లోడ్ చేయమన్నారు. పట్టదారు పాసు పుస్తకాలు పంపిణీలో ఏవిధమైన తప్పులు దొర్లకుండా మరియు ఎటువంటి అవినీతి జరగకుండా చూడమని ఆర్డీవోలకు, తాసిల్దార్లకు, దిగువ సిబ్బందికి అందరికి జాయింట్ కలెక్టర్ తెలుపమన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఇంచార్జి ఆర్డీవో, స్పెషల్ డిబ్బిలిటీ కలెక్టర్ ఎంబీఎస్ లోకేశ్వరరావు, సిపిఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు






## బి వి కె ఆధ్వర్యంలో స్వదేశీ సంకల్ప రన్

**అరకులోయ, జనవరి 12, ప్రభాతవార్త :**




అరకులోయ లో విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో సోమవారం స్వదేశీ సంకల్ప రన్ కార్యక్రమం జరిగింది. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని "జాతీయ యువజన దినోత్సవం" సందర్భంగా విజ్ఞాన భారతి పాఠశాల ప్రధానాచార్యులు కె.వెంకట్ రావు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక పెద్దలు, యువకులతో "స్వదేశీ సంకల్ప రన్" మా పాఠశాల నుండి మెయిన్ రోడ్ కూడాలి మీదుగా ఆంజనేయ స్వామి ఆలయం వరకు నిర్వహించారు. కార్యక్రమన్ని విజ్ఞాన భారతి స్కూల్ కరెస్పాండంట్ కాపుగంటి కృష్ణారావు ముఖ్య అతిధిగా పాల్గొన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు, పాల్గొన్నారు.

## కాఫీ కొనుగోళ్ళు లక్ష్యాన్ని పూర్తి చేయండి: పీఓ శ్రీపూజ

**పాడేరు,జనవరి12, ప్రభాతవార్త:**






పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిక తిరుమణి శ్రీ పూజ జి.సి.సి. ఐటిడిఎ కాఫీ విభాగం అధికారులతో ఫీల్డ్ సిబ్బందితో సోమవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. జి.సి.సి ద్వారా కాఫీ పార్చ్మెంట్ మరియు చెర్రి, కాఫీ విభాగం ద్వారా కాఫీ పళ్ళు కొనుగోళ్ళు చాలా తక్కువ స్థాయిలో చేసారని,నేటి నుంచి గిరిజన కాఫీ రైతులతో మీటింగ్లు నిర్వహించి వారికి అవగాహన కల్పించి జి.సి.సి. ఐటిడిఎ కాఫీ విభాగం మంచి రేటు చెల్లించి కాఫీ పళ్ళు , కాఫీ పార్చ్మెంట్ మరియు చెర్రి, కొనుగోలు చేస్తున్న దగ్గర నుంచి రైతుల కొనుగోలు చేసి వారికి సొమ్మును వెంటనే చెల్లిన్చావలసినదిగా పీఓ ఆదేశించారు.

## పద్మాపురం కాలువల్లో చెత్తా, చెదారాలు తొలగింపు

**అరకులోయ జనవరి 12 ప్రభాతవార్త :**



అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలో సోమవారం కాలువల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాలను తొలగించారు. పంచాయతీ సర్పంచ్ పెట్టలి సుస్మిత ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో ఉన్న కాలువలను శుభ్రం చేశారు. ఎప్పటినుండో పేరుకు పోయిన చెత్తా, చెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుస్మిత మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు . అలాగే ప్రజల ఆరోగ్యమే లక్ష్యమని, ఆ దిశగా చర్యలు చేపట్టి, కాలువల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాలను తొలగించడం జరిగిందని చెప్పారు.

## ఆటో బోల్తా వ్యక్తి మృతి

**అడ్డతీగల జనవరి 12 ప్రభాతవార్త**



అడ్డతీగల మండల పరిధిలోని బొంగరాలపాడు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. అతివేగంతో వస్తున్న ఆటో ఒక్కసారిగా బోల్తా పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కొండ్రు అర్జున్ వయస్సు 20 సంవత్సరాలు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా అతడిని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే పరిస్థితి విషమించడంతో, పరీక్షించిన వైద్యులు అతను మృతి చెందినట్లు ధృవీకరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం మరియు డ్రైవర్ అతివేగంగా నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తోటి ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని వారి బంధువులకి అప్పగించారు.ప్రమాదంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## అల్లూరియూత్ వాలిబాల్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్

**కొయ్యూరు జనవరి 12 ప్రభాతవార్త**



మండలంలోని రేవళ్లలో అల్లూరి సీతారామరాజు యూత్ వాలీబాల్ టోర్నమెంట్ ను ఎంపీపీ బడుగు రమేష్ బాబు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ రాత్రి సమయంలో దూమ్ లైట్స్ వెలుతురులో జరుగుతుంది. వాలి బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మొదటి విజేతటీమ్ కి రూ.17777, రెండవ టీమ్ కి రూ.11111, మూడవ విజేత కి రూ.7777 ప్రైజ్ మని ఇస్తున్నట్లు ఎంపీపీ రమేష్ బాబు తెలిపారు.. ఈ యొక్క ప్రైజ్ మని కనుమ పండుగ రోజున గెలుపొందిన విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఇప్పటికే వాలి బాల్ కోర్టును అల్లూరి సీతారామరాజు యూత్ వారు రెడీ చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ ఈ యొక్క క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక పరిపక్వతకు, దోహదం చేస్తాయని అన్నారు.రేవళ్ళ గ్రామంలోజరుగున్న ఈ టోర్నమెంట్ ను అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయం చేయాలని అల్లూరి సీతారామరాజు యూత్ వారు కోరుతున్నారు.

## మంచు సమయంలో జాగ్రత్తలు పాటించాలి.. డా. పావని

**రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త**



మంచు కురిసే సమయంలో బయటకు రావాల్సి వస్తే వస్త్రాధారణ లో జాగ్రత్తలను పాటించాలని డా. పావని ప్రజలకు సూచించారు. చేరుకుంపాలెం గ్రామంలో సోమవారం సంచార వైద్యశిభిరాన్ని నిర్వహించారు. 30 మంది రోగులకు జడ్డంగి పి. హెచ్. సి డా. బి పావని వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఆహార పదార్థాలను కూడా వేడిగా తినాలన్నారు. ఈకార్యక్రమంలో యం. ఎల్. హెచ్. రమ్య, ఎ. ఎన్. యం లక్ష్మి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్ లు అంగన్వాడీ వర్కర్ పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాలకు తావిస్తే చర్యలు తప్పదు. ఎస్సై సురేష్

**డుంబ్రిగూడ: జనవరి: 12, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడిపందాలు వంటి జూదాలకు తావిస్తే శాఖ పరమైన చర్యలు తప్పదని స్థానిక ఎస్సై ఎల్. సురేష్ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. మండలంలోని చట్ట విరుద్ధమైన, పనులతో పాటు అసాంఘిక కార్యక్రమాలతో పాటు జూదాలకు తావిస్తే చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మండలంలోని గల రౌడీలను, సస్పెక్టలును కోడిపందాలు పేకాట వంటి కేసుల్లో ఉన్నటువంటి వ్యక్తులను స్టేషన్ వద్ద కురిపించి వారిని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొన్న వద్దని హెచ్చరిస్తూ సంక్రాంతి సందర్భంగా ఎవరైనా జూదం పేకాట కోడిపందాలు గుండాట నిర్వహించినట్లయితే వారిపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగుతాదని అటువంటి వ్యక్తులను ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక మండల ఎగ్జిక్యూట్ మెజిస్ట్రేట్ వద్ద మంచి ప్రవర్తన నిమిత్తం బైండ్ డో వర్ చేయడమైనదని ఎస్ఐ తెలిపారు.

## రైతు నాయకుడు అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్ రద్దు చేయండి: ప్రజా సంఘాల డిమాండ్

**పాడేరు, జనవరి 12, ప్రభాతవార్త**




అనకాపల్లి జిల్లా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పెట్టిన పీడీ యాక్ట్ రద్దు చేసి బే సరతు గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఐటీడీఏ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వ రరావు మాట్లాడుతూ అక్రమంగా పీడీ యాక్ట్ పెట్టి నిర్బంధించడం సరైన కాదని అన్నారు పీడీ యాక్ట్ గంజాయి స్మగ్లర్ పై, రేపిస్టులు , రౌడీలు పై పెట్టాల్సిన పీడీ యాక్ట్ దళితులు పేదలు రైతులకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడుతున్న అప్పలరాజు పై పీడీ యాక్ట్ ఉపయోగించడం దుర్మార్గమన్నారు గత కొంతకాలంగా మత్స్యకారులకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ వ్యతిరేకంగా పోరాడుతున్న వారికి అండగా ఉండటమే ఆయన చేసిన తప్పని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులు వద్ద బలవంతపు భూసేకరణ చేసి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే ఉద్యమకారుడు అప్పలరాజుని అరెస్టు చేశారని అన్నారు. తక్షణ అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ ఉపసంహారణ చేయకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్ రావు, జిల్లా కోశాధికారి ఎస్. .బి. పోతురాజు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం ఎం శ్రీను, బొజన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీవన్, ముఠా కలసి సంఘం నాయకులు రాజు, సూరిబాబు,దాస్ సూరిబాబు,శంకర్,కొండబాబు,రత్నాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ గిరిజన యువతలకు ఉచిత శిక్షణ

**పాడేరు,జనవరి 12, ప్రభాతవార్త**

పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) పరిధిలో గల 11 మండ లాలలో నివసిస్తున్న స్థానిక నిరుద్యోగ గిరిజన యువతలకు ఈ క్రింది విభాగాలలో 45 రోజుల పాటు ఉచిత వసతి సౌకర్యాలతో శిక్షణ ఇవ్వనున్నామని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. సఖి డ్రైవరుగా డ్రైవింగులో శిక్షణ. పర్యాటక ప్రాంతాలలో ఫోటోగ్రఫి (ఛాయాచిత్రాలు) తీయుటలో శిక్షణ. హాస్పిటాలిటి(మినీ హోటల్ నిర్వహణ) లో శిక్షణ,హోంస్టేష్ నిర్వహణ కొరకు ఉచిత శిక్షణ కొరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ తెలిపారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణులు అయి 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలులోపు వయస్సు కలిగి ఉండాలన్నారు ధరఖాస్తు స్వీకర ణఈ నెల 13 వ నుండి 24వ తేదీ వరకు పాడేరు (ఐటిడిఎ వారి కార్యాలయంలో పనివేళలలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక అభ్యర్థి ఒక శిక్షణకు మాత్రమే ధరఖాస్తు చేసుకోవలెను. వచ్చిన దరఖాస్తులు పరిశీలన అనంతరం నిరుద్యోగ గిరిజన యువతలకు విడతలు వారిగా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ అవకాదాన్ని పాడేరు ఐటిడిఎ పరిధిలో గల స్థానిక నిరుద్యోగ గిరిజన యువతులు సద్వినియోగం చేసుకో వాలని పీ ఓ శ్రీ పూజ సూచించారు.

## బకాయి వేతనాలు చెల్లించండి: సిఐటియు డిమాండ్

**పాడేరు,జనవరి12, ప్రభాతవార్త:**

కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, గిరిజన సంక్షేమ హాస్టల్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కి, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ లకు మూడు నెలలుగా వేతనాలు బకాయిలు ఉన్నాయని తక్షణమే చెల్లించాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు ,జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్ రావు సోమవారం విడుదల చేసిన డిమాండ్ చేశారు. పండగ పూట కార్మికులను వస్తువులతో ఉంచడం ఎంతవరకు సమంజసమని అధికారుల్ని ప్రశ్నించారు. నెల నెల వేతనాలు రాకపోవడంతో నెలలు తరబడి బకాయిలు ఉండడంతో కార్మికులు అప్పులు చేసి బతకవలసి వస్తుందని తెలిపారు రోజురోజుకు మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని అన్నారు ఇచ్చే కొద్దిపాటి వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు తక్షణం బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## బాల్యవివాహాలు చట్ట విరుద్ధం చట్టాలపట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం బాల్య వివాహ ముక్త్ భారత్ లో సిడిపిఓ దేవమణి

**కొయ్యూరు జనవరి 12 ప్రభాతవార్త**



బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా నిర్మాణం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిపిఓ దేవమణి కోరారు. సోమవారం మండలంలోని కొయ్యూరు శివాలయం దుర్గమ్మ ఆలయం, యునైటెడ్ చర్చ్ ల వద్ద బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం భాగంగా సిడిపిఓ దేవ మణి మాట్లాడారు.బాల్యవాహాలు, వాటి చట్టాలు, బాల్య వివాహం జరిగితే ఏర్పడే పర్యావసనాలు గురించి ఈ కార్యక్రమాల్లో తెలిపారు. బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా నిర్మాణం చేయాలని అర్చకులు, పాస్టర్లు కు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్స్, పాస్టర్లు, దేవాలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ జీ టోర్నమెంట్ విజేతగా అరకు బీ టీం

**పాడేరు, జనవరి 12 ప్రభాతవార్త**



పాడేరు,జనవరి12, ప్రభాతవార్త: ఆంధ్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ప్రారంభకులు స్వర్గీయ శ్రీధర్ జీ మెగా వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా అరకు బీ టీమ్ గెలుపొందినట్లు నిర్వాహకులు సొమెలి సింహచలం తెలిపారు, సోమవారం సెమీ ఫైనల్ లో అరకు ఏ టీం, అరకు బీ టీం, చింతపల్లి టీం, కండ్రుమ్ టీం హోరా హోరిగా తలపడగా మొదటి బహుమతి అరకు బీ టీం, రెండవ బహుమతి చింతపల్లి టీం, మూడవ బహుమతి అరకు ఏ టీం గెలుచుకోవడం జరిగింది అన్నారు, జిల్లా లోని 11 మండలాల నుంచి 20 జట్లు పోటీకి రాగ ఈ నాలుగు జట్లు సోమవారం ఫైనల్ మ్యాచ్ లో తలపడిందన్నారు,విజేతలకు మంగళవారం మఠం గ్రామం లోని ఆంధ్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం వద్ద ప్రముఖుల చేత బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందిని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమం లో వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం రాష్ట్ర సంఘటన కార్యదర్శి ఆదినారాయణ, ఆర్ ఎస్ ఎస్ జిల్లా ప్రచారక్ భూమా రెడ్డి,నిర్వాహకులు మినుముల గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, మఠం రమేష్ నాయుడు, మఠం శ్రీనివాస్ నాయుడు, లకే భాస్కర్, అంగనైని ఆనంద్, సత్తిబాబు, కళ్యాణ్, మహేష్,బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఎంఈఓ గా సువర్ణ రాజు నియామకం

**పాడేరు,జనవరి12, ప్రభాతవార్త:**



పాడేరు మండల విద్యాశాఖ ఎఫ్ ఏ సి గా హుకుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణరాజు ను నియమిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో పాడేరు ఎం ఈ ఓ ఎఫ్ ఏ సి గా సోమవారం భాద్యతలు స్వీకరించారు.ఏం ఈ ఓ మోరీ జాన్ ఎ సి బి పట్టుబడిన విషయం పాఠకులకు విదితమే.

## పండుగ వేళ ఉచిత గ్యాస్ అందించడం కూటమి ప్రభుత్వం గొప్పదనం.. ఎమ్మెల్యే యం శిరీషాదేవి

**రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త**






పండుగ వేళ ఉచిత గ్యాస్ అందిం చడం కూటమి ప్రభుత్వం గొప్పదనమని రంపచోడవరం ఎమ్మెల్యే యం. శిరీషాదేవి అన్నారు.. సోమవారం రాజవొమ్మంగి జి. సి. సి భారత్ గ్యాస్ గోడౌన్ వద్ద ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం జి. సి. సి డి. యం. విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. లబ్ధిదారులకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఉచిత గ్యాస్ ను పంపిణీ చేశారు.. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ మహిళలకు దీపం పథకం ద్వారా నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత గ్యాస్ ను అందిం చారన్నారు. నేడు ఉజ్వల పథకంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉచిత గ్యాస్ ను ఇవ్వడం హర్షనీయమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, జి. సి. సి. డి. యం విజయలక్ష్మీ, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల బిజేపిఅధ్యక్షులు లోసుల రాజబాబు, మండల జనసేన అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, ఎంపిటిసి నల్లా సత్తిబాబు, జెట్టి మధు, ముప్పన సావిత్రి, గట్టు మాణిక్యం, ముప్పన మోహన్, పెదిరెడ్ల సత్తిబాబు, రాజవొమ్మంగి జి. సీసీ మేనేజర్ గౌరమ్మ,, గ్యాస్ ఇంచార్జ్ బుచ్చిరాజు , రాజవొమ్మంగి జి. సి. సి అకౌంటెంట్ మాతయ్యమ్మ, డిఇఓ శ్రీహరి , గ్యాస్ స్టాఫ్ బ్రహ్మాజీ, రవికుమార్, అప్పారావు, వెంకటేష్, ప్రసాద్, నరసింహ, ముంగారి శ్రీను, లోవబాబు లబ్ధిదారులు పాల్గొన్నారు

## అగాపే లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

**కొయ్యూరు జనవరి 12 ప్రభాతవార్త**



రాజమండ్రి అగాపే లవ్ కేర్ మినిస్ట్రీస్ డైరెక్టర్ అరవింద్ హిప్సిబా వారి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం పాస్టర్ జోసెఫ్ గారి చర్చిలో 50 మందికి రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు నామములో సమస్తము దాగి ఉన్నదని, ప్రతి ఒక్కరూ యేసు పట్ల విశ్వాసం కలిగి ఉండాలని ఉపదేశించారు. కార్యక్రమంలో పలువురు దైవ సేవకులు, దైవజనులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొట్టి 24 గొర్రెలు మృతి

**పాయకరావుపేట,జనవరి 12, ప్రభాతవార్త :**

మండలంలోని సీతారాంపురం జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజాము జరిగిన రోడ్డు ప్రమాదంలో 24 గొర్రెలు మృతిచెందగా,గొర్రెల కాపరి సహా మరో 9 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న అందించిన వివరాలిలా ఉన్నాయి.ఈ ఉదయం మూడు గంటల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు 200 వరకు గొర్రెలను సీతారాంపురం జంక్షన్ సమీపంలో గల జాతీయ రహదారిని దాటించడానికి ప్రయత్నించగా అనకాపల్లి నుంచి తుని వైపు వేగంగా వెళుతున్న గుర్తుతెలియని బొలెరో వాహనం డీకొండంతో ఈ సంఘటన సంభవించింది. అప్పటికే అతివేగంగా వస్తున్న వాహనం గొర్రెల పైనుంచి వెళ్లిపోవడంతో ఈ దుర్ఘటనలో 24 గొర్రెలు మృతి చెందగా అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గొలుగొండ పేటకు చెందిన గొర్రెల కాపరి బి.లొవరాజు (30) సహ మరో తొమ్మిది గొర్రెలు గాయపడినట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చసి దర్యాప్ చేస్తున్నట్లు సిఐ అప్పన్న తెలిపారు.

vsp - 11_vsp - 11.qxd 1/13/2026 1:16 AM Page 1






## అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సూర్య తేజ

**అనకాపల్లి జనవరి 12, (ప్రభాతవార్త)**

అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ గా మల్లవరపు సూర్య తేజ నియమితులయ్యారు. ఇప్పటివరకు అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్గా విధులు నిర్వహిస్తూ సెలవుపై వెళ్లిన ఎం జాహ్నవి స్థానంలో ప్రభుత్వం సూర్యతేజను నియమించింది. 2020 బ్యాచ్ కు చెందిన సూర్య తేజ నెల్లూరు మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ గా పనిచేస్తున్న సూర్య తేజను నూతనంగా ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ గా సూర్య తేజను నియమించింది.



## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**ఎస్ రాయవరం జనవరి 12 (ప్రభాతవార్త)**

సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో కోడిపందాలు, పేకాటలు, గుండాటలు, జూదాలు ఆడితే చట్టపరమైన చర్యలు చేపడతామని నక్కపల్లి రూరల్ సీఐ లొద్దు రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం అడ్డురోడ్డులో నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కోటవురట్ల, ఎస్ రాయవరం మండలాల్లో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతికి దూర ప్రాంత గ్రామాలకు వెళ్లే వారు సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే ఆ ఇంటికి నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా షాపింగ్ మాల్స్ వద్ద మన దృష్టిని మళ్లించి మన్ని ఏదోవిధంగా మోసం చేసే వారు ఉంటారని, అటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



## వైసీపీలో శ్రమించిన ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు

**- వైసిపి అనకాపల్లి నియోజకవర్గ ఇన్ఛార్జి భరత్ కుమార్**

**అనకాపల్లి జనవరి 12: (ప్రభాతవార్త)**

వైయస్సార్ పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకి రానున్న రోజుల్లో మంచి గుర్తింపు ఉంటుందని అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ అన్నారు. వైసిపి అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉండాలనే లక్ష్యంతో మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో 80వ వార్డు ఇంచార్జ్ కే యం నాయుడు సిఫారసు మేరకు సోమవారం వార్డు ప్రధాన కమిటీ సభ్యులను, అనుబంధ విభాగాల సభ్యులను నియమించారు. వార్డు ప్రధాన కార్యదర్శులుగా ఎన్ రాంబాబు, విక్టరి శివ సూరి, కొమ్ము పరమేష్, గొల్లపల్లి నాగేశ్వరరావు, వార్డ్ యువజన విభాగ అధ్యక్షుడిగా ఎర్ర సింహాద్రి , విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా పెంటకోట రూప్ తేజ , రైతు విభాగ అధ్యక్షుడిగా కర్రి మోడీ నాయుడు , మహిళా విభాగ అధ్యక్షురాలుగా బొడ్డెడ శ్రీదేవి ,ఎస్ .సి సెల్ అధ్యక్షుడిగా జగు గణేష్ ,సోషల్ మీడియా అధ్యక్షుడిగా కొండ చిన్నబాబు లు నియమితులయ్యారు.



## "డ్రగ్స్ వద్దు బ్రో" కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు

**కసింకోట, (ప్రభాతవార్త)**

కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో శనివారం "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎస్ హెచ్.ఓ స్వామి నాయుడు, ఎస్ఐలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ మరియు సిబ్బంది విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై వివరించారు.డ్రగ్స్ తీసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం ఏ విధంగా దెబ్బతింటుందో విద్యార్థులకు వివరించారు.మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగం వల్ల ఎదురయ్యే కఠినమైన చట్టపరమైన పరిణామాల గురించి హెచ్చరించారు.విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని, తమ లక్ష్యాల వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు.



## నర్సీపట్నం శాఖా గ్రంధాలయానికి నాలుగు కుర్చీల వితరణ

**నర్సీపట్నం,జనవరి 12,(ప్రభాతవార్త)**

గ్రంధాలయానికి వచ్చే పిల్లలు సౌకర్యంగా కూర్చునేలా గ్రంధాలయాధికారిణి దమయంతి భర్త పి.ప్రభాకర్ యొక్క చిన్ననాటి స్నేహితుడు హైదరాబాద్ లో నివసిస్తున్న పిన్నింటి నాగేష్ తండ్రి పిన్నింటి వెంకటరావు(విశాఖపట్నం స్టీల్ ప్లాంట్) వారి తరఫున నాలుగు కుర్చీలను వితరణగా అందజేశారు. ఈ కుర్చీలను హైదరాబాద్ నుండి గ్రంధాలయానికి పంపించారు. ఈ సందర్భంగా గ్రంధాలయానికి వచ్చే విద్యార్థులకు ఈ కుర్చీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రంధాలయాధికారిణి తెలిపారు. చిన్న పిల్లల చదువుకు తోడ్పడేలా ఇలాంటి సహాయాలు అందించడం అభినందనీయమన్నారు. దాతలు పిన్నింటి వెంకటరావుకి, పిన్నింటి నాగేష్కు గ్రంధాలయాధికారిణి దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యాభివృద్ధికి ఇలాంటి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.



## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి క్రీడా సంబరాలు

**నర్సీపట్నం,జనవరి 12,(ప్రభాతవార్త)**

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడా సంబరాల్లో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీలు ఆదివారంతో ముగిశాయి. నర్సీపట్నం జనసేన నాయకులు అప్పన దొరబాబు ఆధ్వర్యంలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కబడ్డీ జట్లు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్ అనకాపల్లి టీం, నర్సీపట్నం మురళీ వారియర్స్ మధ్య హోరాహోరీగా సాగింది. అనకాపల్లి టీం విజేతగా నిలిచి రూ.36వేలు, ట్రోఫీని కైవసం చేసుకుంది. నర్సీపట్నం మురళీ వారియర్స్ రెండో స్థానం సాధించగా రూ.27వేలు, మూడో స్థానం నర్సీపట్నం టీంకు రూ.18వేలు, నాలుగో స్థానం గాజువాక టీంకు రూ.9వేలు దక్కింది. ఫైనల్ విజేతలకు అప్పన దొరబాబు, కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న, సుతాపల్లి శ్రావణ్ కలిసి ట్రోఫీలను అందజేశారు.కార్యక్రమంలో కొప్పాక కళ్యాణ్, అప్పన సురేష్, మారిశెట్టి రాజా, గొంప కృష్ణకుమార్, బైన మురళి, లంక సతీష్, పోతల గణేష్, లంక సత్యనారాయణ, నిద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద మృతి

**అనకాపల్లి, జనవరి 12, ప్రభాతవార్త**

స్తానిక శారదానది తీరాన శివాలయం వద్ద గుర్తు తెలియని మహిళ అను మానాస్పద స్థితిలో మరణించారు. ఆమెను 108 అబులెన్సులో అనకాపల్లి ప్రబు త్వ హాస్పిటల్ లో ఉంచారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు కుటుంబ సబ్యులకు తెలియజేయాలని అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ బాస్కరరావు కోరారు.



### అనకాపల్లిలో 7.97 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం విశాఖకు

# దీటుగా అనకాపల్లిను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

**అనకాపల్లి జనవరి 12( ప్రభాతవార్త)**

రూరల్ జిల్లాకు ప్రధాన కేంద్రంగా ఉన్న అనకాపల్లి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటైన నేపథ్యంలో విశాఖకు దీటుగా అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, విశాఖ జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలో పలు వార్డుల్లో సుమారు 7.97 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మొదటగా 82 వార్డ్ సుమారు 39 లక్షల రూపాయలతో గాంధీ నగర్ అంజయ్య కాలనీలో సిసి రోడ్లు కాలువలకు, ఎన్టీఆర్ స్టేడియం నందు కాంపౌండ్ వాల్ , బోరు కొరకు శంకుస్థాపన చేశారు. 83వ వార్డు లో 1.53 కోట్ల రూపాయలతో గుండాల జంక్షన్ వద్ద ప్రభుత్వ గెస్ట్ హౌస్ వివిధ పనుల కొరకు శంకుస్థాపన చేశారు. 84 వ వార్డ్ లో సుమారు 6.05 కోట్ల రూపాయలతో



లక్ష్మీనారాయణ నగర్ సిసి రోడ్లు, సిసికాలవలు, ఆర్సీసీ కల్వర్టులు, కోటిని వీధిలో ఓపెన్ జిమ్, రఘురాం కాలనీలో ఓపెన్ జిమ్ వాకింగ్ ట్రాక్, కె ఎన్ ఆర్ పేట కమిటీ హాల్, కెఎన్ఆర్ పేట, శిరసపల్లెలో ఓపెన్ జిమ్ శంకుస్థాపన చేశారు. పెరుగు బజార్ నుండి రైల్వే స్టేషన్ బీటీ రోడ్, కొప్పాక కమ్యూనిటీ హాల్ రోడ్లు కాలువలు, సుబ్రహ్మణ్యం కాలనీ కమ్యూనిటీ హాల్, కొప్పాక స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, కేఎన్ఆర్ పేటలో సిసి రోడ్డు, కాలువ వంతెనలు, కేఎన్ఆర్ పేటలో సిసి రోడ్ కాలువలు, శిరసపల్లెలో ఎస్ డబ్ల్యూ డ్రైన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు.మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఏపీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు , మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర తో కలిసి ఈ యొక్క కార్యక్రమాల్ని ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, 84 వార్డు కార్పొరేటర్ చిన్న తల్లి నీలబాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, ఆయా వార్డుల సంబంధించి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇళయరాజా ఎదుట నక్కపల్లి గురుమూర్తి టీం మ్యూజికల్ ప్రదర్శన..!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



సంగీత దర్శకులు ఇళయరాజా ఎదుట బెంగుళూరులో సివిల్ సర్వీస్ అసోసియేషన్ నిర్వహించిన సంగీత కార్యక్రమంలో నక్కపల్లి కి చెందిన గురుమూర్తి మ్యూజికల్ టీం సభ్యులు ప్రదర్శించిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.! వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల సమక్షంలో సంగీత దర్శకులు, రాజ్యసభ సభ్యులు ఇళయరాజా ఎదుట ఉప్పలపు శివ, శ్రీనివాసరావు ల టీం సభ్యులు ప్రదర్శించిన మ్యూజికల్ కళారూపం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వారిని సివిల్ ఉద్యోగుల కార్పొరేషన్ నాయకులు నారాయణ, శ్రీరాములు, వైభవ్ సారథ్యం లో ఘనంగా సత్కరించారు. మాండలిన్ ఉప్పలపు శ్రీనివాస్, శివకుమార్ లతోపాటు టీం సభ్యులు ప్రశంసలు అందుకున్నారు. వీరు ప్రదర్శన నేరుగా ఇళయరాజా చూసి నక్కపల్లి నుంచి వచ్చారా అంటూ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. మీకు మంచి భవిష్యత్తు ఉందని ఆశీర్వదించారు. ఈ మేరకు 30 సంవత్సరాలుగా సంగీతంలో అలరిస్తున్న శ్రీనివాస్, శివ కుమారులు స్వర్గీయ గురుమూర్తి బ్యాండ్ పార్టీ విశేషాలను అక్కడ వేదిక మీద తెలియజేశారు. క్రీడారంగంతో పాటు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్న నక్కపల్లి సంగీత రంగంలో కూడా భారతదేశ నలుమూలకు చాటిన శ్రీనివాస్ ,శివకుమార్ లతోపాటు టీం సభ్యులను రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఉప సర్పంచ్ వీసం రాజు, ప్రముఖ వైద్యులు పలివెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ ,వార్డు సభ్యులు కొలనాటి దుర్గాప్రసాద్, గొడుగుల బంగార్రాజు ,అల్లాడకొండబాబు, కొల్నాటి నానాజీ లతోపాటు పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వద్దు: డిఆర్వో

**అనకాపల్లి జనవరి 12, ప్రభాతవార్త**



రెవెన్యూ ద్వారా భూ సంబంధిత సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమాలలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జిల్లా సర్వే, భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా. కె.ఆర్.ఆర్.సి, ఎన్.ఎ.ఓ.బి, బి.జె.ఆర్.ఎస్., ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రమా మణి, మనోరామ, జిల్లా గృహ నిర్మాణ పథక సంచాలకులు శ్రీనివాస్ లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా డి. ఆర్వో. మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా, మెప్మా, డి.ఆర్.డీ.ఎ, గృహనిర్మాణ పథక సంచాలకులు పూర్ణిమ దేవి, కె సరోజినీ, శచి దేవి, శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి. సుదీర్, జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడండి. పర్యావరణమే మనల్ని రక్షిస్తుంది: అంగరాజు సురేష్ కుమార్ రాజు

**ఎస్ రాయవరం జనవరి 12 ప్రభాతవార్త**



మోడల్ ప్రైమరీ స్కూల్ పెదగుమ్మలూరు పాఠశాలలో సోమవారం పూర్వపు విద్యార్థి కీర్తి శేషులు అంగరాజు పెదజోగిరాజు కుమారుడు అంగరాజు సురేష్ కుమార్ రాజు, వారి కుటుంబ సభ్యులుఆర్థిక సహాయంతో సుమారు రూ.30,000 వేలు ఖర్చుతో దేవతా వృక్ష జాతికి చెందిన మోదుగ,ఉసిరి,జమ్మి,, శతపత్ర, మారేడు,అశోక,మొదలగు మొక్కలను పాఠశాల ఆవరణం లో నాటారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ రాజ్ మాట్లాడుతూ.. ప్రాచీన కాలం నుండి మొక్కలును వివిధ ఔషధాలు తయారీలో ఉపయోగిస్తున్నారని, దేవతా వృక్షాలు పర్యావరణాన్ని కాపాడటం తో పాటు ఆధ్యాత్మిక, ఔషధ ప్రయోజనాలను మానవులకు అందిస్తాయని దేవతా వృక్షాలు దేవతలకు ప్రతీకలని సూచించారు. కార్యక్రమంలో నివేదిత వర్మ ,రఘు రాజు మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులు రమణ మూర్తి రాజు.శ్రీను పాల్గొన్నారు.

## పట్టణంలో రెండు రోజులు ముందే సంక్రాంతి పండగ శోభ

**అనకాపల్లి జనవరి 12:(ప్రభాతవార్త)**



అనకాపల్లి పట్టణంలో రెండు రోజుల ముందే సంక్రాంతి పండగ శోభ ఉట్టి పడింది. సోమవారం గ్రామీణ ప్రాంతాల నుండి అనకాపల్లిలో నూతన వస్త్రాలు, కిరాణా సరుకులు కొనుగోలు చేసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో పట్టణంలోని మెయిన్ రోడ్డు, కూరగాయల మార్కెట్, బండి గాడి వీధి తదితర ప్రాంతాలు రద్దీగా మారాయి. విశాఖకు దీటుగా అనకాపల్లిలో అధినాతన సౌకర్యాలతో పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ ఏర్పాటు కావడంతో నూతన వస్త్రాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన కొనుగోలుదారులతో వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. కొనుగోలుదారులను ఆకర్షించేందుకు భారీ విద్యుత్ లైటింగ్, సరికొత్త ఆఫర్స్ తో రాబట్టుకుంటున్నారు. కిరాణా దుకాణాలు వ్యాపారం కూడా జోరు అందుకుంది. రెడీమేడ్ వస్త్ర దుకాణాల వ్యాపారం కూడా జోరుగా సాగింది. జనంతో మెయిన్ రోడ్డు రద్దీగా మారడంతో వాహన చోదకులు కాస్త ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించే ప్రయత్నంలో ట్రాఫిక్ పోలీసులు ఎక్కడికి అక్కడ గస్తీ నిర్వహిస్తున్నారు

## గోదాదేవి అమ్మవారి కళ్యాణంనకు పెండ్లి రాట

**(ఎస్ రాయవరం, జనవరి 12 ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మార్గశిర మాసంలో భాగంగా శ్రీ రంగనాయకులు గోదాదేవి కళ్యాణమునకు సోమవారం పెండ్లిరాట మరియు పసుపు దంపుడు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు వేకువ జామున ఆలయంనకు చేరుకొని గోదాదేవి అమ్మవారికి అభిషేకములు కుంకుమ పూజల్లో పాల్గొని అయ్యవారిని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పెండ్లిరాట పసుపు దంపుడు కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. బుధవారం భోగి రోజు శ్రీ రంగనాయకులు గోదా దేవి అమ్మవారి కళ్యాణం జరుగుతుందని ఆలయ అర్చకులు చక్రవర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు..

**ఎలమంచిలి జనవరి 12 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రామ్ నగర్ టిడ్కోకాలనీలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో మహిళలకు ముగ్గులు పోటీలు, చిన్న పిల్లలకు లెమన్ అండ్ స్పూన్, మహిళలకు కుర్చీ ఆటలు నిర్వహించి, విజేత ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బాపూరి ప్రసాదరాజు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ సంక్రాంతి అనేసరికి తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండుగ, ఈ పండక్కి కుటుంబ సభ్యులందరూ ఒకే చోటకు చేరుకొని నాలుగు రోజులు పాటు భోగి, పెద్ద పండగ, కనుమ ,ముక్కనుమ ఆనందోత్సవంగా నిర్వహించే పండగ అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొటారు శ్రీనివాసరావు, లంకా ఉదయ కుమార్, బిజెపి నాయకులు పప్పు ఈశ్వరరావు,మెప్మా సిఎంఎం కె పద్మావతి, ఆర్పిలు, సచివాలయం సిబ్బంది,టిడ్కో కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, నివాసితులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు..

**ఎలమంచిలి, జనవరి 12, ప్రభాతవార్త**



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలుచోట్ల వివేకానంద జన్మదిన ఉత్సవాలు నిర్వహించారు. పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో రామ్ నగర్ టిడ్కో కాలనీలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్ రాజు ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని ప్రపంచ దేశాలుకు చాటిచెప్పిన మహానుభావులనీ కొనియాడారు. ఆయన బాటలో నేటి యువత నడుచుకుంటే,చెడు ఆశ్రయించకుండా,మంచి మార్గాన్ని నిర్దేశించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయ్ కుమార్, మెప్మా సీఎంఏం కె.పద్మావతి, మెప్మా ఆర్ పి లు, మహిళలు, టిడ్కో కాలనీ కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ,ఇంచార్జిలు,బిజెపి నాయకులు పప్పు ఈశ్వరరావు, సమరసత సేవ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు:సిఐ "జూరెడ్డి మురళి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి సర్కిల్ పరిధిలో భోగి,సంక్రాంతి కనుమ పండగలను ప్రజలు కుటుంబ సభ్యుల మధ్య ఆనందం సంతోషంతో జరుపుకోవాలని సీఐ జూరెడ్డి మురళి పిలుపునిచ్చారు. నక్కపల్లి ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పండగలు జరుపుకునే సమయంలో పల్లె వాతావరణం కనిపించాలి తప్ప అసాంఘిక కార్యకలాపాలకు చోటు కల్పించే విధంగా ఏ ఒక్కరు ప్రయత్నించిన పేకాట , కోడి పందాలు, గులాట్లు నిర్వహించిన కఠిన చర్యలు తప్పు అని, వీటికి ఎటువంటి అనుమతులు లేవని, నిర్వహించిన వారిపైన, ప్రోత్సహించిన వారి పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్సైలు సన్ని బాబు, సాహిబ్ అంజుమ్ లు ఉన్నారు.

## హోం మంత్రి నివాసం వద్ద సంక్రాంతి సంబరాలు.. ఏర్పాట్లు పూర్తి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు అందుకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశారు ఈ మేరకు నియోజకవర్గ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి తదితరులు ఏర్పాట్లు విషయంపై స్థానిక విలేకరులకు సోమవారం తెలిపారు. ఈ నేపథ్యంలో నక్కపల్లి మండలంలోని హోంమంత్రి అనిత నివాసం వద్ద నియోజకవర్గ ముఖ్య నాయకులు సమావేశమై సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై చర్చించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటల నుంచి నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో ఉన్న హోంమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.25,000, రెండవ బహుమతిగా రూ.15,000, మూడవ బహుమతిగా రూ.10,000 నగదు బహుమతులు ప్రకటించారు. అలాగే కూచిపూడి, భరతనాట్యం, కోలాటం వంటి సాంప్రదాయ నృత్యాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు 14వ తేదీన బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కేరళ బృందం ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఆకట్టుకోనున్నాయని తెలిపారు. భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, డుడూ బసవన్నల సందడితో ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కోలాహలంగా మారనుందని నాయకులు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దేవర సత్యనారాయణ ,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, పాయకరావుపేట నియోజకవర్గం మహిళా కన్వీనర్ రమా కుమారి ,మండల మహిళా అధ్యక్షురాలు మనిషా బేగం, కురుందాసు నూకరాజు ,బొందు కాశీ విశ్వనాథ్ ,చిన్న తాతారావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కసింకోట, జనవరి 12, ప్రభాతవార్త;**



కశింకోట మండల బ్రాహ్మణ సేవా సంఘం ఆధర్యం లో స్వర్గీయ రామ్ ప్రసాద్ దంపతుల జ్ఞాపకార్థం వారీ కుటుంబ సభ్యుల చే నిర్మింపబడిన కశింకోట సంతబయలు లో గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద 163వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ సీనియర్ కార్యకర్తలు సుంకర వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పెనమటి అప్పారావు , శ్రీ హరి , కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు , జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాడి కాళిదాసు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వేదుల వెంకట శాస్త్రి, వేగి గోపి, మల్ల బుల్లిబాబు, దాసరి బాబు , రాంప్రసాద్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. చిన్నారులకు బహుమతుల పంపిణీ పేదలకు ఆహార పంపిణీ చేశారు.

ong-10_ong-10.qxd 1/13/2026 1:28 AM Page 1



## భోగి పండుగ పర్యావరణహితంగా జరుపుకుందాం...

### - రోడ్లపై భోగిమంటలు నిషేధం:జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త :**
భోగి పండుగ సందర్భంగా నగరంలో రోడ్లపై భోగి మంటలు, వ్యర్థాల దహనం చేయడం వలన రోడ్లు మరమ్మతులకు గురికావడమే కాకుండా నగరంలో వాయు కాలుష్యం మరింత పెరిగే ప్రమాదం ఉందని, గాలి నాణ్యత తగ్గుతుందని, విశాఖ నగరంలో పర్యావరణ హితపరమైన భోగి పండుగను ప్రజలు జరుపుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నగరంలో ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగలలో భోగి పండుగ ప్రత్యేకమని,ఈ భోగి పండుగ రంగురంగుల ముగ్గులతో, ప్రకృతికి హాని చేయని రీతిలో పండుగను జరుపుకోవాలని,.తారు రోడ్లపై భోగి మంటలు వేయడం వలన రోడ్లపై తారు కరిగి రోడ్లపై గుంతలు ఏర్పడడం వలన నగర సుందరీకరణ కోల్పోవడమే కాకుండా, జివిఎంసికి ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, అందువలన రోడ్లపై భోగిమంటలు వేయరాదని కమిషనర్ తెలిపారు. భోగిమంటలు రోడ్లపై వేయడం వలన వాహనదారులకు అసౌకర్యం కలగడమే కాకుండా ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. భోగి మంటలు తారు రోడ్డుపై వేసే వారిపై జరిమానా విధించడమే కాకుండా చట్టపరమైన చర్యలు చేపడతామని కమిషనర్ హెచ్చరించారు. మన విశాఖను కాలుష్య రహితంగా తీర్చిదిద్దుటకు, వాయు కాలుష్యాన్ని అరికట్టుటకు, రహదారులను కాపాడుటకు ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోలు సహకరించి రోడ్లను పాడుచేయకుండా ఔత్సాహికులకు అవగాహన కల్పించాలని కమిషనర్ కోరారు.

## సీ హార్స్, టిడ్కో గృహ సముదాయం వద్ద సంక్రాంతి సంబరాలు..

### - మహిళలకు ముగ్గుల పోటీలతో పాటు పలు క్రీడల విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:**
స్థానిక 39వ వార్డు పరిధి సీ హార్స్ జంక్షన్ లో టిడ్కో గృహ సముదాయం వద్ద సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాలులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. టిడ్కో, యూసిడి, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో మహిళలు, స్థానిక ప్రజలు సంక్రాంతి సంబరాలు పాల్గొన్నారు. అదే విధంగా సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలు ఆశీర్వాదం ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్ లు , వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు, ఎ పి డి పద్మ, ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సారా బట్టీలపై దాడులు 200 లీటర్లు పులుపు ధ్వంసం




**చోడవరం, జనవరి 12, ప్రభాతవార్త**
చోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఎక్సైజ్ సీఐ కె.వి పాపునాయుడు, ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు. అనకాపల్లి ఎన్ఫోర్స్మెంట్ టీమ్ తో కలిసి నాటు సారాయి తయారీ చేస్తున్న శంభు వాణి పాలెం గ్రామ సరిహద్దుల్లో గుర్తించి సారాయి బట్టీలను,200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటలను ధ్వంసం చేసేమన్నారు. ఈ సందర్భంగా నాటు సారాయి తయారీదారులపైన , బెల్లం సప్లై దారులపైన కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో . శ్రీనివాస్ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాస్, ఎస్సై శేఖరం పాల్గొన్నారు.

## యువత సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలి

### - ఎస్ హెచ్ ఓ అప్పలరాజు

**చోడవరం, జనవరి 12, ప్రభాతవార**
యువత సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలనీ ఎస్.హెచ్.ఓ అప్పలరాజు పిలుపునిచ్చారు. చోడవరంమండల పరిధిలోని అడ్డూరు గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తెలుగు యువత అధ్యక్షుడు ఏళ్ల లోవ కుమార్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను చోడవరం ఎస్.హెచ్.ఓ అప్పలరాజు సోమవారం సాయంత్రం పరిశీలించారు. గ్రామ భద్రత కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.అడ్డూరు గ్రామంలో శాంతి భద్రతను మెరుగుపరిచేందుకు చోడవరం తెలుగు యువత అధ్యక్షుడు యాళ్ల లోవకుమార్ ముందుకు రావడంపై ఆయన అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం లోవ కుమార్ తన వంతు సామాజిక బాధ్యతగా రూ. 50,000/ విరాళాన్ని అందజేశారు.ఎస్.హెచ్.ఓ మాట్లాడుతూ "గ్రామాల్లో సీసీ కెమెరాల నిఘా ఉండటం వల్ల నేరాలు తగ్గుతాయని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని" తెలిపారు. యువత ఎప్పుడూ ప్రభుత్వానికి, వారధిగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో, రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ హితం కోరి విరాళం అందించిన యాళ్ల లోవ కుమార్‌ను ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున ఎస్.హెచ్.ఓ ప్రత్యేకంగా అభినందించారు.

## సిపిఎం నాయకుడిపై పెట్టిన పీడీ యాక్ట్ కేసును రద్దు చేయాలి

**రాంబిల్లి జనవరి 12 ప్రభాతవార్త**
రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ కేసును రద్దుచేసి ఆయన్ని జైలు నుంచి విడుదల చేయాలని సోమవారం ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, రైతులు, కార్మికులు, పేద ప్రజలు, నిర్వాసితుల సమస్యలపై పనిచేసే ప్రజానాయకుడు అప్పలరాజు అని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దేముడు నాయుడు పేర్కొన్నారు, ఇలాంటి వ్యక్తిపై గంజాయి అక్రమ రవాణా, హత్యలు, మానభంగాలు, రౌడీయిజం చేసే వారిపై పెట్టే కేసులను అప్పలరాజు పై పెట్టడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు, ఎర్రజెండా నాయకుడంటే అనునిత్యం ప్రజల కోసం పనిచేసే వారని అందరికీ తెలుసునన్నారు, ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేయడం విషపూరితమైన పరిశ్రమలు ఒకేచోట పెడుతుంటే ప్రజల కోసం పనిచేసే నాయకుడు ప్రశ్నించకూడదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, చట్టప్రకారం ప్రజా సమస్యలపై అడిగినా, నష్టపరిహారం అడిగినా, నిర్వాసితులందర్నీ ఆదుకోవాలని అడిగిన ఇటువంటి తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమని అన్నారు, గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ పాలకులు ప్రజల కోసం అడుగుతామని, ప్రజలకు నష్టం చేసే పరిశ్రమలు అడ్డుకుంటామని, పోరాటాల్లో పాల్గొన లేదా, రోడ్డు రాస్తారోకోలు చేయలేదా, సభలు పెట్టించలేదా అని ప్రశ్నించారు, ప్రభుత్వం ఇప్పటికైనా తప్పుడు పద్ధతులు మానుకొని పీడీ యాక్ట్ కేసులు రద్దు చేసి అప్పలరాజును జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చందక రామకృష్ణ, వై. రాము, నారాయణరావు, అప్పారావు, వెంకి నాయుడు, గణేష్, తేజ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వైసిపి కార్యకర్త అకాల మరణం..పలువురు సంతాపం...

**ఎలమంచిలి, జనవరి 12, ప్రభాతవార్త:**
పట్టణానికి చెందిన వైసిపి కార్యకర్త మహబూబ్ సుభాని(48) సోమవారం మరణించారు. సోమవారం ఉదయం తన విధుల్లో భాగంగా విద్యుత్ మీటర్లు రీడింగ్ తీసే కార్యక్రమంలో ఉండగా ఒక్కసారిగా కోల్పోవడంతో వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మహబూబ్ మృతి పట్ల వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,, మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, వైసిపి నాయకులు కార్యకర్తలు పలువురు సంతాపం తెలియజేశారు.

## గంగమ్మ జాతర నిర్వహించుటకు రక్షణ కల్పించండి

**కసింకోట, జనవరి 12, ప్రభాతవార్త;**
మండలంలోని సింగవరం రెవెన్యూ పరిధిలో గల గంగాదేవి జాతర 27న నిర్వహించుటకు రక్షణ కల్పించాలని సోమవారం అనకాపల్లి ఆర్డీవో కు సింగవరం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. సింగవరం గ్రామం పంచాయతీలో ఆమ్లెట్ గ్రామంగా ఉండడంతో, సింగవరం గ్రామస్థులు సెపరేట్ పంచాయతీని కోరారు. ఈ నేపథ్యంలో భీమవరం గ్రామస్తులు పంచాయతీ విడదీయడానికి గంగాదేవి గుడి తమకు ఇవ్వాలని సర్దు విధించారు. గంగాదేవి గుడి సింగవరం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉందని మీరు వారిస్తున్నారు. ఈనెల 27న గంగాదేవి పండుగ నిర్వహించుటకు సలహాలు చేస్తున్నారు. భీమవరం గ్రామస్థులు ఉండి గొడవలు వస్తాయేమో అని ముందస్తుగా రక్షణ కల్పించాలని అనకాపల్లి ఆర్డీవోకు వినత పత్రం రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షులు కోన గురవయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండ్ర శ్రీనివాసరావు, కిల్లాడి నానీబాబు తదితరులు పాల్గొన్నారు.


## కోడిపందాలు, జూదం, నిర్వహిస్తే కఠిన చర్యలు సిఐ ధనుంజయ రావు

**ఎలమంచిలి, జనవరి 12, ప్రభాతవార్త:**
పట్టణంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ ధనుంజయరావు సోమవారం పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా ఎవరైనా కోడిపందాలు, జోదం వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా ఊరికి వెళ్లేవారు ముందస్తుగా సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కోరారు. దొంగతనాలు నివారణలో భాగంగా సంక్రాంతి సందర్భంగా ఊరికి వెళ్లేవారు ముఖ్యంగా వారి యొక్క విలువైన వస్తువులను బ్యాంకు లాకర్స్ లో గాని తెలిసిన వారి దగ్గర గాని భద్రపరుచుకోవాలి సూచించారు.

## ఆధారాలు ఉన్న భూమికి పూర్తి హక్కులు కల్పించాలని పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు

**పద్మనాభం, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలో శేరీఖండం గ్రామంలో అన్ని ఆధారాలతో ఉన్న తమ భూమికి పూర్తి హక్కు కల్పించాలని ఇదే గ్రామానికి చెందిన రెడ్డిపల్లి నర్సింగరావు సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన పి జె ఆర్ ఎస్ కార్యక్రమంలో పిర్యాదు చేసారు. తమ గ్రామ సమీపంలో కృష్ణాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబరు ఒకటిలో తమకి 33 సంవత్సరాల క్రితం నుండి సుమారు రెండు ఎకరాల భూమి ఉంది. అప్పటి నుండి ఆభూమిలో పలు రకాల మొక్కలు వేసి కుటుంబంను పోషిస్తున్నారని వివరించారు. అయితే పలు ప్రకృతి వైపరీత్యాలు వల్లా దెబ్బతిన్న తోటలకు ప్రభుత్వం నష్టపరిహారం కూడా చెల్లించిందని అన్నారు. అయితే తోట ఫలసాయంతో అప్పులు తీర్చదాని అనుకున్న సమయంలో ఇటీవల తహాశీల్దారు పర్యవేక్షణలో సిబ్బంది తోట గేటు, కంచెను ధ్వంసం చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో లక్షలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా కుటుంబం క్షోభకి గురయ్యారని అన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

## వైకుంఠ మందిరాన్ని సందర్శించిన ఒడిశా గవర్నర్



**ఆనందపురం, జనవరి 12, ప్రభాతవార్త:**
మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠ మందిరంలో హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సంబరాలను వైకుంఠ మందిరం లో ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జీవీఎల్ నరసింహారావు, ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, హరే కృష్ణ మూమెంట్ అధ్యక్షులు డాక్టర్ నిస్కించిన భక్తదాసు పాల్గొన్నారు. హరే కృష్ణ వైకుంఠం లో ఉన్న 20 అడుగుల శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహం, హరే కృష్ణ మూమెంట్ వ్యవస్థాపక ఆచార్యులు శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారి చిత్రపటం , శ్రీ రాధాకృష్ణ విగ్రహాలు, శ్రీకృష్ణ బలరాముల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శనం కోసం సిద్ధం చేసారు.

## నిజాయితీని చూపుకున్న పోలీసు కానిస్టేబుల్ కుమార్తె



**విశాఖ క్రైం, ప్రభాతవార్త**
ఓ కానిస్టేబుల్ కుమార్తె నిజాయితీని చాటుకున్నారు..కె.విజయశ్రీ, ఎం.ఆర్ పేట కానిస్టేబుల్ ( లా అండ్ ఆర్డర్) కుమార్తె, తన కుటుంబ సభ్యులతో ఆదివారం మద్దిలపాలెం వద్ద గల సి.ఎం.ఆర్ సెంట్రల్ వద్దకు సినిమాకు వెళ్ళగా థియేటర్లో ఆమెకు ఒక తులం బంగారు నల్లపూసల చైన్ దొరికింది.. ఆమె 3 టౌన్ క్రైమ్ పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చూపుకున్నారు. తదనంతరం మరుసటి దినము పోగొట్టుకున్న బాధిత మహిళ వై.యవనిక , పోలీస్ స్టేషన్ వచ్చి తన బంగారు వస్తువు గురించి ఫిర్యాదుకై సంప్రదించగా, వారు విచారించి,బంగారు నల్లపూసల చైన్ ఆమెది గా గుర్తించి, ఆమెకు తన బంగారు వస్తువును అప్పగించారు..పోగొట్టుకున్న బంగారు నల్లపూసల చైన్ తిరిగి తనకు అందించినందుకు సదరు బాధితురాలు, కానిస్టేబుల్ (లా అండ్ ఆర్డర్) కుమార్తెకు, నగర పోలీసులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## విశాఖ జిల్లా జేసీ కె. మయూర్ అశోక్ కు బదిలీ

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త :**
జిల్లాలో సుమారు రెండు సంవత్సరాల పాటు సేవలందించిన జాయింట్ కలెక్టర్ గా కె. మయూర్ అశోక్ బదిలీ అయ్యారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన విజయనగరం జేసీగా పనిచేసి 2024 జనవరి, 31న విశాఖ జిల్లాకు బదిలీపై వచ్చారు. అప్పటి నుంచి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉత్తమ సేవలందించారు. అందరి మన్ననలు పొందారు. ఈయన స్థానంలో చిత్తూరు జిల్లా జేసీగా పని చేసిన గొబ్బిళ్ల విద్యాధరి విచ్చేస్తున్నారు. ఈమె త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.

## త్రాగునీటి సమస్యలుంటే జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలపండి

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్




**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:**
నగరంలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరును జీవీఎంసీ తాగునీటి విభాగం ద్వారా నిత్యం అందిస్తూ నిరంతర నిర్వహణను చేపట్టడం జరుగుచున్నదని, త్రాగు నీటి సరఫరా లో సమస్యలు, అసౌకర్యాలు కలిగినట్లయితే వెంటనే జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు ప్రజలు తెలియచేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా నగర ప్రజలకు తెలిపారు. విశాఖ నగర ప్రజలకు సురక్షితమైన త్రాగునీరును జీవీఎంసీ నిత్యం సరఫరా చేస్తూ నిరంతర నిర్వహణ చేపట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అలాగే త్రాగునీటి సమస్యలకు సంబంధించి ప్రజల సౌకర్యార్థం జీవీఎంసీ టోల్ ఫ్రీ నంబర్ 1800 4250 0009 ను కేటాయించడమైనదన్నారు. తాగునీటి పైపుల లీకేజీ, కలుషిత నీరు, కాలువలలో నీటి పైప్లైన్లు లీకేజీ, తాగునీటి సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలపై ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదులు చేసి తమ సమస్యలను పరిష్కరిష్కరించుకోగలరని కమిషనర్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు



**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:**
శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో 39వ వార్డులో వివేకానంద జయంతోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వివేకానంద సంస్థ ముద్రించిన గుడ్డ సంచులతో పాటు 400 మంది పేద ప్రజలకు దుప్పట్లు పంపిణి, సంక్రాంతి సందర్భంగా బెల్లం దిమ్మలు, చెరుకులను పంపిణీ చేశారు. ముందుగా సాంప్రదాయం నృత్యం కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. డాన్స్ టీచర్ ఎల జాక్షిని అభినందిస్తూ ప్రముఖుల చేతుల మీదుగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి, దక్షిణా నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే విదేశాల్లో హిందూ ధర్మాన్ని వెలిగెత్తి చాటిన మహోన్నత వ్యక్తి, మానవులకు సేవ చేస్తే దైవానికి సేవ చేసినట్టే అని ఎందరికో ఆదర్శంగా నిలిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సీఎఎ జహీర్ అహ్మద్, ప్రేమ సమాజం అధ్యక్షులు మట్టపల్లి హనుమంతరావు, యువ నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్ అహ్మద్, ప్రముఖ సంఘ సేవకుల గోడి నరసింహ చారి, 32వ కార్పొరేటర్ కందుల నాగరాజు, ఉత్తరాంధ్ర రక్ష వేదిక కన్వీనర్ శివశంకర్, 39వ వార్డు కార్పొరేటర్ సాధిక్, ముత్యాల పాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలు, వన్ టౌన్ సిఐ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి



**రాంబిల్లి జనవరి 12 ప్రభాతవార్త**
అక్రమ లేఅవుట్ లను వాటి యజమానులు క్రమబద్ధీకరించుకోవాలని పట్టణ ప్రణాళిక ఉపసంచాలకులు కే. పద్మ మరియు ప్రణాళిక అధికారి బి. వెంకటేశ్వరరావు కోరారు, మండలంలో గుర్తించిన అక్రమ లేఅవుట్లపై మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఎం.పీ.డీ.వో ఎన్. జయమాధవితో చర్చించారు, మండలంలో 25 అక్రమ లేఅవుట్లను గుర్తించామ న్నారు, ఈ లేఅవుట్లు ఉన్న పంచాయితీ కార్యదర్శులతో సమావేశమై వాటి యజమానుల గురించి ఆరా తీశారు, ఈ లేఅవుట్ లో చాలా వరకు ఫ్లాట్లను వాటి యజమానులు విక్రయించేశారు, ప్లాట్లు కొన్నవారు ఎక్కడున్నది ఎవరికీ తెలీదు, దీంతో క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 23 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిన ప్లాట్లు కొన్న వారి నుంచి స్పందన రాలేదు, గత ఏడాది జూన్ 30 వరకు అనుమతి తీసుకోకుండా నిర్మించిన లేఅవుట్ల యజమానుల ప్లాట్లు కొనుగోలు చేసి వారు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవచ్చని పట్టణ ప్రణాళిక అధికారి వెంకటేశ్వరరావు చెప్పారు, ఈ కార్యక్రమంలో అదనపు ఎంపీడీవో బి.వి.ఎస్ రాజు, డి.వి. రమణ రాజు పాల్గొన్నారు,

## యూత్ ఐకాన్ స్వామి వివేకానంద

### - రూపాకుల రవికుమార్, కన్వీనర్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ఆంధ్రప్రదేశ్.



**విశాఖపట్నం, ప్రభాతవార్త**
మహాయోగి, ఆధ్యాత్మిక చింతన ఆవశ్యకతను, భారతీయ, సంస్కృతి సంప్రదాయాలను, ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, వక్త వివేకానంద. స్త్రీకి విద్య అవసరమని ప్రోత్సహించారు. త్యాగము, సేవ, ప్రపంచానికి మార్గదర్శకమని, మన సంస్కృతి అని అన్నారు. క్రోధము వలన మనుషులలో వైషమ్యాలు పెరుగుతాయని, క్రోధమును జయించినవాడే మహాయోగి అని అన్నారు. యోగులకు ధనము, స్థిరాస్తి, స్థిర నివాసము ఉండదని బిక్షాటనే వారి జీవన విధానం. వివేకానంద మహాయోగి నేటి తరానికే కాక, భావితరాలకి మార్గదర్శకుడు. యువత దేశ సంపదని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడిందని వివేకానందుడి నమ్మకము. యువత విద్యావంతులుగా, క్రీడాకారులుగా, సైంటిస్టులుగా ఉన్నత స్థాయికి రాణించాలన్నది వారి ఆశయం. విద్య సమాజానికి ఉపయోగపడాలనీ, మానవాళి ఎదుగుదలకు, చైతన్యవంతులు చేయుటకు విద్య ఆవశ్యకత కలదని అన్నారు. సనాతన ధర్మం నేటి విద్య. ప్రపంచ దేశాలకు దేశ, సంస్కృతి సంప్రదాయాలను అందించి అక్కడి ఆధునిక విద్యను నేర్చుకొనాలని, ఆనాడే సమతుల్యం అవుతుందని వివరించారు. ఉదాహరణకు షికాగోలో నిర్వహించిన పార్లమెంట్ ఆఫ్ రేలీజియన్ అంతర్జాతీయ సదస్సులో సోదర, సోదరీమణులారా అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించి విదేశీ మేధావుల ప్రశంసలను అందుకున్న గొప్ప వక్త వివేకానంద. ఆ సభలో సనాతన ధర్మం గురించి వివరించారు. సైన్సు, టెక్నాలజీ అవసరము గురించి తెలియజేశారు. స్త్రీ విద్య, ఇంటికి, సమాజానికి, ఎదుగుదలకు ఉపయోగమని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, సమాజంలో స్త్రీకి ప్రాధాన్యత ఉండాలని అన్నారు. ప్రపంచ స్థాయిలో భారతావనిలోని 65 శాతం యువత కలదని, దేశ సంపద యువత అని వివేకానందుడు తెలియజేశారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివేకానంద యువతను చైతన్యవంతులుగా చేస్తూ పాదయాత్ర చేశారు. వీరి బోధనలు విదేశీయులలో మార్పులు తెచ్చాయి. నేటి యువత వివేకానందుడి ఆశయ సాధన కోసం, వారి అడుగుజాడలలో పయనించి దేశానికి కీర్తి ,ప్రతిష్టలను తేవాలని ఆశిద్దాం.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**విశాఖపట్నం జనవరి 12 ప్రభాతవార్త**
సంగం ఆఫీస్ దరి స్వామి వివేకానంద మెడికల్ ట్రస్ట్ ఆవరణలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వామి వివేకానంద మెడికల్ ట్రస్ట్ కార్యదర్శి వీ చక్రపాణి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ప్రసంగిస్తూ వివేకానందుని ఆశయాలతో ప్రతి ఒక్కరూ జీవించాలని అన్నారు . ట్రస్ట్ తరపున చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఎస్ఎంసి మెరైన్ ఎక్స్పోర్ట్స్ అధినేత ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా స్వామి వివేకానంద నిలిచారని పేర్కొన్నారు . నేటి యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకొని జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు రమేష్ చంద్ జైన్, ఎం వివి సత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్, బివిపి విశాఖపట్నం శాఖ కార్యవర్గ సభ్యులు సిహెచ్వి సత్యనారాయణ, పి భాస్కర రావు, జి ఎస్ వి మాణిక్యాలరావు సభ్యులు మెడికల్ ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం హాస్పిటల్లో ఉన్నటువంటి పేషెంట్లకు ఫ్రూట్స్‌ని పంపిణీ చేయడం జరిగింది.

## యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి



**గాజువాక,జనవరి 12,ప్రభాతవార్త**
యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, త్యాగభావంతో జీవించాలని ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయ దేవి, ప్రోగ్రాం అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

## చిన్నాపురం గ్రామంలో ఇంటింట మంచినీటి కుళాయిలు ప్రారంభం



**పద్మనాభం, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలో చిన్నాపురం గ్రామంలో జలజీవన్ పథకంలో భాగంగా సుమారు 13 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఇంటింట మంచినీటి కుళాయిలను సోమవారం అధికారులు, కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనురాధశ్రీరామమూర్తి మాట్లాడుతూ గ్రామంలో గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు ఈ కుళాయిలను పట్టించు కోకపోవడంతో ప్రజలు తాగునీటికి నానా ఇబ్బందులు పడ్డారని కూటమి ప్రభుత్వం వల్ల మంచినీటి కష్టాలు తీరాయని అన్నారు. అలాగే ప్రస్తుతం ఏర్పాటు చేసిన 339 కుళాయిలకి గ్రామంలో మరో మంచినీటి ట్యాంకును ఏర్పాటు చెయాలని కోరారు. ఎంపి చైర్మెన్ రామస్వామినాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ నీటిని వృదా చేయకుండా వినియోగించుకోవాలని అన్నారు. డిఈఈ ఈశ్వరీబాయి మాట్లాడుతూ ఈ పథకంను పంచాయతీ నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామరాజు, గంగరాజు, గెద్దప్రసాదు ,పిఎసిఎస్ అధ్యక్షుడు బార్నాల శ్రీను పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకి ఎంసి ద్వారా ఐదు కోట్లతో ప్రతిపాదనలు



**పద్మనాభం, జనవరి 12, ప్రభాతవార్త**
భీమిలి నియోజకవర్గంలో పద్మనాభం, ఆనందపురం,భీమునిపట్నం మండలాలలో పలు గ్రామాలలో చేపటనున్న పలు అభివృద్ధి పనులకి సంబందించి ఎఎంసి ద్వారా ఐదు కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు భీమిలి ఎఎంసి చైర్మన్ కె.రామస్వామినాయుడు అన్నారు. సోమవారం పద్మనాభం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మండు మండలాలలో గోడౌనులు,కోల్డ్ స్టోరేజ్ లు, సి సి రోడ్లు ఏర్పాటుకు ఈ ప్రతిపాదనలు పంపినట్లు ఆయన అన్నారు.అలాగే పద్మనాభం మార్కెట్ కమిటీ స్థలం గుండా పద్మనాభం కెజిబివి పాఠశాలకి రోడ్డు సౌకర్యం కల్పించడానికి స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో చర్చించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమణ,రామరాజు, గంగరాజు పాల్గొన్నారు.

## పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం.. రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్ విశ్రాంతి హాలును ప్రారంభించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**
నగర ఆర్మడ్ రిజర్వ్ ఆవరణలో నందు గతంలో కోపరేటివ్ సొసైటీ భవనము పూర్తి శిథిలావస్థలో ఉండి కార్యాలయము నిర్వహణకు అసౌకర్యముగా ఉండేది , రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ విశ్రాంతి హాలు కూడా శిథిలావస్థకు చేరుకున్నది, పై రెండు విభాగముల అభ్యర్థన మేరకు పోలీసు కమిషనర్ శంఖబ్రత ఆధునీకరికరణకు ఉత్తర్వులు ఇచ్చి పూర్తి ఆధునికరణ తర్వాత సోమవారం ప్రారంభోత్సవం చేశారు. రెండు విభాగములకు ఎయిర్ కండిషన్ సౌకర్యం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విశ్రాంతి హాలుకు బంకు బెడ్స్ కూడా సమకూర్చారు..తమకు సౌకర్యాలు అందజేసిన సీపీ కి పై రెండు విభాగముల సిబ్బంది తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.డి.సి.పి (అడ్మిన్) డాక్టర్ రాజ్ కమల్,ఏ.డి.సి.పి (ఏ.ఆర్) బి.నారాయణరావు,ఆర్ముడు రిజర్వ్ ఏసీపీలు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.





13-1P□g7exHMNWJQE.qxd:13-1P□g7exHMNWJQE.qxd 1/1/02 8:51 AM Page 1





**దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ చక్ర పూజలో నిర్లక్ష్యం**

# బాధ్యులపై చర్యలు షురూ!

**- కొందరికి నోటీసులు... మరికొందరికి స్థానచలనం**

ఇంద్రకీలాద్రి, జనవరి 11, ప్రభాతవార్త: శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఇటీవల శ్రీ చక్ర పూజలో వినియోగించే పాలు పాడైపోయిన సంఘటనపై స్థానాచార్యతో నియమించిన కమిటీ సూచనలు ప్రకారం భక్తుల మనో భావాలు, దేవస్థానం ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంతో శ్రీచక్ర నవావర్ణార్చన నిర్వహించిన అర్చకులు డి.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్య శర్మ ప్రస్తుత విధుల నుండి తొలగించారు. ఆయనకు ప్రత్యామ్నాయంగా దర్బార్ సేవ, పల్లకీ సేవ, లక్ష కుంకుమార్చన పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. అలాగే, అంతకుముందు లక్ష కుంకుమార్చన బాధ్యతలు చూస్తున్న ఏ.వి.ఎస్. రవి తేజను శ్రీచక్ర నవావర్ణార్చన అర్చకునిగా నియమించారు.

తంగిరాల సత్యనారాయణ శర్మ, శ్రీ చక్ర పూజ పరిచారిక స్టోర్సు విభాగము కె.సీతారామయ్య, సీనియర్ అసిస్టెంట్ మరియు పూజల విభాగము సిహెచ్ శైలజ (ఎన్.ఎం.ఆర్)ల విధి నిర్వహణ (డ్యూటీ) మార్చబడింది. పూజా కార్యక్రమాల్లో సమన్వయ లోపం, పర్యవేక్షణ లేకపోవడంపై పూజా విభాగం ఏ.ఈ.ఓ బి.వి. రెడ్డి, సూపరింటెండెంట్ పి. సునీత, జూనియర్ అసిస్టెంట్ టి. సుబ్రహ్మణ్యం, ఎన్.ఎం.ఆర్ శైలజలకు నోటీసులు జారీ చేస్తూ, 7 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. పూజా ద్రవ్యాల నాణ్యతను తనిఖీ చేయడంలో విఫలమైనందుకు ప్రొవిజన్ స్టోర్స్ సూపరింటెండెంట్ బి. కళ్యాణి సంజాయిషీ కోరుతూ 7 రోజుల గడువు, కె.సీతారామయ్య సీనియర్ అసిస్టెంట్ సంజాయిషీ కోరుతూ 7 రోజుల గడువు, విదులు మార్చి పరిపాలనా విభాగమునకు అప్పజెపుతూ నిర్ణయించారు. శ్రీచక్ర నవావర్ణార్చన పూజా ప్రాంతానికి సంబంధించిన సిసిటివి ఫుటేజీని సకాలంలో అందజేయని కారణంగా ఇఇ కోటేశ్వరరావు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ తక్షణమే సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. అమ్మవారి సేవలో ఇటువంటి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆలయ అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# దుర్గ గుడిలో వైభవంగా సంక్రాంతి వేడుకలు: ఇఓ

ఇంద్రకీలాద్రి, జనవరి 11, ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఈనెల 14నుండి సంక్రాంతి పండుగను వేడుకగా, వైభవంగా నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈనెల 14న బోగి పండుగ సందర్భంగా ఉదయం 5 గంటలకు బోగి మంటలు సంప్రదాబద్ధంగా నిర్వహిస్తామని, 14 నండి 16 వరకు బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తామని, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల సంకీర్తనలు, జానపద, వైదిక కళారూపాల ప్రదర్శనలు ఆలయంలో జరుపుతామన్నారు. ప్రకృతిమాతకు పశుసంపదకు కృతజ్ఞతలు తెలిపే ఈ వేడుకల్లో భక్తులు విరివిగా పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులవ్వాలన్నారు.

### భక్తుల భూరీ విరాళం

శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి భక్తులు భూరీ విరాళాలు అందించారు. అనకాపల్లికి చెందిన మొత్తం రు.4లక్షలు విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి అందించారు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కొప్పిశెట్టి శ్రీవల్లి రు.1లక్ష విరాళం ఆలయాభివృద్ధి ట్రస్టుకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# లేపాక్షిలో డిస్కౌంట్ అమ్మకాలు

**● కళాకారుల ఉపాధి పెంపే లక్ష్యం ● 10, 20, 30శాతం డిస్కౌంట్లు ● ఈ నెలాఖరు వరకూ వర్తింపు ● ఆన్‌లైన్‌లోనూ లేపాక్షి కళా రూపాల అమ్మకాలు ● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**




విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: వివిధ ప్రాంతాలకు చెందిన కళారూపాలకు మార్కెట్ కల్పించడంతో పాటు కళాకారులకు ఆర్థిక భరోసా లభించేలా లేపాక్షి షో రూమ్ ల్లో 30 శాతం వరకూ డిస్కౌంట్ అమ్మకాలు ప్రారంభించినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆయా కళారూపాలను 10, 20, 30 శాతం డిస్కౌంట్లతో అమ్మకాలు చేస్తున్నామన్నారు. సంక్రాంతి పండగ దృష్ట్యా డిస్కౌంట్ అమ్మకాలు ప్రారంభించామన్నారు. దీనివల్ల కళారూపాలను తక్కువ ధరలకే లభించడంతో పాటు అదే సమయంలో అమ్మకాలు పెరగడం వల్ల కళాకారులకు ఉపాధి పెరిగే అవకాశముందని తెలిపారు. రాష్ట్రంలో మూడు లేపాక్షి షో రూమ్‌లను వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివృద్ధి చేయనున్నామని, ఇందుకోసం ఒక్కో షో రూమ్ నకు రూ.15 లక్షల వరకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కామర్స్ లోనూ కళారూపాలను అందుబాటులో ఉంచాలని, ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో లేపాక్షి అధికారులతో మంత్రి సవిత సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సంక్రాంతి పండగను దృష్టిలో పెట్టుకుని కళారూపాల అమ్మకాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కళారూపాలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని 10, 20 30 శాతంతో డిస్కౌంట్ అమ్మకాలు ఏ మేరకు జరుగుతున్నాయో మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. లేపాక్షి షో రూమ్‌ల్లో ఈ నెలాఖరు వరకూ జరిగే డిస్కౌంట్ అమ్మకాలపై మీడియా, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలన్నారు.

### విడతల వారీగా షో రూమ్‌ల అభివృద్ధి

రాష్ట్రంతో పాటు దేశంలో ఇతర ప్రాంతాల్లో 19 లేపాక్షి షో రూమ్‌లు ఉన్నట్లు ఆ సంస్థ ఎండీ విశ్వ తెలిపారు. వాటిలో 16 షో రూమ్‌లు ఏపీలోనే ఉన్నాయన్నారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, ప్రస్తుత తరం ఆలోచనలు, అభిరుచులకు అనుగుణంగా లేపాక్షి షో రూమ్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వినియోగదారులను ఆకట్టుకునేలా ఆ నిర్మాణాలు ఉండాలన్నారు. మొదటి విడతలో విశాఖపట్నం, అనంతపురం, కడప లేపాక్షి షో రూమ్‌లను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఒక్కో షో రూమ్‌కు రూ.15 లక్షల చొప్పున వెచ్చిస్తోందన్నారు. ఇప్పటికే చేపట్టిన ఢిల్లీలో ఉన్న లేపాక్షి షో రూమ్ అభివృద్ధి పనులు గురించి మంత్రి వాకబు చేశారు. మిగిలిన 15 షో రూమ్ లను విడతల వారీగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### ఆన్‌లైన్‌లో కళారూపాల అమ్మకాలు

చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో విక్రయించినట్లు లేపాక్షి కళారూపాలను ఆన్ లైన్ లో లభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. మారుతున్న పరిస్థితులతో వినియోగదారులు షాపులకు వచ్చి కొనుగోలు చేయడానికి వెనుకాడుతున్నారన్నారు. నిత్యావసరాలు, వస్త్రాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేస్తున్నారన్నారు. వినియోగదారుల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా వివిధ ప్రాంతాలకు చెందిన కళారూపాలను ఆన్ లైన్ లో విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ భోగి మంటల్లో పడేయండి

**వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల**



విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగం వల్ల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల ఆరోపించారు. మంత్రి లోకేశ్ రెడ్ బుక్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రతి రైతు "అన్నమో రామచంద్ర" అంటూ లబోదిబోమంటూ ఏడుస్తున్నారని, వచ్చే రెండు సంక్రాంతుల్లో కూడా ప్రజల ముఖాల్లో చిరునవ్వు కనిపించక పోవచ్చని ఆమె వ్యాఖ్యానించారు. కానీ 2029 తర్వాత వచ్చే సంక్రాంతి నాటికి ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు తెచ్చే బాధ్యతను వైసిపి అధినేత జగన్ తీసుకుంటారని అన్నారు. ఈ భోగి మంటల్లో రాష్ట్రానికి కీడుగా మారిన రెడ్‌బుక్‌ను తగలబెట్టాలని శ్యామల పిలుపునిచ్చారు. ఈ రెడ్‌బుక్ పేరుతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి, జోగి రమేశ్, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేశారని ఆమె ఆరోపించారు. కోడిని కోసినా కేసు, కేక్ కట్ చేసినా కేసు అన్నట్టుగా పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రభుత్వ వ్యవస్థలు పనిచేస్తున్నాయని ఆమె తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులకు ప్రజలే తగిన సమయంలో గట్టి సమాధానం చెబుతారని, రాష్ట్రంలో మళ్లీ న్యాయం, సంక్షేమం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# బాలికల విద్య దేశాభివృద్ధిలో కీలక పాత్ర

**● ఒడిశా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు ● ఉంగుటూరులో నివేదిత గురుకులం నూతన భవనం ప్రారంభోత్సవం**




విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: బాలికల విద్య సామాజిక మార్పుకు నాంది అని పేర్కొంటూ అది దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఒడిశా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. కృష్ణా జిల్లా ఉంగుటూరులో నివేదిత గురుకులం నూతన భవనం ప్రారంభోత్సవం, అదేవిధంగా ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా గవర్నర్ మాట్లాడుతూ గురుకులం అనేది కేవలం విద్యను అందించే సంస్థ మాత్రమే కాదని, అది ఒక సంపూర్ణ జీవన విధానాన్ని బోధిస్తుందని, క్రమశిక్షణ, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. బాలికల విద్యకు అంకితమైన గురుకులం సామాజిక మార్పుకు శక్తివంతమైన కేంద్రంగా నిలుస్తుందన్నారు. బాలికల విద్యా అనేది ఒక అవకాశం కాదని, అది దేశ భవిష్యత్తును నిర్మించే మౌలిక అవసరమని బలంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నివేదిత గురుకులం పూర్తిగా బాలికల విద్యకే అంకితమై ఉండటం ఎంతో ప్రశంసనీయమన్నారు. బాలికల విద్య దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఒక బాలిక విద్యను పొందితే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుందని, ఆ కుటుంబాలు అభివృద్ధి చెందితే సమాజం బలపడుతుందని, సమాజం బలపడితే దేశం ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్య, సాంస్కృతిక చైతన్యం, సమాజ హితం కలిగిన విద్యను గురుకులం కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యకు బలమైన పునాది ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020ను తీసుకొచ్చిన సందర్భాన్ని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. ఉద్యోగార్దులుగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిగా విద్యార్థులను తయారు చేయడమే గురుకుల ముఖ్య బాధ్యతగా పెట్టుకోవాలని సూచించారు. తొలుత విద్యార్థులు హోమం ప్రక్రియ నిర్వహించడంతో పాటు కోలాటం, యోగాసనాలు, యోగ చాప్, తాడు(రోప్) యోగ, సైకిల్ విన్యాసం, జడ కోలాటం, తదితర వ్యాయామ ప్రక్రియలు ప్రదర్శించారు. అదేవిధంగా కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఇఓ ధాత్రిరెడ్డి, శ్రీ విజ్ఞాన విహార వైస్ ప్రెసిడెంట్ వల్లభనేని సుధాకర్ చౌదరి, శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఫౌండేషన్ అధినేత డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, జయరామ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యుడు దాసరి వెంకట బాలవర్ధన రావు, కెఎల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ, విహెచ్‌పి జాతీయ ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత కార్యకారిణి సభ్యుడు భాగయ్య, ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పశువైద్యశిబిరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లాకలెక్టర్ లక్ష్మీశా

# 19 నుండి పశువైద్యశిబిరాలు

విజయవాడ (గన్నవరం), జనవరి 12, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈనెల 19వ తేదీ నుండి 30 వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లాకలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. ఈమేరకు పశువైద్యాదికారుల సారధ్యంలో రెండు బృందాలను ఏర్పాటు చేసి శిబిరాలు నిర్వహించనున్నారు. ఈమేరకు సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పశువైద్యశిబిరాల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నిర్వహించే ఈ వైద్య శిబిరాల్లో పశువులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తామన్నారు. గొర్రెలు, మేకలు, లేగదూడలకు ఉచింతంగా నట్టల నివారణా మందులు ఇస్తారని, గొర్రెలకు బొబ్బల నివారణా టీకాలు, నాటుకోళ్ళకు కొక్కొర వ్యాధి నివారణ టీకాలు వేస్తారని చెప్పారు. రైతులందరూ ఈశిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మద్దు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించండి

**- ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా**

విజయవాడ (గన్నవరం), జనవరి 12, ప్రభాతవార్త: ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) ద్వారా వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాకలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లీనిక్, మరో సమావేశమందిరంలో నాన్ రెవెన్యూ పిజిఆర్ఎస్ అర్జీలను జేసి ఇలక్కియా, డిఆర్ఓ యం.లక్ష్మీనరసింహంలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇలక్కియా మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలపై విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని పూర్తిగా పరిశీలించి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేసి నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. ఈసందర్భంగా రెవెన్యూ క్లీనిక్‌కు 88 అర్జీలు, రెవెన్యూఎతర అర్జీలు 85 వచ్చాయి. వీటిలో పోలీస్ శాఖకు 19, పురపాలక శాఖ 15, పంచాయతీరాజ్ 10, డిఆర్‌డిఏ 8, వైద్య ఆరోగ్య శాఖ 5, పౌరసరఫరాల శాఖ 4 అర్జీలు వచ్చాయి. విద్యాశాఖ 3, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3, ఆర్‌అండ్‌బి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఇరిగేషన్, రవాణా, డ్వామాలకు రెండు చొప్పున అర్జీలు అందాయి.



# 300 వీధి కుక్కలు 'హత్య'

**హనుమకొండ జిల్లా ఆరెపల్లిలో కుక్కల సామూహిక హననం**

**హన్మకొండ బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త:** కుక్కలను సామూహిక హత్యలకు గ్రామ సర్పంచులు, సెక్రటరీలు, కొందరు వ్యక్తులు బాధ్యులని ఆరోపణలతో జంతు సంరక్షణ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించిన ఘోర నేరం క్రింద జంతు సంక్షేమ కార్యకర్త ఫర్జానా బ్నేగ, స్ట్రే అనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ జి ఓ) క్రూరత్వ నివారణ మేనేజర్ ఆదులాపురం గౌతమ్ శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి అధికారిక ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది. హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రం, ఆరెపల్లి గ్రామంలో కుక్కల బెడద వల్ల జనాలను కరుస్తున్నాయనే నేపం కారణంగా వీధి కుక్కలను జనవరి 6,7,8 తేదిలలో గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లు, సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్ సామూహికంగా కుక్కలను చంపమని కిందరికి చెప్పడం తో వాటిని చప్పడం జరిగింది. ఈ వ్యవహారంలో మాజీ కేంద్ర మంత్రి జోక్యం చేసుకొని సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్‌లతో మాట్లాడి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మృతిచెందిన జంతువులకు చట్ట ప్రకారం పోస్ట్‌మార్టం నిర్వహించడం కోసం ఆదేశించారని పిర్యాదు దారుడు ఆదులాపురం గౌతమ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

# మహిళాప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీ హవా!

## తొమ్మిది వికెట్ల తేడాతో యుపి వారియర్స్‌పై విజయం

**నవీముంబై, జనవరి 12:** మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హవా కొనసాగిస్తోంది. ఆర్సీబీ మహిళలు ఏకపక్ష పోరులో యూపీ వారియర్స్‌ను 9 వికెట్ల తేడాతో మట్టికరిపించారు. మ్యాచ్‌లో 47 బంతులు మిగిలి ఉండగానే ఆర్సీబి విక్టరీ నమోదుచేసింది. 143 పరుగుల ఛేదనలో ఓపెనర్లు గ్రేస్ హ్యారిస్(85) పవర్ ప్లేలోనే అర్ధ శతకంతో విరుచుకుపడింది. స్మృతి మంధాన(47 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను ముగించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జట్టులోని గ్రేస్ హ్యారిస్ నిలిచింది. సమిష్టి వైఫల్యంతో యూపీ జట్టు వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. రెండో సీజన్ విజేత ఆర్సీబీ ఛాంపియన్ ఆటతో రెండో విక్టరీ కొట్టింది. డీవై పాటిల్ మైదానంలో బౌలర్ల విజృంభణతో యూపీ వారియర్స్‌ను తక్కువకే కట్టడి చేసిన బెంగళూరు మోస్తరు లక్ష్యాన్ని ఊదిపారేసింది. యూపీ నిర్దేశించిన 144 పరుగుల ఛేదనను ఆర్సీబీ ఓపెనర్లు దూకుడుగా ఆరంభించారు. పవర్ ప్లేలోనే గ్రేస్ హ్యారిస్(85) బౌండరీలతో విరుచుకుపడింది. కెప్టెన్ స్మృతి మంధాన(47 నాటౌట్) నిదానంగా ఆడితే హ్యారిస్ మాత్రం ధనాధన్ ఆటతో యూపీ వారియర్స్ బౌలర్లను వణికించింది. డియాండ్ర డాటిన్ ఓవర్లో రెచ్చిపోయిన హ్యారిస్ వరుసగా 6, 4, 6, 6 బాది అర్ధ శతకం పూర్తి చేసుకుంది. పవర్ ప్లేలోనే యాభై కొట్టిన నాలుగో ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పింది. ఆ తర్వాత ఈ ద్వయాన్ని విడదీసేందుకు యూపీ కెప్టెన్ లానింగ్ బౌలర్లను మార్చినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు శిఖా పాండే ఓవర్లో హ్యారిస్ కవర్స్‌లో చిక్కడంతో 137 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత వచ్చిన రిచా ఘోష్(4 నాటౌట్)తో కలిసి మంధాన లాంఛనం పూర్తి చేసింది. టాస్ ఓడిన యూపీ వారియర్స్‌ను బెంబేలెత్తిస్తూ లారెన్ బెల్(1 13) వికెట్ల వేట మొదలెట్టింది. ఓపెనర్ హర్లిన్ డియల్‌ను వెనక్కి పంపి తొలి బ్రేకిచ్చింది. శ్రేయాంక పాటిల్ ఓవర్లో కెప్టెన్ మేగ్ లానింగ్(14) రాధా యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యింది. బౌండరీలతో ఆర్సీబీ బౌలర్లపై ఒత్తిడి పెంచాలనుకున్న డేంజరస్ ఫొబే లిచ్‌ఫీల్డ్(20)ను శ్రేయాంక డగౌట్ చేర్చింది. స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు పడడంతో కష్టాల్లో కూరుకుపోయిన యూపీని నదినే డీక్లెర్క్(22) మరింత దెబ్బతీసింది. తను ఒకే ఓవర్లో వరుసగా కిరణ్ నవగరి(5), శ్వేతా షెహ్రావత్(0)లను వెనక్కి పంపింది. దాంతో50పరుగులకే యూపీ జట్టు సగం వికెట్లు కోల్పోయింది. 10 ఓవర్లకు స్కోర్ 56-5. పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును డియాండ్ర డాటిన్(40 నాటౌట్) దీప్తి శర్మ(45 నాటౌట్) ఆదుకున్నారు. ఆర్సీబీ బౌలర్లను దీటుగా ఎదర్కొన్న వీరిద్దరు అజేయంగా 93 రన్స్ జోడించారు. దీనితో యూపీ నిర్ణీత ఓవర్లలో 143 పరుగులు చేసింది.



# సెలవు దినాల్లో విధులు నిర్వహించలేం

**- విఆర్‌ఓ అసోసియేషన్**

విజయవాడ, జనవరి 12, ప్రభాతవార్త: తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు మాత్రమే పనిచేస్తామని, సెలవు, పండుగ దినాల్లో పనిచేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు వెల్లడించారు. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తమ సమస్యలపై గత నెల 24న చర్చించి పరిష్కరించమని ఆదేశాలిచ్చినప్పటికి ఇప్పటివరకు ఎటువంటి చర్చ జరపలేదని, దీంతో తాము ఈనెల 4న రాష్ట్ర సంఘ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు వర్క్ టు రూల్ పాటిస్తామన్నారు. రెవెన్యూ విధులు మాత్రమే నిర్వహిస్తామని, ఎమ్మార్వో ఆఫీస్, కలెక్టర్ ఆఫీసుకు వెళ్లలేమంటూ సిసిఎల్ఏ అధికారులకు వినతిపత్రం ఇచ్చామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం బాపూజి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ ప్రభాకర్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతాల్లో కట్

**● 10 నుంచి 15 శాతం కోత ● బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు తీసుకొస్తాం ● ట్రాన్స్‌జెండర్లకు మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యులుగా నియామకం ● దివ్యాంగులను వివాహం చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం ● బాల భరోసా, ప్రణామ్ డే కేర్ సెంటర్లను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:** దివ్యాంగులను దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దివ్యాంగులను ఇతరులు వివాహం చేసుకున్నా ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. సమాజంలో ఆత్మగౌరవంతో వారు నిలబడేలా తమ ప్రభుత్వం మానవీయ కోణంలో పని చేస్తోందని తెలిపారు. సోమవారం ప్రజాభవన్‌లో చిన్నారుల కోసం 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఒక కుటుంబ సభ్యుల్లా దివ్యాంగులకు భరోసా కల్పించేందుకు ఈ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా రూ.50కోట్లు కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుని జీవితంలో ఎదగాలని దివ్యాంగులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మన రాష్ట్రంలో దివ్యాంగులకు స్ఫూర్తి.. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. వైకల్యం అనే ఆలోచనను దరి చేరనీయకుండా ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి జైపాల్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. ఆత్మస్థైర్యంతో జీవితంలో ఎదగాలన్న లక్ష్యంతో బెస్ట్ పార్లమెంటేరియన్‌గా ఎదిగిన కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి దివ్యాంగులకు ఒక స్ఫూర్తి అని చెప్పారు. ప్రణామ్ కార్యక్రమం ద్వారా వృద్ధులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులను నిరక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15శాతం కోత విధిస్తామని హెచ్చరించారు. అందుకోసం ఈ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు సైతం తీసుకు వస్తామన్నారు. తల్లిదండ్రులను నిరక్ష్యం చేసే వారిని మనమే దారిలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. తల్లిదండ్రులపై బాధ్యత లేని వారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇక ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కోఆప్షన్ మెంబర్‌గా ఒక ట్రాన్స్‌జెండర్‌ని కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులకు సూచిస్తున్నట్లు తెలిపారు. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలని, తద్వారా వారి సమస్యలపై వారు మాట్లాడుకునే అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో హెల్త్ పాలసీని తీసుకు రాబోతున్నామన్నారు. విద్య, ఉద్యోగాల భర్తీలో దివ్యాంగులకు వారి కోటాను వారికి కేటాయిస్తున్నాం. క్రీడల్లో దివ్యాంగులను ప్రోత్సహించాలని పారాలింపిక్స్‌లో విజయం సాధించిన అమ్మాయికి ఉద్యోగం ఇచ్చామన్నారు. వయోవృద్ధులకు ప్రభుత్వమే కుటుంబంగా మారి ప్రణామ్ పేరుతో డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి నూటికి నూరు శాతం వైద్యం అందించాలన్నదే మా విధానం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో హెల్త్ పాలసీని తీసుకు రాబోతున్నామన్నారు.



## సమాజ సేవలో శంకర్రావు సేవలు అమోఘం

బొబ్బిలి జనవరి 12 ప్రభాతవార్త

సమాజ సేవ కోసం కొంతమంది యువకులు ముందుకు వస్తే ఇలా గొంగాడశంకర్రావును ఆదర్శంగా తీసుకువచ్చని నిరూపించుతున్నారు. మండలంలో గొంగాడవలసలో పుట్టి తన గ్రామానికి తాను నివసించే సమాజానికి తమ వంతు ఏదో ఒక చిరు సహాయం చేయాలని గొంగాడ శంకర్రావు అనునిత్యం తపన పడుతుంటారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక మెడికల్ క్యాంపు తన గ్రామంలో ఏర్పాటు చేసి తన గ్రామమే కాకుండా చుట్టూ ఉన్న గ్రామాలు కూడా తన వంతు సేవ చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు.ఇటీవల బొబ్బిలి అభిమాని ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ స్వార్థం లేని సేవలకు శంకర్రావు అవార్డు స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అదే స్ఫూర్తితో ఈనెల 19న గ్రామంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని శంకరరావు తెలియజేశారు. బాధితులు వచ్చి వైద్యం ఉచితంగా చేయించుకోవచ్చని అన్నారు.

## అంతర విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలకు మిమ్స్ విద్యార్థులు

నెల్లిమర్ల, జనవరి 12, ప్రభాతవార్త



సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మిమ్స్ వైద్య కళాశాలకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి రామ్నాథ్ రెడ్డి, హోమియో కళాశాల హౌస్ సర్జన్ శ్రీవివేక్ కుమార్ ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.కళా వెంకట్రావు సోమవారం మీడియాకు తెలిపారు. ఈనెల 2న విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో జరిగిన ఎంపిక పోటీల్లో ఈ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు అని చెప్పారు. ఈ నెల 14వ తేదీ నుంచి నాలుగు రోజులు పాటు చెన్నై తిరుచిరాపల్లి భారతిదాసన్ యూనివర్సిటీలో జరుగనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ జట్టు తరపున పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రామ్నాథ్ రెడ్డి, వివేక్ కుమార్లను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ రాధికా రెడ్డి తోపాటు మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు ,మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ప్రవీణ్ వర్మ, లైఫ్ ట్రస్ట్ రామకృష్ణ రాజు. వర్మ , కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్ ,మిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాలరావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం ,మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ నాయక్ , వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ నీలిమ, డాక్టర్ ప్రభాకర్ వర్మ,హోమియోపతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గణేష్ అభినందించారు.

## కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే సమాచారం ఇవ్వండి..

### జూదం,కోడి పందాలపై నిషేధం : సీఐ వీఎన్ మూర్తి..

శృంగవరపుకోట,జనవరి12,ప్రభాతవార్త..



సంక్రాంతి పండుగల నేపథ్యంలో మీప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ వీఎన్ మూర్తి తెలిపారు. జూదం, కోడి,గొర్రెపోతుల పందాలపై నిషేధం ఉందన్నారు.ఎవరైనా ఆడినా, నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపినా మైనర్లకు వాహనాలు ఇచ్చినా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఎవరైనా పండుగలకు వేరే ప్రాంతాలకు వెళితే ఇంట్లో ఎటువంటి బంగారం, వెండి ఆభరణాలు ఉంచద్దని తమ వెంటే తీసుకువెళ్లాలని సీఐ తెలిపారు. పండుగ వేడుకలు కుటుంబ సభ్యులు మధ్యే జరుపుకోవాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యం పెరగాలి- ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,జనవరి12,ప్రభాతవార్త



గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యం పెరగాలని రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సోమవారం మండలంలోని పోతనపల్లిలో ప్రీమియం క్రికెట్ లీగ్ పోటీలను ఎమ్మెల్యే కోళ్ల ప్రారంభించారు. ఈసందర్భంగా క్రికెట్ లీగ్ పోటీలకు ఆమె స్వచ్ఛందంగా 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భాగంగా కోళ్లకు క్రీడాకారులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు డి.అచ్చం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కె.రాము, పాల్గొన్నారు.

## జేబీఎం పార్టీ నేత శ్రావణ్ కుమార్‌ను కలిసిన జిల్లా నాయకులు

నెల్లిమర్ల, జనవరి 12, ప్రభాతవార్త



జై భీమ్ రావ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంపల నరసయ్య కనిగిరి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అక్రమ భూ ఆక్రమణలపైన, తప్పుడు పత్రాలతో అక్రమంగా ప్రభుత్వ భూములను కాజేస్తున్న కూటమి ప్రభుత్వ భూస్వాముల పైన, జిల్లాలో దళితులపైన, ఆదివాసీల పైన జరుగుతున్న దాడులు, అక్రమ కేసులు పైన ఎస్సి, ఎస్టి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మరణాలపైన శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు వివరించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి చేయవలసిన కార్యక్రమాల పైన, ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలలో ఉండి నిరంతరం ప్రజల పక్షంగా ప్రజా గొంతును వినిపించాలని తమకు శ్రవణ్ కుమార్ సూచించారని తెలిపారు.

## స్వర్గీయ మరడాన తవిటి నాయుడు స్మారక క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతులు అందజేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

గరుగుబిల్లి జనవరి 12 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రన్నగుడి జంక్షన్ వద్ద స్వర్గీయ మరడాన తవిటి నాయుడు గారి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. ఈ క్రీడా పోటీల్లో సంతోషపురం జట్టు ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా అవతరించగా, కారివలస జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీలు మరియు ప్రథమ స్థానం సాధించిన సంతోషపురం జట్టు కు 10,000 ద్వితీయ స్థానం సాధించిన కారివలస జట్టు 5000 నగదు బహుమతులను ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి అందజేశారు. గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, కొప్పల వెలమ రాష్ట్ర డైరెక్టర్ అక్కిన మధుసూదన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మరడాన నారాయణ స్వామి, నాయకులు మరడాన తవిటి నాయుడు, విజయంకుశం, కోట భరత్, పోలినాయుడు స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రికార్డుల తారుమారుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతులు..

### కోర్టు ఆదేశాలు ఉన్నా ఆగని దౌర్జన్యం.. పోలీసుల అండతో పంటల ధ్వంసం..

శృంగవరపుకోట,జనవరి12,ప్రభాతవార్త



మండలంలోని ముసిడిపల్లి, కిల్తంపాలెం మరియు బొడ్డవర గ్రామాల్లో జిందాల్ సంస్థకు కేటాయించిన భూముల వ్యవహారం మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.రెవెన్యూ రికార్డుల తారుమారు, రైతులపై పోలీసుల దౌర్జన్యం, కోర్టు ఆదేశాల ఉల్లంఘనపై జిందాల్ రైతులు సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు.జిందాల్ పరిశ్రమ కోసం సేకరించిన భూముల రికార్డుల్లో భారీ ఎత్తున మార్పులు జరిగాయని రైతులు పిర్యాదులో పేర్కొన్నారు. సేకరించిన భూమి కంటే ఎక్కువ విస్తీర్ణాన్ని రికార్డుల్లో చూపిస్తూ జిందాల్ యాజమాన్యానికి స్థానిక తహశీల్దార్, వీఆర్వోలు అనుకూలంగా నిలుస్తున్నారని వివరించారు. గతంలో ఉన్న అడంగల్,వన్ బి రికార్డులకు ప్రస్తుత ఆన్‌లైన్ రికార్డులకు అసలు పొంతన లేదని తక్షణం ఉన్నత స్థాయి విచారణ జరిపి అక్రమంగా జిందాల్ పేరిట మారిన రికార్డులను రద్దు చేయాలని అలాగే హైకోర్టు ఆదేశాలతో మాభూముల్లో తిరిగి మేము వెళ్ళేందుకు అనుమతించాలని పిర్యాదులో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ముసిడిపల్లి, కిల్తంపాలెం బొడ్డవర గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి వేడుకలు

పార్వతీపురం, డిసెంబర్12, ప్రభాతవార్త



ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర నివాసం వద్ద సంక్రాంతి వేడుకలు సోమవారం జరిగాయి ఎమ్మెల్యే సతీమణి అనూష ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు పిల్లలకు పతంగుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేసి సందడి చేశారు. వేడుకల్లో పాల్గొన్న అందరిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర, అనూష దంపతులు ఆప్యాయంగా పలకరించి వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్రాంతి అందరికీ భోగభాగ్యాలను అందించాలని ఆకాంక్షించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

గజపతినగరం, జనవరి 12(ప్రభాతవార్త)

132కెవి గర్భం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు, నిర్వహణ పనులు చేయు కారణంగా ఈనెల 13వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు గజపతినగరం, జిన్నాం సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి ఆపరేషన్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి. రఘు సోమవారం తెలిపారు.గంగచోళ పెంట,పత్రువాడ,కొత్త బగ్గాము, పాత బగ్గాము, బంగారమ్మపేట, భూదేవిపేట,దావాలపేట, బూడిపేట,కొనిస,మెంటాడ మర్రివలస,సాలిపేట, చిట్టయ్యవలస, మధుపడ, మరుపల్లి, తమ్మారాయుడిపేట, గుడివాడ,ఎన్.జీ.ఆర్. పురం, కొత్త శ్రీరంగ రాజపురం, పాత శ్రీరంగరాజపురం, లింగాలవలస, జిన్నాం, లోగిస, కెంగువ,మల్లు నాయుడుపేట, రంగుపురం,రామన్నపేట,ఎం. వెంకటాపురం, గజపతినగరం, పురిటిపెంట, సీతారాంపురం, పిడిసిల, వేమలి, ముద్దూరు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం .. మున్సిపల్ కమిషనర్ జనార్ధనరావు

### -నెల్లిమర్లలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

నెల్లిమర్ల,జనవరి 12 ప్రభాతవార్త



స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్ ఎస్.జనార్ధనరావు అన్నారు. పట్టణంలోని శ్రీరామకృష్ణ ధ్యాన మందిరంలో సోమవారం నిర్వహించిన వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మందిరం వ్యవస్థాపకులు తిరుమలరాజు జగన్నాథరాజు, జైత్ర కన్స్ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు తదితరులతో కలిసి వివేకానంద విగ్రహానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనత వివేకానందకు దక్కుతుందన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవాసమితి కోఆర్డినేటర్ డాక్టర్ వంశీ పావని, రోటరీ పూర్వ గవర్నర్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మజ్జి సత్యనారాయణ, గాయత్రి హాస్పిటల్ ఎండి డాక్టర్ వెంకట్, ప్రముఖ కాస్మొటిక్ సర్జన్ డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ జనార్ధనరావు, పాఠశాల హెచ్ ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయినులు స్టేట్ బ్యాంక్ జంక్షన్లో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు.

## ఫీజిబిలిటీ కట్టిన రైతులపై విజిలెన్స్ దాడులు

### పండగ పూట విజిలెన్స్ దాడులతో భయబ్రాంతులకు గురి అవుతున్న రైతాంగం

మెరకముడిదాం,జనవరి 12, ప్రభాతవార్త



మండలంలో వ్యవసాయ విద్యుత్తు బోర్లు కనెక్షన్ కోసం ఫీజిబులిటీ కట్టి, కావలసిన ధ్రువపత్రాలను మండలంలో ఉన్న రైతాంగం ఆయా సంబంధిత కార్యాలయాలకు సమర్పించారు. సంబంధిత రైతులకు అనుమతి పత్రాలు రావాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో సంబంధిత రైతులు అక్రమంగా విద్యుత్తు వినియోగం చేస్తున్నారన్న సమాచారంతో 5 విజిలెన్స్ బృందాలు సోమవారం మండలంలో దాడులు చేశాయి. మండలంలో మెరక ముడిదాం, యాడిక,రాచగుమడం, ఊటపల్లి గోపన్నవలస, రామయ్య వలస, ఇప్పలవలస,బాడాం, భగీరథ పురం 32 మంది రైతులు అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్నట్లు గుర్తించి, విజిలెన్స్ దాడులు జరిపి కేసులు నమోదు చేశారు. పండగ వేల గ్రామాల్లో విజిలెన్స్ దాడులు జరగడంతో రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. విధి నిర్వహణలో విజిలెన్స్ సిబ్బంది వారి కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నప్పటికీ, విద్యుత్తు కనెక్షన్ల కోసం డబ్బులు కట్టి, కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే రైతుల్ని ఈ పండగ పూట ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం డబ్బులు కట్టిన రైతులకు విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాల్సిందిగా మండలంలో పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## సూర్యనారాయణ మృతి విచారకరం

### పార్టీకి తీవ్ర నష్టం.. జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి

గరివిడి జనవరి,12 ప్రభాత వార్త

మండలంలోని కోడూరు టిడిపి నాయకుడు అడపా సూర్యనారాయణ మృతి చెందడం విచారకరమని జిల్లా టిడిపి అధ్యక్షుడు, జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. పార్టీకి తీవ్ర నష్టమని ఆయన పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన కోడూరు టిడిపి నాయకుడు అడపా సూర్యనారాయణ కుటుంబీకులను సోమవారం కిమిడి నాగార్జున పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు. అడపా పార్టీకి అందించిన సేవలు మరువలేనివని, అంకిత భావంతో పనిచేసే వ్యక్తిని కోల్పోవటం బాధాకరమని ఆయన అన్నారు. సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగార్జున వెంట మాజీ ఎంపీటీసీ ఎలకల చిన ఎంకు నాయుడు, మీసాల గణపతి రావు, గవిడి గణేష్ తదితరులు ఉన్నారు.

## బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరం

### చెరువుకొమ్మువలసలో న్యాయ అవగాహన సదస్సు

కురుపాం. జనవరి12 ప్రభాతవార్త



బాల్యవివాహాలు జరిపితే చట్టరీత్య నేరమని కురుపాం ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ కోర్టుమెజిస్ట్రేట్ జె.సౌమ్య జోస్పిన్ అన్నారు. సోమవారం కురుపాం మండలం చెరువుకొమ్మ వలస గ్రామంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వివాహము చేయుటకు యువతకి 18 సంవత్సరాలు యువకులకు 21 సంవత్సరాలు పూర్తిగా నిండాలన అలా నిండని వారికే వివాహము జరిపితే రెండేళ్ల జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధిస్తామని చట్టంలో చెప్పబడింది అని ఆమె పేర్కొన్నారు. అలాగే న్యాయపరమైన కోర్టు కేసు ఉంటే న్యాయవాదులను నియమించుకోలేని వారు ఉంటే అటువంటి వారికి న్యాయ వాదిని నియమించడం జరుగుతుందని ఆమె అన్నారు. పాక్స్ చట్టం పై వివరించారు.న్యాయపరమైన సమస్యలు ఉంటే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని వివరించారు. ఈ అవగాహన సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు గొటారి వెంకటరావు, పారా లీగల్ కమిటీ వాలంటరీ అందవరపు కోటేశ్వరరావు, ఏఎస్ఐ వెంకటరమణ కోర్ట్ సిబ్బంది పాలకొల్లు శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబుల్ రామ మోహన్. గ్రామపెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మరో ముగ్గురు అరెస్టు

రామభద్రపురం, జనవరి12 ప్రభాతవార్త



గంజాయి కేసులో మరో ముగ్గురిని అరెస్టు చేసినట్టు బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.నారాయణరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో సోమవారం సాయంత్రం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ తెర్లాం మండలం వెలగవలస గ్రామానికి చెందిన గొర్రె శశి, ఒడిషా రాష్ట్రం పొట్టంగి బ్లాక్ పుకలికి చెందిన అనంత్ వ సాది, విశాఖపట్టణం డాబా గార్డెన్కు చెందిన వై.భానుప్రసాద్లను అరెస్టు చేశామని తెలిపారు. మండలంలోని జీలికవలస సమీపంలో ఉన్న గ్రీన్ఫీల్డ్ హైవే వద్ద మోటారు బైకుతో 5 కేజీల 700 గ్రాముల గంజాయి తీసుకువస్తుండగా వీరిని అరెస్టు చేశామని తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.500ల నగదు, 3 సెల్ఫోన్లు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసకొని రిమాండ్ నివి ఎత్తం సాలూరు కోర్టుకు తరలిం చినట్లు తెలిపారు. అలాగే జిల్లా ఎస్పీ ఏఆర్. దామోదర్ ఆదేశాల మేరకు గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కొట్టక్కి వద్ద ఒక చెక్పోస్టు ఏర్పాటు చేసి ఒడిషా నుంచి వస్తున్న గంజాయిపై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా యువత గంజాయికి బానిసై బంగారు భవిష్యత్తు పాడుచేసుకోవద్దని సూచించారు. ఎస్ఐ వెలమల ప్రసాదరావు, కానిస్టేబుళ్లు నాగార్జున, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సోషల్ ఆటిట్, గ్రామ సభలు నిర్వహించాలి- స్టేట్ రిసోర్సు పర్సన్ ఎం.గోవింద్

రామభద్రపురం, జనవరి12 ప్రభాతవార్త



మండలంలో 2024-25 సంవత్సరానికి 22 గ్రామ పంచాయ తీల్లో ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు స్టేట్ రిసోర్సు పర్సన్ ఎం.గోవింద్ తెలిపారు. ఉపాధిహామి పథకంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఈ నెల 15 నుంచి గ్రామ స్థాయిలో ఉపాధి పనులు, సామాజిక భద్రతా పించన్లపై తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. దీని కోసం ముగ్గురు డీఆర్పీలు, ఆరుగురు సోషల్ ఆడిట్ సిబ్బందిని నియమించామన్నారు. సుమారు రూ.16 కోట్ల 50 లక్షల 267ల విలువచేసే పనులపై ఈ సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సోషల్ ఆడిట్కు ప్రజాప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీవో గాలగాని త్రినాథరావు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అభ్యంతరాలను పరిష్కరించండి

కొమరాడ,డిసెంబర్ 12, ప్రభాతవార్త



కొమరాడ మండలంలో కొండ శిఖర గిరిజన గ్రామాల్లో కురుపాం శాసనసభ్యులు తోయక జగదీస్వరి ప్రతి పాదనల తో మంజూరు అయిన పలు రహదారుల నిర్మాణంలో అటవీశాఖ అభ్యంతరాలను క్లియర్ చేసి, రహదారులు నిర్మాణంనకు తగు సహకారం అందించాల్సినదిగా పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ని, జాయింట్ కలెక్టర్, జిల్లా అటవీశాఖ అధికారిని, కలిసి విన్నవించినట్లు మండల తెదేపా కన్వీనర్ శేఖర్ పాత్రుడు తెలిపారు.రహదారులు నిర్మించాడానికి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు ఘన స్వాగతం పలికిన వెంగాపురం ఎంపీటీసీ మురళి

బలిజిపేట జనవరి 12 ప్రభాత వార్త



బలిజిపేట మండలం వెంగాపురం గ్రామంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ తాత నర్సింగ్ రావుకు గ్రామ ప్రజలు మరియు సర్పంచ్ ఎంపీటీసీలు ఘన స్వాగతం పలికారు తాత నర్సింగ్ రావు తమ స్వగ్రామం అయినా గ్రామానికి వచ్చి సందర్భంగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందజేశారు మరియు అతని సేవలు కొనియాడుతూ జ్ఞాపకను అందజేశారు ఎంపిటిసి మురళి మాట్లాడుతూ మా గ్రామానికి తాత నర్సింగరావు కావడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో గులుపల్లి అమ్మడమ్మ డాక్టర్ హరి ప్రసాద్ మూర్తి మాస్టారు బండి శ్రీను గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## చీపురుపల్లి నియోజకవర్గ నాయకులతో సమావేశమైన బొత్స

గరివిడి జనవరి,12 ప్రభాత వార్త



చీపురుపల్లి నియోజకవర్గ నాయకులతో శాసన మండలి విపక్షనేత,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం సాయంత్రం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన సూచిం చారు. సమావేశంలో చీపురుపల్లి నియోజకవర్గ నాయకులు కె వి సూర్యనారాయణ రాజు,మీసాల విశ్వేశ్వర రావు, కొనిసి కృష్ణం నాయుడు,డాక్టర్ బొత్స అనూష, ముల్లు రాంబాబు,మీసాల వరహాల నాయుడు, లెంక శ్రీరాములు నాయుడు , యలకల అప్పల నాయుడు, బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## యువతతోనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు..... మెజిస్ట్రేట్ విజయ్ రాజ్‌కుమార్

గజపతినగరం, జనవరి 12 (ప్రభాతవార్త)

యువత తోనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కోర్ట్ ప్రాంగణంలో నేషనల్ యూత్ డే చేపట్టారు. ఆయన మాట్లాడుతూ, యువతే దేశానికి వెన్నెముక అన్నారు. యువత చెడు మార్గం వైపు పయనించకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్రమశిక్షణ గల జీవితాన్ని యువత అలవర్చుకోవాలని, తద్వారా మంచి ఫలితాలు సాధించగలుగుతారన్నారు. అలాగే యువతను ప్రేరేపించడం, పాజిటివ్ దృక్పథం వైపు యువతను తీసుకువెళ్లాలన్నారు. యువతలో ఆత్మవిశ్వాసం, శ్రమ, క్రమశిక్షణ, సామాజిక సేవ మరియు దేశాభిమాన భావనలను పెంపొందించాలన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జరుపుకునే నేషనల్ యూత్ డే రోజున యువత ఆయన చూపిన మార్గంలో పయనించాలన్నారు. న్యాయవాదులు ఉప్పలపాటి రమేష్ రాజు, లెంక రాంబాబు, కలిశెట్టి రామనాయుడు, సాయి శేఖర్ ,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్..పాల్గొన్న పోలీస్ అధికారులు

లక్క వరపుకోట జనవరి 12 (ప్రభాత వార్త)



సామాజిక వేత్త హిందుత్వం ను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మేధావి వివేకానంద జయంతి సందర్భంగా చందలూరు గ్రామంలో ఎస్.కోట రూరల్ సిఐ, ఎల్ కోట ఎస్సై జామి ఎస్ఐ ల ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో చందులూరు, లక్కవరపుకోట పోలీస్ సిబ్బంది కూడా టీంగా ఏర్పడి క్రికెట్ ఆడటం జరిగింది లక్కవరపుకోట గ్రామ యువత విన్నర్‌గా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ అప్పలనాయుడు మాట్లాడుతూ వివేకానంద జీవితంను ఆదర్శం గా తీసుకొని ఆరోగ్య కరమైన అలవాట్లు మంచి ఆలోచన ల తో సక్రమమైన మార్గంలో నడవాలని, ఏటువంటి దుర అలవాట్లకు బానిసలు కాకూడదని, జీవితంలో కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరాలని యువతకు సూచించారు . అనంతరం పోటీల్లో గెలిచిన విజేతలకు ట్రోఫీని బహుమతిగా అధికారులు ఇవ్వడం జరిగింది.



## యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

బండపల్లి జనవరి 12 ప్రభాతవార్త:

యువత వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకుని సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సై యు మహేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం వివేకానంద జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

మక్కువ జనవరి 12 ప్రభాతవార్త:



మండలంలోని గోపాలపురం రహదారిలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దబ్బ గడ్డ పోస్టల్ రన్నర్ జెస్సి రాణికి , ఆటో డ్రైవర్ కు గాయాలయ్యాయి. బొబ్బిలి నుండి దబ్బ గడ్డ గ్రామానికి సంక్రాంతి పండుగ నిమిత్తం హైదరాబాద్ నుండి లక్ష్మీ నాయుడు కుటుంబం ఆటోలో వస్తున్నారు. స్థానిక శాంతే స్వరం ఆలయం సమీపంలో మలుపు వద్ద దబ్బ గడ్డ నుండి ఎదురుగా స్కూటీపై వస్తున్న పోస్టల్ రన్నర్ జెస్సీ రాణి, ఆటో బలంగా ఢీకొన్నాయి. దీంతో ఆటో బోల్తా పడి డ్రైవర్ కు గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ ఇరువురిని ఆసుపత్రులకు తరలించారు.



## జిపిఎల్ విజేత "త్రివేది థండర్స

గజపతినగరం జనవరి 12 (ప్రభాతవార్త)

గజపతినగరం ప్రీమియర్ లీగ్ (జిపిఎల్) పేరిట గత మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా త్రివేది థండర్స్ నిలిచారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరిగిన ఫైనల్ పోరులో త్రివేది థండర్స్, మహేష్ వారియర్స్ తలపడగా, మొదట బ్యాటింగ్ చేసిన త్రివేది టెండర్స్ 12 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేశారు. అనంతరం 146 పరుగులు లక్ష్యముతో బరిలో దిగిన మహేష్ వారియర్స్ 7 వికెట్లు కోల్పోయి 99 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందారు. ఈ మ్యాచ్లో బ్యాట్స్మెన్ పృథ్వి 65 పరుగులు చేశాడు. అనంతరం కర్రీ నానాజీ, తుమ్మలగుంటి బుజ్జి, తాడి శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు, కరణం గణ, శంకరరావు ,ఖల్నాయక్ రాజు, బూర్ల రాము చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.

## గద్దె పై కొలువైన పోలమాంబ

మక్కువ జనవరి 12 ప్రభాతవార్త:



సంబర పోలమాంబ అమ్మవారి జాతర ప్రారంభమైంది. వనం గుడి నుండి చదురు గుడికి అమ్మవారిని ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసరావు, చైర్మన్ చిన్న తిరుపతిరావు గ్రామస్తులంతా కలిపి తీసుకువచ్చారు. సోమవారం నుండి పోలమాంబ అమ్మవా రి గటాలు సంబర గ్రామం అంత తిరువీది కార్యక్రమం జరిగి ఈ నెల 26 వ తారీఖున తొలి ఉత్సవం జరిపి 27వ తారీఖున జన్ని పేకాపు సినిమానుపై అధిరోహించనున్నాడు. అమ్మవారి జాతర మునుపటి ఏడాది కంటే అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ సిబ్బంది ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తెలిపారు.

## ఆప్కో సేవలను వినియోగించుకోవాలి!! : కిమిడి నాగార్జున

విజయనగరం, జనవరి 12 (ప్రభాతవార్త ప్రతినిధి)



జిల్లా ప్రజలందరు ఆప్కో సేవలను వినియోగించుకోవాలని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున కోరారు. సోమవారం జిల్లా సహకార కేంద్ర కార్యాలయ ఆవరణలో ఆప్కో వస్త్ర స్టాల్‌ను నాగార్జున ప్రారంభించారు. ఆప్కో వస్త్రాలు సాంప్రదాయ నైపుణ్యాలను, కళను ప్రతిబింబస్థాయి అని కొనియాడారు. విభిన్నమైన, అందమైన చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా ఉండాలని కోరారు. ఈ స్టాల్ సోమవారం నుండి శని వారం వరకు 5రోజులు నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలుకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించెందేదుకు డీసీసీబీ సంస్థ సభ్యులుగా పని చేస్తున్నామన్నారు.

## 20 లీటర్ల నాటు సారాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

కురుపాం,జనవరి12 ప్రభాతవార్త



20 లీటర్ల నాటు సారాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నవోదయం 2.0 కార్యక్ర మంలో అమలులో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కురుపాం మండలంలో గల చప్పగొట్టిలి, నీలకంఠపురం గ్రామాల పరిధిలో నాటు సారా అమ్ముతున్న చప్పగొట్టిలి గ్రామానికి చెందిన ఆరిక సుబ్బారావు, నీలకంఠాపురం గ్రామనికి చెందిన ఆరిక మురళి, రాజేష్‌ను అరెస్ట్ చేసి వారివద్ద ఉన్న 20 లీటర్ల నాటు సారా ను సీజ్ చేసి, వారిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి పంపించమని తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలి అని ప్రజలు ఎవరూ నాటుసారా తయారీ, రవాణా అమ్మకం జోలికి వెళ్ళి కేసులలో చిక్కుకో వద్దని విజ్ఞప్తి చేశారు.ఈ ఈ దాడులలో ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రీస్కూల్ పిల్లలతో సంక్రాంతి సంబరాలు

**శ్రీకాకుళం, జనవరి 12 ప్రభాతవార్త:**
ఐసిడిఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్ గూనపాలెం సెక్టార్ 41వ వార్డు దమ్మలరెల్లి వీధి, 29వ వార్డులో సంక్రాంతి సంబరాలు ప్రీ స్కూల్ పిల్లలతో జరిపించారు. ఈ సంబరాల కార్యక్రమంలో ఆ కేంద్రానికి సంబంధించిన టీచర్స్ పార్వతి,

## సీతంపేట వారపు సంతలో సంక్రాంతి పండగ సందడి

**సీతంపేట, జనవరి 12 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన సీతంపేటలో సోమవారం నిర్వహించిన వారపు సంతలో సంక్రాంతి పండగ సందడి నెలకొంది. మండల నలుమూలల నుంచి ఆదివాసీలు తమ అటవీ ఉత్పత్తులను అమ్మడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వీటిని కొనుగోలు చేయడానికి వ్యాపారులు తరలి రావడంతో జనాలతో వారపు సంత కిక్కిరిసిపోయింది. ఈ వారపు సంతలో నాటు కోళ్లు, మేకలు గొర్రిపోతులు, కొత్త ఎదురు బుట్టలు, దుస్తులు, నిత్యావసర సరుకులు, పెండ్లము, గుమ్మడికాయలు, చెట్టు పనసకాయలు, అరటికాయలు, కొత్త బెల్లం, పూర్వీకులకు అవసరమైన అన్ని వస్తువులు ఈ సంతలో లభ్యం కావడంతో వాటిని కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఒడిస్సా రాష్ట్రం పర్లాకిమిడి, బరంపూర్, భువనేశ్వర్, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, ఆముదాలవలస వంటి పట్టణాల నుంచి వ్యాపారులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంక్రాంతి పండక్కి అవసరమైన వస్తువులను ఈ సంతలో కొనుగోలు చేసుకున్నారు. అన్ని వస్తువులు ఒకే దగ్గర లభ్యం కావడంతో ఈ సంత అంత ప్రాముఖ్యత కలిగింది. ఈ సంతలో వచ్చే అటవీ ఉత్పత్తులన్నీ ఆర్గానిక్ పద్ధతిలో పోడు వ్యవసాయం కొండ ప్రాంతాలలో పండించడం వలన ఆరోగ్యానికి ఎటువంటి హాని కలకకుండా ఉండడం వలన ఈ సంతలో అటవీ ఉత్పత్తులకు అంత గిరాకీ ఉండడంతో వ్యాపారులు కొనుగోలుకు ముందుకు వస్తున్నారు.



## హెల్మెట్లు ధరించి వాహనాలు నడపండి

**సీతంపేట, జనవరి 12 ప్రభాతవార్త :**
హెల్మెట్లు ధరించి వాహనాలు నడిపి ప్రమాదాలు నివారించుకోవాలని సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు తెలిపారు. సోమవారం సీతంపేట వారపు సంతలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడప వద్దని స్పష్టం చేశారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి పండక్కి వాహనాలు మీద వచ్చినవారు ఈ ప్రాంతాల నుంచి వెళ్ళినవారు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంజీవ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 164వ జయంతోత్సవాలు

**పాతపట్నం, జనవరి 12 ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠరావు అధ్యక్షతన స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పాతపట్నం మండల టీడీపీ అధ్యక్షుడు పైల బాబ్జి, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మరియు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వివేకానంద స్వామి నేటి యువతకు ప్రేరణగా నిలిచారని, దేశ సమగ్రతను కాపాడుకోవాలని, భారతదేశం ద్వారానే ప్రపంచశాంతి వర్ధిల్లుతుందని అన్నారు. దేశంలో ప్రజలంతా కలిసికట్టుగా నిలవాలన్నారు. భారతదేశం యొక్క ఘనత ప్రపంచానికి చాటి చెప్పిన యువకుడు వివేకానంద అని, తన గురువు రామకృష్ణ పరమహంసకి వన్నెతెచ్చిన గొప్ప శిష్యుడని, భారతదేశం ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఈనాటి భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను ముందే ఊహించి ఆనాడు వివేకనందుడు భారతదేశ ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని చెప్పారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ యువకులు ఎస్.దుర్గాప్రసాద్, యు.వసంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు కె.కోటేశ్వరరావు, విజయ్ కుమార్, ఆర్ షణ్ముఖరావు, పిల్లలు, స్థానిక యువకులు, మహిళలు పాల్గొని దేశభక్తి చాటారు.

## ఎమ్మెల్యే గోవిందరావు చొరవతో ప్రహరాజపాలెంలో సిసి రోడ్ నిర్మాణం



**పాతపట్నం, జనవరి 12 ప్రభాతవార్త:**
ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవతో మండలంలోని కోదూరు పంచాయతీ ప్రహరాజపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమైంది. కాలనీ వాసుల దశాబ్దాల కల అయిన సిసి రోడ్ నిర్మాణాన్ని సుమారు రూ.3 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అంచనా నిధులతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకులు లింగు మహంతి శ్రీదేవి, రావాడ కృష్ణ, జాడ తులసి, యర్లంకి గీతా తదితర నాయకుల పర్యవేక్షణలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే నిధులు అందించి రోడ్డు పనులు చేయించడంపై స్థానిక గ్రామ స్థులతో పాటు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో నెలకొన్న రేషన్ డిపో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి గత డిసెంబర్‌లో తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి గ్రామంలోనే రేషన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నారని, ఇందుకుగాను ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే గోవిందరావు సారథ్యంలో తాము నిరంతరం కట్టుబడి ఉంటామని తెలుగుదేశం శ్రేణులు స్పష్టం చేశారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఇంజనీర్ భార్గవి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు సహ విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాతపట్నం, జనవరి 12 ప్రభాతవార్త:**



మండలంలోని కొరసవాడ గ్రామంలో 1994–95 వ బ్యాచ్ చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు రెండవ సారి ఆత్మీయ కలయిక కార్యక్రమంను కొరసవాడ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం తమతో చదువుకున్న టి.రాజ్యలక్ష్మి టీ షాపు నిర్వహిస్తూ ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయితో జీవనం సాగిస్తూ ఆమె అకాల మరణం చెందారు. 1994–95 బ్యాచ్ అందరూ కలసి కొరసవాడ ఉన్నత పాఠశాలలో తమ తోటి చదివిన విద్యార్థిని మృతి చెందడంతో సంతాప సభ ఏర్పాటు చేశారు. వారి కుటుంబ పరిస్థితి బాగులేకపోవడంతో సహ ఉపాధ్యాయులతో కలసి ఆ కుటుంబానికి విద్యార్థులు అందరూ రూ.50 వేలు సేకరించి పోస్టాఫీస్‌లో పిల్లల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పేదవాడికి అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే సతీమణి ప్రమీల



**ఆముదాలవలస, జనవరి 12 (ప్రభాతవార్త)**
నియోజకవర్గంలో తెలుగుదేశం కార్యకర్తలకు అండగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ ప్రమీల అన్నారు. సోమవారం పురపాలక సంఘంలో 16వ వార్డులో ఆబోతుల నరేష్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ మంచం పట్టడంతో ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో సీఎంఆర్ఎఫ్ నుండి 1,77,626 రూపాయలు అందజేశారు. అదే విధంగా 15వ వార్డులో పాతినవానిపేటకు చెందిన పొట్నూరు పుణ్యవతికు నరాలు, కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందుతున్నారు. వీరికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 1,90,000 రూపాయలు మంజూరైన చెక్కులను ప్రమీల అందజేశారు. ఈ సందర్భంగా కూన ప్రమీల మాట్లాడుతూ ప్రజల సమస్యలు, వైద్య అవసరాల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇంత పెద్ద సహాయం చేసిన ముఖ్యమంత్రికి మరియు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, జీడీ ప్రసాద్, కూన ఆంజనేయులు, బగాన రమణ, పాతని రమణ, పీవీకే రాజు, మనోజ్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జయశ్రీకి అభినందించిన సొండి కుల సంక్షేమ సంఘం

**కంచిలి, జనవరి 12 ప్రభాతవార్త**



2024–25 విద్యా సంవత్సరంలో ట్రిబుల్ ఐటీలో సీట్ సంపాదించిన నల్ల జయశ్రీకి సొండి కుల సంక్షేమ సంఘం అభినందించింది. సోమవారం ఉదయం సోండి కుల సంక్షేమ సంఘం సభ్యులు ఆమెను సన్మానిస్తూ రానున్న రోజుల్లో ఇంకా ఎంతో ఉన్నత ఫలితాలు సాధించి సొండి కులం ఉన్నత స్థానంలో నిలవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో రత్నాల భాస్కరరావు, షాహుకారి చిరంజీవిలు, సాహుకారి సోమేశ్వరరావు, నల్లాన జోగేశ్వరరావు చౌదరి, షావుకారి అనిల్, రత్నాల సత్యనారాయణ, నల్లన రవి, రత్నాల ప్రవీణ్, జి.హృదయ చౌదరి, కుల పెద్దలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం



**కవిటి, జనవరి 12 ప్రభాతవార్త:**
మండల పరిషత్ కార్యాలయం మేర గావ్ మేర దరహాస్ కార్యక్రమంలో భాగంగా సమీక్ష సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మన ఊరు మన సంపద సంస్కృతిని ఎలా కాపాడాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.త్రినాథ్, డిప్యూటీ ఎంపిడిఓ వరప్రసాద్, ఏం జీ ఓ బి.వి.ఎస్ రెడ్డి, అన్ని పంచాయతీల పి డి ఓలు పాల్గొన్నారు.

## వివేకానందుని బోధనలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



**కోటబొమ్మాళి, జనవరి 12 (ప్రభాతవార్త):**
స్వామి వివేకానందుని బోధనలు యువతీ యువకులు ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో పయనించాలని అధ్యాత్మికవేత్త, ప్రవచన కారుడు సనపల కరుణకుమార్ అన్నారు. సోమవారం మండలంలో గల దీప్పర్తిపాడు పంచాయతీ ఊడికలపాడు శ్రీరామమందిరంలో వివేక నందుని జయంతి సందర్భంగా ఆయన పెద్దలతో కలిసి వివేకనందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ నానాటికి సమాజం లో యువత నిర్వీర్యం అవుతుందని, యువత సన్మార్గంలో పయనించాలంటే ఆయన సూక్తులు మననం చేసుకోవడం ద్వారా జీవిత ప్రయాణాన్ని చక్కగా తీర్చిదిద్దుకోవాలని బోధించారు. ఉపాధ్యాయుడు హనుమంతు శివప్రసాద్, కుటికుప్పల సత్యన్నారాయణ, గ్రామపెద్దలు హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతే ఉపాధ్యాయుల ఆనందం

**కోటబొమ్మాళి, జనవరి 12 (ప్రభాతవార్త):**



తన వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉన్నప్పుడే ప్రతి ఉపాధ్యాయునికి ఆనందమని జర్జంగి జడ్పీహెచ్ఎస్ స్కూల్ పూర్వపు ప్రధాన ఉపాధ్యాయులు సీపాన అన్నయ్య మాస్టారు అన్నారు. 2000–2001 ఎస్.ఎస్.సీ జర్జంగి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 25 ఏళ్ల అనంతరం అందరూ ఒకే వేదిక వద్ద కలుసుకొని నాటి ఉపాధ్యాయులను సన్మానించుకొని, నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఇందులో భాగంగా నాటి ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా అన్నయ్య మాస్టారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయునికి తన వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నారు. విద్యార్థి దశ నుంచి మంచి నడవడికతో విద్యను అభ్యసిస్తే ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సత్యనారాయణ, రమణమూర్తి, దాలినాయుడు, పోలినాయుడు, రమణమ్మ, అమ్మన్నమ్మ, ధర్మారావు, అప్పలనాయుడు, త్రినాథ్, రాజేష్, కరుణాకర్, వెంకట్రావు, నాగరాజు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎనిమిది మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**వీరఘట్టం, జనవరి 12 ప్రభాతవార్త :**
మండల కేంద్రం వీరఘట్టంలోని సోమవారం అర్ధరాత్రి పోలీసులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది పేకాట రాయుళ్లని పట్టుకుని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై షణ్ముఖ రావు విలేకరులకు తెలిపారు. తాము జరిపిన దాడుల్లో వీరఘట్టం కూరాకులవీధి అంగన్వాడి బిల్డింగ్ పక్కన 8 మంది కోత పేకాట ఆడుతున్న వారిని ఎస్సై తన సిబ్బందితో కలిసి రైడ్ చేసి పట్టుకున్నారు. వీరి వద్ద నుండి 32,500 రూపాయలు నగదుతో పాటు ఆరు మొబైల్ ఫోన్స్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## చిరకాల వాంఛ నెరవేరిన వేళ... -ఆర్ అండ్ బి రోడ్డుకు 18 లక్షలు మంజూరు

**వీరఘట్టం, జనవరి 12 ప్రభాతవార్త**



ఎన్నో పోరాటాలు... ఎంతోమందికి అభ్యర్థనలు... విసిగిపోయిన బీసీ కాలనీ వాసులకు దశాబ్దాల కలను ఎట్టకేలకు నెరవేర్చారు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ. ఆర్ అండ్ బి బంగ్లా రహదారిలో వెళ్లాలంటే నరకం చూడవలసిందే. వర్షాకాలంలో అయితే ఆ దారిని పోయిన వారంతా తిట్టుకుంటూ, నానా శాపనార్థాలు పెట్టుకుంటూ, ప్రయాణించే ప్రజలకు ఎట్టకేలకు ఎమ్మెల్యే జయకృష్ణ పచ్చ జెండా ఊపి జై కొట్టారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి స్వయంగా ఆయన బీసీ కాలనీ వాసుల పడుతున్న కష్టాలను చూసి చలించిపోయి ఆ రహదారి నిర్మాణానికి 18 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు జయకృష్ణ. వీరఘట్టం పట్టణ నాయకులు, బీసీ కాలనీ ముద్దుబిడ్డ, అందరి నోట్లో నానుడిగా ఉన్న జంపు శేఖర్ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దృష్టికి ఇదే విషయాన్ని పలుమార్లు ప్రస్తావించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆయన వెనువెంటనే రహదారి మంజూరుకు నాంది పలికారు. దశాబ్ద కాలంగా ఎంతోమంది నాయకులు, కల్లబొల్లి కబుర్లు చెబుతూ ఊక దంపుడు ప్రసంగాలు ఇచ్చారే తప్ప రహదారిని మాత్రం నిర్మించిన దాఖలాలు లేవన్నారు. అయితే ప్రజల మనిషిగా, దమ్మున్న నాయకుడిగా పేరుగాంచిన జయకృష్ణ రహదారికి నిధులు మంజూరు చేయడం పట్ల బీసీ కాలనీ ప్రజలంతా తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే బీసీ కాలనీలో బీసీ కమ్యూనిటీ భవనానికి స్థలం ఉందని, ఇందుకు సరిపడే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శేఖర్ బీసీ కాలనీ ప్రజల తరఫున ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే కూడా సమ్మతంగా ఉన్నట్లు శేఖర్ తెలిపారు.

## అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



**ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సమన్వయ కర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల అలంకరించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇనుపకండరాలు, ఉక్కునరాలు, వజ్ర సంకల్పం గల యువశక్తి ఈ దేశానికి అవసరం. యువశక్తిని మేలుకొల్పిన చైతన్య దీప్తి నరేంద్రనాథ్ దత్తా అని స్వామి వివేకానంద పూర్వనామము నరేంద్ర నాథదత్తా అని శ్యాం ప్రసాద్ తెలియజేసారు. వైసిపి రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ మాట్లాడుతూ భయం లేనివారు, ఆత్మవిశ్వాసంతో వున్నవారు జీవితంలో గొప్ప విజయాలు సాదించగలరంటూయువతలో చైతన్య శక్తిని తట్టి లేపిన తత్వవేత్త స్వామి వివేకానంద అని వారి సూచనలు నేటి యువతకు మార్గ నిర్దేశం చేయగలవని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్.సి విభాగం కార్యదర్శి సల్ల దేవరాజు, ఇచ్ఛాపురం మున్సిపల్ కౌన్సిలర్ బచ్చు జగన్, ఇచ్ఛాపురం నియోజకవర్గం సోషల్ మీడియా కార్యకర్తలు వాకాడ అరుణ, చిరవూరి శిరీష, పలువురు సోషల్ మీడియా కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సంతబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త:**




మండల కేంద్రం సంతబొమ్మాళిలో స్వామి స్వామి వివేకానందుని జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సంతబొమ్మాళి యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవం శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న పిఎసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుండాలని పిలుపు నిచ్చారు. స్థానిక యువత సంఘంగా ఏర్పడి గత పదేళ్లుగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సంతబొమ్మాళి కీర్తిని పెంచారని ప్రశంసించారు. యువతరం ముందుకొచ్చి దేశాభివృద్ధిలో కూడా పాలు పంచుకోవాలని తెలియజేశారు. యువజన సంఘ ప్రతినిధులు కూచెట్టి భానుప్రకాష్,అట్టాడ సాయికుమార్, పప్పు కృష్ణారావు, కొన్న సింహాచలం, భాస్కర్, మన్మధ, రాము, రామచంద్, మహేష్ పాల్గొన్నారు.

## పోర్టు వాహనాలతో రోడ్లు ధ్వంసం : మరమ్మతుల కోసం నౌపడ ఎస్ఐకు ఫిర్యాదు




**సంతబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త**
మండలంలో నౌపడ మూడు రోడ్ల జంక్షన్ నుండి పాలనాయుడుపేట వరకు మూలపేట పోర్టు వాహనాలతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని మాజీ ఎంపీపీ ప్రతినిధి కర్రి విష్ణుమూర్తి అన్నారు. దీనిపై నౌపడ పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై నారాయణస్వామికి సోమవారం వినతిపత్రం అందించారు. రోడ్డు మొత్తం గోతులమయం కావడంతో పాటు రోడ్డుపై మట్టి పేరుకు పోవడంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణి స్తుంటే నడుము నొప్పి, కీళ్ల నొప్పులు వస్తున్నాయని, తరచూ వాహనాలు పాడవుతున్నాయని అన్నారు. ఇటీవల ఈ రోడ్డుపై ప్రమాదాలు కూడా జరిగాయని ఎస్సై దృష్టికి తెచ్చారు. దీంతోపాటు పోర్టు వాహనాలతో దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. పోర్టు యాజమాన్యంతో చర్చించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు సుగ్గు నాగిరెడ్డి, దల్లి రాజు, సుబ్బారావు ఉన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో వివేకానంద జయంతి



**కంచిలి, జనవరి 12 ప్రభాతవార్త:**
స్వామి వివేకానంద గొప్ప హిందూ సన్యాసి, ఆధ్యాత్మిక నాయకుడు, వేదాంత తత్వవేత్త, సామాజిక సంస్కర్త, ప్రఖ్యాత వక్త అని, ఆయన బోధనల ద్వారా భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చే దేశాభిమానం, ఆత్మవిశ్వాసం, సేవా భావనలను పెంపొందించే ప్రత్యేకమైన రోజు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆయన సామాజిక సేవా తత్వాన్ని గుర్తు చేసుకుంటూ జనవరి 12న సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులు స్వామి వివేకానంద జయంతిని జరుపుకున్నారు.

# శ్రీకాకుళం వార్త





## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త:**
బస్టాండ్‌లో 163వ స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా నైమిషారణ్య పీఠం అధిపతులు హిందూధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాల బ్రహ్మానంద స్వామీజీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్ కుమార్ పాల్గొన్నారు. 12 సంవత్సరాలక్రితం ఇచ్ఛాపురం బస్టాండ్‌లో వివేకానంద విగ్రహం స్థాపించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందులకు స్వామీజీ సేవలు గుర్తించి స్ఫూర్తి పొంది జడ్జి స్వామీజీని శాలువతో సత్కరించారు. ముందుగా విగ్రహానికి స్వామీజీతో కలిసి విగ్రహానికి పూల మాలతో అలంకరించారు. మాట్లాడుతూ శ్రీ బాలబ్రహ్మానంద సరస్వతీ దార్మిక సేవలు యువతకు స్ఫూర్తి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ జి పి నాగరాజు పాత్రో, డి.కృష్ణమూర్తి, కాళ్ల జైదేవ్, సంతోష్, మంగి లక్ష్మి రెడ్డీ, ఉలాసి ఎర్రయ్య రెడ్డీ, సాలిన ఢిల్లీ, బి.రామ్మూర్తి, మంగి జగన్మోహన్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కంచిలి, జనవరి 12 ప్రభాతవార్త:**



కంచిలి గ్రామంలో నివాసముంటూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోటి స్నేహితుడు ఇమిడిసెట్టి రాజు కుటుంబానికి ఆ స్నేహితులంతా కలిసి ఆర్థిక సహాయం అందజేయడం అలాగే కుటుంబానికి ఎల్లవేళలా ఏ అవసరమొచ్చినా తాము అండగా ఉంటామని కొత్తకోట నాగరాజు, కొత్తకోట గిరి, మల్లారెడ్డి మురళీమోహన్, నల్లాల మురళి, దుబ్బ లీమ్మయ్య అభయం ఇవ్వడం అందరి నోట ప్రశంసలు పొందారు. తమ వంతు సహాయంగా 16 వేల రూపాయలు నగదును కుటుంబానికి అందజేశారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ స్నేహితులమంతా అండగా ఉంటామని చెప్పారు.

## కాగితాపల్లిలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్



**సరుబుజ్జిలి, జనవరి 12 ప్రభాతవార్త**
ఆముదాలవలస నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలం కాకితాపల్లి గ్రామంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆలోచనలు, సందేశాలు యువతకు నిత్య ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావం వంటి విలువలతో యువత ముందుకు సాగితేనే బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, జిల్లా టీడీపీ స్పోక్స్ మెన్ నందివాడ గోవిందరావు, మండల టీడీపీ అధ్యక్షులు అంబాల రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలకు డొంకూరు విద్యార్థి ఎంపిక

**ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త:**



డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గత నెల అనకాపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలో బి.కార్తీక్ అండర్ 14 ఖోఖో బాల బాలికలు పోటీలలో శ్రీకాకుళం జిల్లా జట్టు తరుపు నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలో రాజస్థాన్ రాష్ట్రంలో అజ్మీర్ వేదికగా 15 నుండి 20 వరకు జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.హేమాకుమారి, పాఠశాల చైర్మన్ జానకిరావు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సీనియర్ క్రీడాకారుల అభినందన తెలియజేశారు.

## ప్రారంభమైన ఎంఆర్‌సి భవన నిర్మాణ పనులు



**వీరఘట్టం, జనవరి 12 ప్రభాతవార్త :**
మండల కేంద్రం వీరఘట్టంలోని ఎం ఆర్ సి భవన నిర్మాణానికి అడ్డంకులు తొలగి ఎట్టకేలకు పనులు ప్రారంభం అయ్యాయి. సర్వ శిక్ష అభియాన్ నిధులు నుండి 53 లక్షల రూపాయలు భవన నిర్మాణానికి మంజూరయ్యాయి. అయితే సోమవారం ఏఈ రామ కృష్ణ ఆధ్వర్యంలో పుట్టింగ్స్ పనులు ప్రారంభమై చక చకా జరిగిపోతున్నాయి. ఇదే భవనం నిర్మాణం పూర్తయితే విద్యాశాఖకు పూర్తిస్థాయిలో వసతి సమస్య తీరినట్లు అవుతుంది.


## రబీలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త:**



ఇచ్ఛాపురం మండలంలోని కీర్తిపురం గ్రామంలో నూనెగింజల జాతీయ మిషన్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వనరుల కేంద్రం, శ్రీకాకుళం ఆధ్వర్యంలో రబీ 2025–26 సీజన్‌కు సంబంధించి నువ్వులు, అపరాలు, వేరుశెనగ పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నువ్వులు, అపరాలు, వేరుశెనగ పంటల ఎరువుల యాజమాన్యం, పురుగు, తెగులు నిర్వహణపై రైతులకు విపులంగా అవగాహన కల్పించడంతో పాటు, రైతులు ఎదుర్కొంటున్న సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు శాస్త్రీయ పరిష్కారాలను సూచించారు. అదేవిధంగా యూరియా అధికంగా వాడటం వలన కలిగే దుష్ప్రభావాలు, పంట అవశేషాల కాల్చివేత వల్ల ఏర్పడే నష్టాలు గురించి కూడా రైతులకు వివరించారు. రైతులకు ట్రైసీడర్మా, నువ్వుల విత్తనాలు, భూసార పరీక్షా కార్డులు, పొటాసియం పోస్ఫోలీసింగ్ బ్యాక్టీరియా ద్రావణం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏ డి వెంకటరావు, సోంపేట సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు భవానీ శంకర్, వ్యవసాయ పరిశోధన కేంద్రం రాగోలు శాస్త్రవేత్త డాక్టర్ ఉదయ బాబు మండల వ్యవసాయ అధికారి పి.అజయ్ కుమార్, వి ఏ ఎ లు, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సీఎం ఆరా.. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ




**శ్రీకాకుళం, జనవరి 12 ప్రభాతవార్త:**
రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు. శ్రీకాకుళం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ ప్రసన్న సహా పలువురు జిల్లా అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రధానంగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ) వృద్ధి, రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) పనితీరు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ తదితర అంశాలపై ముఖ్యమంత్రి సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో ఈ పథకాల అమలు తీరును, ప్రగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయకపోవడంతో ఆందోళన

**రాజాం, జనవరి 12 ప్రభాతవార్త**



రాజాం పరిధిలో ఉన్న కొండంపేట వీర్రాజు రేషన్ డిపోలో లబ్ధిదారులకు రేషన్ బియ్యం లేవని డీలర్ చెప్పడంతో లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. సుమారు పదిమంది లబ్ధిదారులకు పైగా బియ్యం అందలేదని చెప్తున్నారు. ఈ విధంగా రేషన్ బియ్యం అందకపోవడంతో పండగ పూట కూడా పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయంపై సివిల్ సప్లై డి.టి అనంత కుమార్‌ను వివరణ కోరగా లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందేటట్లుగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దేశ రక్షణ కోసం శాస్త్రవేత్తనై..



సరిహద్దుల్లో తుపాకీ పట్టాలన్నా, యుద్ధ విమానం నడపాలన్నా 'ఆమె'కు ప్రవేశం లేని రోజులవి. అయినా ఓ సాధారణ మధ్యతరగతి అమ్మాయి అందులో చేరాలని కలలు కన్నారు. కాలం తనకి యూనిఫామ్ వేసుకునే అవకాశం ఇవ్వలేదు. కానీ, యూనిఫామ్ వేసుకున్న సైనికుడికి ఆయుధాన్ని అందించే స్థాయికి చేర్చింది. ఆమె డీఆర్డీవో డైరెక్టర్ జనరల్ (పీసీ అండ్ ఎస్ఐ) చంద్రిక కౌశిక్. ఆమె గుర్చి తెలుసుకుదాం..

నాకు చిన్నప్పటి నుంచి ఆర్మీలో చేరాలని, దేశం కోసం పోరాడాలని బలమైన కోరిక. కానీ నేను డిగ్రీ పూర్తి చేసే నాటికి(1990ల్లో) అమ్మాయిలు 'ఫైటింగ్ ఫోర్స్'లో చేరే అవకాశం లేదు. కేవలం డాక్టర్లు, నర్సులుగానే తీసుకునేవారు. అప్పుడే ఆలోచన వచ్చింది. నేను నేరుగా యుద్ధం చేయలేను.. కానీ యుద్ధం చేసే సైనికుడికి అవసరమైన ఆయుధాన్ని తయారు చేసి ఇవ్వగలను కదా! అనుకున్నా.

అలా బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఎంచుకోవచ్చు. అప్పటికి ఆ సబ్జెక్టు దేశంలోనే కొత్త. మాది బహుశా దేశంలోనే తొలి లేదా రెండో బ్యాచ్. బీఎస్సీ పూర్తయ్యాక మాస్టర్స్ చేసి 1991లో డీఆర్డీవోలో అడుగుపెట్టా. 30 ఏళ్ల ఈ ప్రయాణంలో ఎన్నో క్షిపణి వ్యవస్థలు, రాడార్ల తయారీలో భాగమయ్యాను.

అమ్మే స్ఫూర్తి... మాది ఢిల్లీ, సాధారణ మధ్యతరగతి కుటుంబం. 40 ఏళ్ల క్రితం ఒకరి సంపాదనతో నలుగురు ఆడపిల్లలను పెంచడమంటే మాటలు కాదు. అమ్మ సంతోష్ కుటుంబ బాధ్యతల్ని చక్కగా నిర్వర్తించేవారు. తను సంస్కృతంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, స్కూల్ ప్రిన్సిపల్‌గా రిటైర్ అయ్యారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందు లున్నా సర్దుకుపోవడం తానే నేర్పారు. పిల్లలకు ట్యూషన్లు చెబుతూ నేను చదువుకునేదాన్ని మేం ఖరీదైన బట్టలు వేసుకోలేదు. విలాసాలు ఎరుగం. కానీ అమ్మ ఒకే మాట చెప్పేది.. తిండి, దుస్తుల విషయంలో రాజీ పడదాం.. కానీ మీ చదువు విషయంలో మాత్రం రాజీ లేదు. అదొక్కటే మీ తలరాతను మారుస్తుంది అని. అనారోగ్యం ఉన్నా, కష్టాలు చుట్టుముట్టిన ఆవిడ ఎప్పుడూ కుంగిపోలేదు. తనే నా మొదటి రోల్ మోడల్, పరిస్థితులు ఎలా ఉన్నా సరే, ఎదుర్కోవాలి అనే ఆత్మవిశ్వాసాన్ని అమ్మే అందించింది. ముందే మేల్కొన్నాం... నా కెరియర్‌లో అత్యంత సవాలుతో కూడిన, సంతృప్తినిచ్చిన ప్రాజెక్ట్.. 'యాంటీ డ్రోన్ సిస్టమ్' (సరిహద్దుల్లో డ్రోన్లతో జరిగే అక్రమ రవాణా అడ్డుకోవడం). ఆరేళ్ల కిందట ప్రపంచం ఇంకా డ్రోన్ దాడుల గురించి పెద్దగా భయపడట్లేదు. కానీ మన సరిహద్దుల్లోకి మాత్రం వాటితో ఆయుధాలు, డ్రగ్స్ రవాణా అయ్యేవి. అప్పుడు మా బృందం రంగంలోకి దిగింది. ఒక డ్రోను పసిగట్టడానికి రాడార్, దాన్ని జామ్ చేయడానికి జామర్, అవసరమైతే కాల్చడానికి లేజర్.. ఇలా మీరు ల్యాబ్లతను ఒక్కచోట చేర్చి ఓ అద్భుతమైన రక్షణ కవచాన్ని తయారు చేశాం. శత్రువు ఆలోచించేలోపే మనం పరిష్కారం కనుగొన్నాం. రెండు రెట్లు కష్టపడాల్సిందే! సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో, ముఖ్యంగా డీఆర్డీఓలో మహిళల సంఖ్య ఇంకా 20 శాతం మించలేదన్నది వాస్తవం. నిజం చెప్పాలంటే, ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదగడం అంత సులువు కాదు. ఆఫీసులో ఎంత పెద్ద సైంటిస్ట్ అయినా, ఇంటికి వెళ్లాక అమ్మగా, భార్యగా బాధ్యతలు మోయాల్సిందే. పురుషులతో సమానంగా గుర్తింపు రావాలంటే మనం వాళ్లకంటే రెట్టింపు కష్టపడాలి. కానీ, సహకరించే కుటుంబం దొరకడం నా అదృష్టం. పిల్లల్ని స్వతంత్రంగా పెంచండి. చిన్నప్పటి నుంచే వాళ్ల పనులు వాళ్లు చేసుకునేలా అలవాటు చేస్తే.. మన కెరియర్‌కి అదే పెద్ద సపోర్ట్. ◻

# ఈ అలవాట్లతో అందం దెబ్బతింటుంది



సౌందర్యపరంగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా. ఇందుకు మనం పాటించే కొన్ని అలవాట్లే కారణమంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసు కుందాంరండి..

**తరచుగా తాకుతున్నారా?** రోజూ వివిధ పనులు చేసే మన చేతులతో తలుపులు, డోర్ నాబ్స్, పెన్నులు, టేబుల్స్.. ఇలా రకరకాల వస్తువులను తాకుతాం. ఫలితంగా వాటిపై ఉన్నమ్ము, ధూళి, దుమ్ము మొదలైనవన్నీ చేతులకు అంటు కుంటాయి. మళ్లీ అవే చేతులతో ముఖాన్ని కూడా తాకుతున్నాం. చర్మ రంధ్రాల్లోకి చేరి చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి పదే పదే ముఖాన్ని చేత్తో తాకకుండా జాగ్రత్తపడాలి. అలాగే ముఖం. కడుక్కునే ముందు చేతులను శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమేనని నిపుణులు చెబుతున్నారు.

**మేకప్ తొలగించుకోకపోయినా..** కొన్ని రకాల మేకప్ ఉత్పత్తుల చర్మం మీద ఒక పల్చని పొరను ఏర్పరచి మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండేలా. కాబట్టి ఇలాంటి ఉత్పత్తులను ఉపయోగించిన ప్పుడు మేకప్ త్వరగా తొలగించుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే చర్మం నిర్జీవంగా మారడం, మొటిమలు రావడం.. తదితర చర్మ సమస్యలు తలెత్తుతాయి. అలాగే రాత్రి పడుకునే ముందు కూడా మేకప్ తొలగించుకోవడం ముఖ్యమే.

**ఫోన్ ద్వారా..** స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ వల్ల కూడా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫోన్ మాట్లాడేటప్పుడు చెవి దగ్గర్నుంచి బుగ్గల దాకా చర్మానికి ఫోన్ స్క్రీన్ తాకుతుంటుంది. ఫలితంగా ముఖానికి ఉన్న మేకప్ ఫోన్ స్క్రీన్‌కు అంటుకుంటుంది. దానిని శుభ్రం చేయకపోతే సూక్ష్మ క్రిములు దానిపై చేరతాయి. తిరిగి అదే ఫోన్ చర్మాన్ని తాకినప్పుడు అవన్నీ చర్మరంధ్రాల్లోకి చేరి.. మొటిమలు, మృతకణాలకు కారణవుతాయని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి ఎప్పటికప్పుడు ఫోన్ స్క్రీన్‌ని శుభ్రం చేయడంతో పాటు మాట్లాడేటప్పుడు కూడా ఫోన్ చర్మానిక తాకకుండా జాగ్రత్తపడాలి. ◻

## తిరుప్పావై

### 29వ పాశురము



శిత్తం శిఱుకాలే
వందున్నైచ్చేవిత్తు, ఉన్
పొత్తామరై యడియే పోత్తుం
పారుళ్ కేళాయ్
పెత్తం మేయుత్తుణ్ణుం
కులత్తిల్ పిఱందు, నీ
కుత్తేవల్ ఎంగళై క్కొళ్ళామల్
పోగాదు,
ఇత్తెపఱై కొళ్వా నన్టుగాణ్ గోవిందా,
ఎత్తెక్కు మేళఱు పిఱవిక్కుం,
ఉందన్నోడు
ఉత్తోమేయావోం ఉనక్కేనాం
ఆట్చెయ్‌వోం
మత్తెనం కామంవగళ్ మత్తేలో
రెంబావాయ్.

బాగా తెలవారకముందే వచ్చి మిమ్ములను సేవించాలి. తామరపూలవంటి సుందరము లైనట్టి పాదములకు వందనములు, మేము వచ్చిన కారణము తెలుపు వారు. పశువులను మేపుతూ జీవనం సాగించు గోపకుల వంశములో పుట్టిన మీరు అంతరంగ కైంకర్యములు మాచే స్వీకరించుట తగదు. నేడు 'పరఖి తీసుకొని వెళ్ళుటకు రాలేదు. ఓగోవిందా ఏడేడు జన్మలు మీతో విడిపోని బంధము మాకు కావలెను. దాస్యముచేయ దలచాము. మా ఇతర కోరికలను పోగొట్టుము.

ఫలం: "సంపూర్ణ శరణాగతి"

# మసాలా జంతికలు




కావాల్సినవి:
బియ్యప్పిండి రెండు కప్పులు,
సెనగపిండి ముప్పావు కప్పు,
వెన్న పావు కప్పువాము,
నువ్వులపొడిరెండు టీస్పూన్లు, పసుపు అర టీస్పూన్,
ఉప్పు తగినంత, కారం టీస్పూన్,
గరంమసాలా పొడి టీస్పూన్, చాట్మసాలా పొడి అర టీస్పూన్,


తయారీ: వెడల్పాటి పాత్రలో బియ్యప్పిండి, సెనగపిండి మిగిలిన పదార్థాలన్నీ వేసుకోవాలి. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండిని ముద్దల కలపాలి. జంతికల గొట్టంలో కొద్దిగా నూనె రాసి కొంచెం మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి మరిగించి జంతికలు వేయాలి. మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. ◻

21 చుక్కలు
మధ్యచుక్క
11 వచ్చే వరకు



అడపాల మహాలక్ష్మి
బెంగళూర్







దీప్తి. ఎన్
నంది హిల్స్
హైద్రాబాద్

18 చుక్కలు
4 వరుసలు
ఇటు అటూ వదలి
4 వరకు

# ఫుడ్ పాయిజనింగ్ కాకుండా..




బయటే కాదు.. మనం ఇంట్లో శుభ్రమైన వాతావరణంలో వండిన పదార్థాలూ కొన్నిసార్లు విషతుల్యమయ్యే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు ముఖ్యంగా ఆయా పదార్థాల్ని సరిగ్గా నిల్వ చేయకపోయినా వాటిలో సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది. అది క్రమంగా ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీస్తుందని చెబుతున్నారు. అందుకే పదార్థాలను నిల్వ చేసే విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**ఎందుకు విషతుల్యమవుతుంది?** .. సాధారణ గృహాలు ఉన్నప్పుడు వండిన ఆహార పదార్థాలను రోజంతా గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసినా ఏమీ కాదనుకుంటాం. కానీ అలాంటి పదార్థాలు మనకు తెలియకుండానే కలుషిత మయ్యే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. .. వండిన ఆహార పదార్థాలు లేదా మిగిలిపోయిన పదార్థాలను రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో షెట్టేయాలి. అది కూడా 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద మాత్రమే నిల్వ ఉంటుంది. డిస్క్ (దీ) ఆహారం వండే పాత్రలు, గరిటెలు శుభ్రంగా కడగకపోయినా అందులోని ఆహారం 3 కలుషితమయ్యే ప్రమాదం ఉంది. పచ్చి మాంసంపై ఉండే ఆహారం కూడా ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీసే ప్రమాదం ఉంది. కాబట్టి వాటిని ఇతర కాయగూరలు, పండ్లతో కాకుండా విడిగా తీసుకురావడం, నిల్వ చేయడం.. మంచిదని చెబుతున్నారు నిపుణులు. ◻

# తెర

# యూరప్‌లో 'పెద్ది' సాంగ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెద్ది. ఈ సినిమా పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. జనవరి - ఎండింగ్‌లో బుచ్చిబాబు, యూరప్ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తున్నాడట. యూరప్‌లో చరణ్ పై సాంగ్ ను షూట్ చేయనున్నారని తెలుస్తోంది. అన్నట్టు సాంగ్ తో పాటు ఓ యాక్షన్ సీన్ ను కూడా షూట్ చేస్త కాగా ఈ సినిమా క్లైమాక్స్ ఓ భారీ ప్రమాదం కారణంగా హీరో పాత్రకి కాళ్ళు పోతాయని.. అయినప్పటికీ రన్నింగ్ లో హీరో ఛాంపియన్ అవుతాడని.. సినిమా చాలా ఎమోషనల్ గా ఉంటుందని వార్తలు వస్తున్నాయి. కాగా, ఇప్పటి వరకూ చరణ్ నుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందట. బుచ్చిబాబు రాసిన ఈ సినిమా స్క్రిప్ట్ చాలా భిన్నమైందట. ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తు న్నారు. మరి పెద్ది సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రెహమాన్ ఈ చిత్రానికి స్వరాలు అందిస్తున్నారు.

# ప్రపంచవ్యాప్తంగా 183 కోట్ల మూవీ 'రాజా సాబ్'



రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన "రాజా సాబ్" మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ జర్నీ కంటిన్యూ చేస్తోంది. ఈ సినిమా 3 రోజుల్లో వరల్డ్ వైడ్ 183 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. రెండో రోజు మించిన కలెక్షన్స్ డే 3 దక్కించుకుంది ప్రెస్టీజియస్ మూవీ. హారర్ ఫాంటసీ జానర్ లో హయ్యెస్ట్ కలెక్షన్స్ అందుకున్న చిత్రంగా "రాజా సాబ్" నిలుస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు మారుతి. పీపుల్ మీడియా ఫ్యాక్టర్ బ్యానర్ పై గ్లోబల్ సినిమా స్థాయిలో గ్రాండ్ గా మూవీని నిర్మించారు ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ తమ పర్ఫార్మెన్స్ లు, అందంతో ఆకట్టుకున్నారు. సంక్రాంతి హాలీడేస్ సీజన్ లో ఫస్ట్ వీక్ "రాజా సాబ్" హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాం

# 'నందమూరి మోక్షజ్ఞ' మొదటి సినిమాకి రంగం సిద్ధం



మోక్షజ్ఞ మొదటి సినిమా 'ఆదిత్య 369'కి కొనసాగింపుగా రాబోతుంది. 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే టైటిల్ తో మోక్షజ్ఞ కథానాయకుడిగా పరిచయం కానున్నాడు. కాగా ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు క్రిష్ తెరకెక్కించనున్నాడు. ఆల్ రెడీ ఈ చిత్రం స్క్రిప్ట్ వర్క్ కూడా పూర్తి అయింది. కాగా ఈ జనవరి ఎండింగ్ లో ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో అధికారికంగా మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. అలాగే, మార్చి ఫస్ట్ వీక్ నుంచి షూటింగ్‌ను స్టార్ట్ చేసే ప్లాన్‌లో ఉన్నారట. కాగా ఈ సినిమాలోని ఇతర క్యాస్టింగ్ పై క్రిష్ ప్రస్తుతం ఫోకస్ పెట్టాడట. అన్నట్టు ఈ సినిమాలో బలమైన క్యాస్టింగ్ కూడా ఉంటుందట. అలాగే, మోక్షజ్ఞ లుక్ కూడా చాలా స్టైలిష్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఇక ఆ మధ్య తన వారసుడి ఎంట్రీ పై బాలయ్య మాట్లాడుతూ..'మోక్షజ్ఞను ఎలా ఇంట్రడ్యూస్ చేయాలో నాకు తెలుసు. మోక్షజ్ఞ కోసం ఒక ఐదు ఆరు స్క్రిప్ట్లు నా మైండ్ లోనే రెడీగా ఉన్నాయి అని చెప్పుకొచ్చారు. రచయిత సాయి మాధవ్ బుర్రా ఈ సినిమాకి డైలాగ్స్ రాస్తున్నారు.

# అనుకోకుండా ఇండస్ట్రీలోకి వచ్చా : రాణీ ముఖర్జీ



సినిమా అంటే గ్లామర్ కాదు తాను అనుకోకుండా సినీ ఇండస్ట్రీలోకి వచ్చానని, మొదటి సినిమా టైమ్ లో ఎంతో భయపడిన ఆమె, తర్వాత బాలీవుడ్ లో ఎంతో పెద్ద స్టార్ హీరోయిన్ అయినప్పటికీ, ఫస్ట్ సినిమా టైమ్ లో ఉన్న ఎనర్జీ, తడబాటును తాను ఇప్పటికీ ప్రతీ క్యారెక్టర్ లోకి తీసుకెళ్తున్నట్టు తెలిపారు. రాజా కీ ఆయేగీ బారాత్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన రాణీ, సినిమా అంటే కేవలం గ్లామర్ కాదని, అదొక బాధ్యత అని మొదటి సినిమాతోనే ఓ అవగాహన కల్పించారు. కెరీర్ స్టార్టింగ్ లోనే ఆత్మ గౌరవం కోసం పోరాడే పాత్రను చేయడంతో తర్వాత ఫ్యూచర్ లో చేసే క్యారెక్టర్లపై అది ప్రభావం చూపిందని ఆమె పేర్కొన్నారు. 1990 దశక రోజులు కెరీర్ పరంగానే కాకుండా ఎమోషనల్ గా కూడా తన లైఫ్ లో ట్రాన్స్‌ఫర్మేషన్ ను తీసుకొచ్చిందని ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ టైమ్ లో వచ్చిన సినిమాలు, బాలీవుడ్ ఆడియన్స్ లైఫ్ లో ఎంతగా పాతుకు పోయాయో అర్థం చేసుకోవడానికి తనకు సహాయపడ్డాయని, ఆడియన్సే మన విధిని డిసైడ్ చేస్తారని, తన జర్నీని గొప్పగా తీర్చిదిద్దినందుకు ఆడియన్స్ కు రాణీ ముఖర్జీ కృతజ్ఞతలు తెలిపారు. సాథియా తో రాణీ కెరీర్ టర్నింగ్ 2000వ దశకం స్టార్టింగ్ లో రాణీ ముఖర్జీ సాథియా అనే సినిమా రాణీ కెరీర్లో ఓ గొప్ప టర్నింగ్ పాయింట్ గా నిలవగా, హమ్ తుమ్ లాంటి మూవీస్ ఆమెలోని కామెడీ యాంగిల్ ను చూపించగా, బ్లాక్ మూవీ తన కెరీర్‌లో అత్యంత డిమాండ్ ఉన్న సినిమాల్లో ఒకటిగా నిరూపించబడింది.

# మనోజ్ బ్రాండ్ ఫిల్మ్



పండుగ సందర్భంగా తెలుగు ప్రేక్షకుల కోసం దీన్ని రూపొందించారు. ఇందులో సంక్రాంతి పండుగ ఆత్మీయత అంతా ఘనంగా ప్రతిబింబి స్తోంది. అలాగే నిజంగా తెలుగు ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్‌టైన్మెంట్‌ను అందిస్తామనే జీ5 హామీ మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. మన పండగ, మన ఎంటర్‌టైన్‌మెంట్, మన తెలుగు జీ5 అనే కమ్యూనికేషన్ లైన్‌తో రూపొందిన ఈ క్యాంపెయిన్, ప్రాంతీయ సంస్కృతి, ప్రేక్షకులతో జీ5కి ఉన్న గాఢమైన అనుబంధాన్ని తెలియజేస్తోంది. సంక్రాంతి సంబరాల మధ్య తెలుగు ప్రేక్షకులకు తిరుగు లేని వినోదాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ బ్రాండ్ ఫిల్మ్‌ను రూపొందించినట్లు మేకర్స్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రూపొందిం చిన సంప్రదాయ గ్రామీణ మండువ ఇంటి సెట్‌లో రూపొందించిన ఈ బ్రాండ్ ఫిల్మ్.. పండుగ సందర్భంలో కుటుంబ సభ్యుల మధ్య ఉండే అనురాగం, ఆత్మీయత, సునిశితమైన హాస్యాన్ని ఆవిష్కరించారు. ఇందులోని కథను గమనిస్తే.. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ తన గ్రామానికి బస్సులో ప్రయాణాన్ని ప్రారంభిస్తాడు. మధ్యలో మనకు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన హాస్యభరితమైన సందర్భాలు, సరదాగా సాగిన చర్చలను పరిచయం చేస్తారు.

# 'నారి నారి నడుమ మురారి' ట్రైలర్




చార్మింగ్ స్టార్ శర్వా పర్ఫెక్ట్ సంక్రాంతి ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారితో అలరించబోతున్నారు. జనవరి 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. సామజవరగమన ఫేమ్ కామెడీ మాస్ట్రో రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్, మొదటి రెండు పాటల ద్వారా భారీ అంచనాలను పెంచింది. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్ర ట్రైలర్ ఈరోజు విడుదలైంది. శర్వానంద్ రెండు డిఫరెంట్ టైమ్‌లైన్లలో, రెండు ప్రేమకథల్లో రెండు స్టైలిష్ లుక్స్‌లో కనిపించి తన కామిక్ టైమింగ్, డైనమిక్ షేడ్స్‌తో అదరగొట్టారు. సాక్షివైద్య తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటే, సంయుక్త కథకు మరింత స్పైస్ యాడ్ చేసింది. శర్వానంద్ తండ్రిగా నరేష్ మరోసారి తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు సత్య, సునీల్, సుదర్శన్, సంపత్ రాజ్‌ల కామెడీ నవ్వుల వర్షం కురిపిస్తుంది. తిరీ ఎంటర్‌టైన్ మెంట్స్ , అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ విలువలు సినిమాకు మరో బలంగా నిలిచాయి. భాను బొగవరపు కథ, నందు సవిరిగాన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. ఈ సినిమాకి ఆర్ట్ డైరెక్షన్ బ్రహ్మ కడలి, సహ నిర్మాత అజయ్ సుంకర. ఆకట్టుకునే కథనం, నవ్వులతో నిండిన స్క్రీన్‌ప్లేతో ట్రైలర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచింది. సంక్రాంతికి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్, ట్రిపుల్ మ్యాడ్‌నెస్‌తో వచ్చే ఈ సినిమా ప్రేక్షకులకు పూర్తి స్థాయి పండుగ ట్రీట్ ఇవ్వనుంది.

13-1pg10.qxd:13-1pg10.qxd 1/1/02 7:46 AM Page 1



ఆట

# న్యూజిలాండ్ వన్డేల్లో..
# వికెట్ల ఫాస్ట్ బౌలర్లు
## 5 వికెట్లు తీసిన నలుగురు హీరోలు



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు 2026ని విజయంతో ప్రారంభించింది. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో సంచలన ప్రదర్శన కనబర్చి భారీ చేజింగ్ చేసిన టీమిండియా 6 వికెట్లు కోల్పోయి టార్గెట్ సాధించింది. ఇక స్వదేశంలో జరిగిన వన్డేల్లో న్యూజిలాండ్‌తో ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో భారత బౌలర్లు కొన్ని బలమైన ప్రదర్శనలు ఇచ్చారు. భారత్‌లో కివీస్‌పై 5 వికెట్లు తీసి నలుగురు టీమిండియా బౌలర్లు రికార్డు సొంతం చేసుకున్నారు. సీనియర్ ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ షమీ స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన వన్డేల్లో రెండు సార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు. ముంబైలో జరిగిన 2023 ప్రపంచ కప్ తొలి సెమీఫైనల్లో అతను 9.5 ఓవర్లలో 7/57 అద్భుతమైన స్పెల్లింగ్‌ను అందించాడు. ఆ మ్యాచ్‌లో షమీ అద్భుతమైన బౌలింగ్‌తో డెవాన్ కాన్వే (13), రాచిన్ రవీంద్ర (13), కేన్ విలియమ్సన్ (69), టామ్ లాథమ్ (0), డారిల్ మిచెల్‌లను అవుట్ చేశాడు. అదే ప్రపంచ కప్ లీగ్ దశలో ధర్మశాలలో షమీ 5/54 గణాంకాలను కూడా నమోదు చేశాడు. మొదట బౌలింగ్ చేస్తూ, అతను విల్ యంగ్ (17) ను అవుట్ చేసి, తరువాత రచిన్ రవీంద్ర (75) ను బాగా స్లో బాల్ తో అవుట్ చేసి, లోయర్ ఆర్డర్ ను క్లీన్ చేశాడు. అలాగే ఈ జాబితాలో భారత మాజీ ఓపెనర్ క్రిస్ శ్రీకాంత్ ఒక ఆశ్చర్యకరమైన పేరు. అప్పుడప్పుడు ఆఫ్ స్పిన్నర్ అయిన అతను 146 వన్డే మ్యాచ్‌ల్లో 25 వికెట్లు పడగొట్టాడు. అతని రెండు ఐదు వికెట్లు డిసెంబర్ 1988లో న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశీ సిరీస్‌లో వచ్చాయి. విశాఖలో జరిగిన తొలి వన్డేలో శ్రీకాంత్ ఏడు ఓవర్లలో 5/27 వికెట్లు తీసుకున్నాడు. కెన్ రూథర్‌ఫోర్డ్ (67), ఇయాన్ స్మిత్ (6), ట్రెవర్ ఫ్రాంక్లిన్ (21), జాన్ బ్రేస్‌వెల్ (12), క్రిస్ కుగ్గెలీజ్న్ (4) లను అవుట్ చేశాడు. ఇండోర్‌లో జరిగిన మూడో వన్డేలో, శ్రీకాంత్ ఆరు ఓవర్లలో 5/32 వికెట్లు పడగొట్టాడు. ఇక భారత మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా 2016 అక్టోబర్‌లో విశాఖలో న్యూజిలాండ్ మ్యాచ్‌లో ఆరు ఓవర్లలో 5/18తో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఇది సిరీస్‌లో ఐదవ మరియు చివరి వన్డే. మిశ్రా రెండు మెయిడెన్ ఓవర్లు బౌలింగ్ చేయడంతో న్యూజిలాండ్ 23.1 ఓవర్లలో 79 పరుగులకే ఆలౌట్ అయింది. మిశ్రా రాస్ టేలర్ (19), బిజె వాట్లింగ్ (0), జేమ్స్ నీషమ్ (3), టిమ్ సౌథీ (0), ఇష్ సోధి (0) లను అవుట్ చేశాడు. భారత మాజీ ఆల్ రౌండర్ మనోజ్ ప్రభాకర్ 1995 నవంబర్‌లో అమృత్సర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 10 ఓవర్లలో 5/33 వికెట్లు తీసుకున్నాడు. ఆరు వన్డేల సిరీస్‌లో ఈ మ్యాచ్ రెండవది. మార్క్ గ్రేట్‌బ్యాచ్ (2), మార్టిన్ క్రో (2) లను అవుట్ చేయడం ద్వారా ప్రభాకర్ తొలి పురోగతి సాధించాడు. షేన్ థామ్సన్ (14), లీ జర్మన్ (9), డియోన్ నాష్ (0) లను కూడా అవుట్ చేసి తన ఐదు వికెట్లు పడగొట్టాడు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఫీడర్‌లో ఛాంపియన్‌గా మనుష్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఫీడర్ సిరీస్ 2026లో టాప్ సీడ్, హోమ్ ఫేవరెట్ భారత్‌కు చెందిన మనుష్ షా, కొరియా రిపబ్లిక్ కు చెందిన ర్యూ హన్నా వరుసగా పురుషుల, మహిళల సింగిల్స్ ఛాంపియన్‌లుగా నిలిచారు. ఐదు గేమ్‌ల ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో పయాస్ జైన్‌ను ఓడించి పురుషుల సింగిల్స్ ఫైనల్లో మనుష్ బలమైన పునరాగమనం చేశాడు. మొదటి రెండు గేమ్‌లను కోల్పోయిన తర్వాత, భారత ప్యాడ్లర్ 7-11, 10-12, 11-6, 11-6, 11-8 తేడాతో విజయం సాధించాడు. మరోవైపు, మహిళల సింగిల్స్ ఫైనల్ ఏకపక్షంగా జరిగింది. క్వాలిఫయర్ అనుషా కుటుంబలే అద్భుతమైన ప్రస్థానం కు ర్యూ హన్నా ముగింపు పలికింది. కొరియాకు చెందిన ర్యూ 11-6, 11-6, 11-5 తేడాతో వరుస గేమ్‌లలో గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐదు గేమ్‌ల మహిళల డబుల్స్ ఫైనల్‌లో భారతదేశపు టాప్ డబుల్స్ జోడీ సుతీర్థా ముఖర్జీ-అయిహికా ముఖర్జీలను ఓడించి, యూ యెరిన్‌తో కలిసి, కొరియా క్రీడాకారిణి ఆ రోజు తన ఖాతాలో రెండవ ట్రోఫీని జోడించింది. డబుల్స్ ఈవెంట్లలో పయాస్ జైన్ మెరిశాడు. సింగిల్స్ కిరీటాన్ని కోల్పోయినప్పటికీ, పయాస్ జైన్ డబుల్స్ విభాగాలలో విజయవంతమైన ప్రదర్శనను ఆస్వాదించాడు. సింద్రెలా దాస్‌తో కలిసి, అతను నాలుగు ఆటలలో రెండవ సీడ్ హర్మీత్ దేశాయ్ మరియు యశస్విని ఘోర్పడేలను ఓడించి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఆ తర్వాత జైన్ అంకుర్ భట్టాచార్జీతో కలిసి పురుషుల డబుల్స్ ట్రోఫీని గెలుచుకున్నాడు.



## కరాటే 1 సిరీస్‌లో.. పతకం సాధించిన తొలి మహిళ అలీషా

**న్యూఢిల్లీ:** కరాటే 1 సిరీస్ ఎ ఈవెంట్‌లో పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా అలీషా చౌదరి నిలిచి, భారత కరాటే చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. జార్జియాలోని టిబిలిసిలో పోటీ పడుతున్న అలీషా సోమవారం మహిళల కుమైట్ 55 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఇది దేశంలో ఈ క్రీడకు ఒక పురోగతి క్షణంగా నిలిచింది. అలీషా తన క్రొయేషియా ప్రత్యర్థిపై 8-0 తేడాతో ఆధిపత్య విజయంతో పతకాన్ని గెలుచుకుంది, కరాటే 1 సిరీస్ ఎ అనేది వరల్డ్ కరాటే ఫెడరేషన్ (డబ్ల్యూకెఎఫ్) కింద అత్యంత పోటీతత్వ ప్రపంచ సర్క్యూట్‌లలో ఒకటిగా పరిగణించబడుతోంది. ఈ విజయం భారతీయ కరాటేకు చాలా ముఖ్యమైనదిగా నిలిచింది. 2025లో, ఆమె ఆసియా సీనియర్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. కాగా అలీషా రెండుసార్లు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతక విజేతగా రికార్డులు సాధించింది. అలాగే దక్షిణాసియా స్థాయిలో రెండు పతకాలు గెలుచుకుంది. అలీషా రెండు సందర్భాలలో ప్రపంచ కరాటే ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఇది క్రీడలోని ఉన్నత వర్గాలలో ఆమె నిరంతర ఉనికిని ప్రతిబింబిస్తుంది. దేశీయంగా కూడా ఆమె ఆధిపత్యం ప్రదర్శించింది. ఆమె వరుసగా ఆరుసార్లు జాతీయ స్థాయిలో బంగారు పతకాలు, ఆల్ ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో వరుసగా నాలుగు బంగారు పతకాలు సాధించింది.

## హాకీ ఇండియా లీగ్‌లో..
# అగ్రస్థానానికి కళింగ లాన్సర్స్

**న్యూఢిల్లీ:** పురుషుల హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్) 2025-26 మ్యాచ్‌లో కళింగ లాన్సర్స్ జట్టు షూటౌట్‌లో 3-1 తేడాతో హాకీ ఇండియా లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ (హిల్ జిసి) పై విజయం సాధించింది. నిర్ణీత సమయంలో అజీత్ యాదవ్ (19వ నిముషం), అలెగ్జాండర్ హెండ్రిక్స్ (23) తమ తమ జట్ల తరపున గోల్స్ చేశారు. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు ఒక్క షాట్ కూడా కొట్టలేకపోయాయి. రెండో క్వార్టర్‌లో తొలి ప్రయత్నంలోనే హెచ్‌ఐఎల్ జిసి గోల్ చేసింది. కెప్టెన్ హార్దిక్ సింగ్ మిడ్‌ఫీల్డ్ నుంచి గోల్ చేశాడు. ఆ తర్వాత అజీత్ యాదవ్ (19) తన ప్రయత్నాన్ని దగ్గరి నుంచి కొట్టి డెడ్‌లాక్‌ను ఛేదించాడు. లాన్సర్స్ జట్టు గోల్‌పై రెండు షాట్లు, ఆరు పెనాల్టీ కార్నర్‌లు సాధించింది. అలెగ్జాండర్ హెండ్రిక్స్ (23) డ్రాగ్‌ఫ్లిక్‌తో చివరికి హెచ్‌ఐఎల్ జిసి గోల్ కీపర్ జేమ్స్ మజారెలోను దాటుకుని హాఫ్ టైం ముగిసే సమయానికి స్కోరును సమం చేశారు. రెండో అర్ధభాగం జిసి ఓపెనింగ్ కోసం ప్రయత్నించింది. అయితే లాన్సర్స్ ఎదురుదాడిలో అలెగ్జాండర్ హెండ్రిక్స్ ద్వారా గోల్ స్థాయికి చేరుకున్నారు. అయితే చివరి క్వార్టర్‌లో జిసి కేవలం మూడు సర్కిల్ ఎంట్రీలను నమోదు చేయగా, కళింగ కేవలం రెండు మాత్రమే చేసింది. ఏ జట్టూ లక్ష్యం వైపు షాట్ కొట్టకపోవడం తో మ్యాచ్‌ను షూటౌట్ ద్వారా నిర్ణయించారు. ఇద్దరు గోల్ కీపర్లు తొలి ప్రయత్నాల్లో ఒక్కొక్కరు గోల్ ఇచ్చిన తర్వాత, జేమ్స్ మజారెలో, జెడ్ స్నోడెన్ తదుపరి రెండు షాట్ల ను సేవ్ చేశారు. అయితే దిల్‌ప్రీత్ సింగ్ షూటౌట్‌లో కళింగ లాన్సర్స్‌కు విజయాన్ని అందించగలిగాడు. ఫలితంగా హెచ్‌ఐఎల్ స్టాండింగ్స్‌లో కళింగ అగ్రస్థానానికి చేరుకుంది.






# విజయ్ హజారే ట్రోఫీలో సెమీస్‌కు కర్ణాటక
## ముంబయిపై 55 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2026లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక ముంబైపై 55 పరుగుల తేడాతో విజయం సాధించి విజయ్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. బెంగళూరులో సోమవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో 255 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి కర్ణాటక 33 ఓవర్లలో 187/1తో ఉండగా, వెలుతురు సరిగా లేకపోవడం వల్ల ఆట ఆగిపోవడంతో వి.జయదేవన్ పద్ధతి ప్రకారం మ్యాచ్‌ను కర్ణాటకకు అప్పగించారు. దేవదత్ పడిక్కల్(81), కరుణ్ నాయర్ వరుసగా(74) నాటౌట్‌గా నిలిచారు. తక్కువ వెలుతురు కారణంగా అంపైర్ ఆటను నిలిపివేసాడు. టాస్ గెలిచి కర్ణాటక మొదట బౌలింగ్ ఎంచుకుంది, విద్యాదర్ పాటిల్ 3, విద్వత్ కావేరప్ప, అభిలాష్ శెట్టి తలా 2 వికెట్లు తీయడంతో ముంబై స్కోరు 254/8కి పరిమితమైంది. ముంబై తరఫున షమ్స్ ములాని ఒంటరి ఇన్నింగ్స్ ఆడి 86 పరుగులు చేశాడు. ముంబై ఇన్నింగ్స్ అంగ్క్రిష్ రఘువంశీ, ఇషాన్ ముల్చందాని తొలి వికెట్‌కు 36 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ముల్చందాని(20) పాటిల్ చేతిలో ఔట్ అయ్యాడు. ముషీర్ ఖాన్ కొద్దిసేపటికే పాటిల్ చేతిలో 9 పరుగులు చేసి బౌలింగ్ వేశాడు. తర్వాత రఘువంశీ(27) కూడా వైశాక్ బౌలింగ్ లో ఔటయ్యాడు. దీంతో ముంబై 15 ఓవర్లలో 57/3 స్కోరుతో నిలిచింది. హార్దిక్ తమోర్‌ను కావేరప్ప కేవలం ఒక పరుగుకే అవుట్ చేయడంతో ముంబై పరిస్థితి మరింత దిగజారింది. సిద్దేష్ లాడ్, ములాని ఇన్నింగ్స్‌ను స్థిరంగా నడిపించారు. లాడ్‌ను శెట్టి(38) అవుట్ చేసే ముందు 76 పరుగులు జోడించారు. సూర్యాంశ్ షెడ్జ్ 16 పరుగులు చేసి కావేరప్పకు బౌలింగ్ వేశాడు. పాటిల్ తనూష్ కోటియన్‌ను అవుట్ చేయడం ద్వారా 3 వికెట్లు పడగొట్టాడు. ముంబై తరఫున అత్యధిక పరుగులు జోడించిన తర్వాత శెట్టి ములానిని అవుట్ చేశాడు. సిరాజ్ పాటిల్(33) మోహిత్ అవస్థి వరుసగా(1) నాటౌట్‌గా నిలిచారు, ముంబై ఇన్నింగ్స్ 50 ఓవర్లలో 254/8 వద్ద ముగిసింది. కాగా కర్ణాటక జట్టుకు మయాంక్ అగర్వాల్ మరియు పాడిక్కల్ శుభారంభం ఇచ్చారు, కానీ అగర్వాల్(12) అవస్థి చేతిలో ఔటయ్యాడు. ఆతర్వాత పాడిక్కల్ మరియు నాయర్ తమ అజేయ అర్ధ సెంచరీలతో ఛేజింగ్‌ను స్థిరపరిచారు. తదుపరి జయదేవన్ సిస్టమ్ ఆటను నిర్ణయించింది.

# ఈక్విటీ సూచీలకు ఇండో అమెరికా చర్చల ఎఫెక్ట్
## ర్యాలీ తీసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, జనవరి 12:** ఐదు రోజుల పాటు నష్టాలు చవిచూసిన దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో గట్టెక్కాయి. అమెరికా నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడంతో సూచీలు తిరిగి పుంజుకున్నాయి. మంగళవారం నుంచే భారత్‌అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభమవుతాయని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ చేసిన ప్రకటన మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. సెన్సెక్స్,నిఫ్టీ కీలక రంగాల్లో కొత్తగా కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో రోజులో నమోదైన కనిష్ఠ స్థాయిల నుంచి సూచీలు బలంగా కోలుకున్నాయి. సెన్సెక్స్ ఒక దశలో దాదాపు 1,100 పాయింట్లు పెరిగింది. చివరకు 302 పాయింట్లు లాభపడి 83,878 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నిఫ్టీ సూచీ కూడా ర్యాలీ తీసింది. ఇంట్రాడే కనిష్ఠ స్థాయి 25,473 నుంచి కోలుకుని, 107 పాయింట్ల లాభంతో 25,790 వద్ద ముగిసింది. 100 రోజుల ఈఎంఏ (25,540-25,600) కీలక మద్దతుగా నిలిచి, మార్కెట్ పుంజుకోవడానికి సహాయపడింది. తక్షణ నిరోధం 25,800-25,870 స్థాయిల్లో ఉందని మార్కెట్ నిపుణులు చెపుతున్నారు. మార్కెట్లలో ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.05 శాతం, స్మాల్‌క్యాప్ 0.52 శాతం మేర నష్టపోయాయి. ప్రస్తుతం ఇన్వెస్టర్లు సోమవారం సాయంత్రం విడుదలయ్యే డిసెంబర్ రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాల కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే, ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌పై కూడా దృష్టి సారించారు. కమోడిటీస్ విభాగంలో, ముఖ్యంగా మెటల్స్ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. ఇటీవల జరిగిన దిద్దుబాటు తర్వాత బ్యాంకింగ్, కన్జ్యూమర్ స్టాక్స్‌లో విలువ ఆధారిత కొనుగోళ్లు జరిగాయని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్, భెల్ ఎల్‌అండ్‌టి హెచ్‌డిఎఫ్‌సి షేర్లు నష్టాలు చవిచూస్తే టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్‌బిఐ, హిందూస్థాన్‌యూనిలీవర్ షేర్లు లాభపడ్డాయి. 15న మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లకు సెలవు ప్రకటించారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90.16గా నిలిస్తే పసిడి ఔన్స్ ఒక్కంటికి 4589 డాలర్లవద్ద కొనసాగింది. బ్రెంట్ ముడిచమురు 63.02 డాలర్లవద్దట్రేడ్ అయింది.



# 14% క్షీణించిన టిసిఎస్ నికరలాభం
## రాబడుల్లో మాత్రం 5% వృద్ధి

**ముంబయి, జనవరి 12:** ఐటి దిగ్గజం టిసిఎస్ సోమవారం ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో రూ.10,657 కోట్ల నికరలాభం నమోదుచేసింది. గత ఏడాది ఇదే 3వ త్రైమాసికంలో రూ.12,380కోట్లతో పోలిస్తే నికరలాభం 14శాతం క్షీణించింది. ఆదాయం మాత్రం గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన రూ.63,973కోట్లకంటే ఐదు శాతం వృద్ధితో రూ.66,087 కోట్లకు చేరింది. ఈ ఏడాది రెండోత్రైమాసికంలో రూ.12,075 కోట్లతో పోలిస్తే నికరలాభంలో కూడా 12శాతం క్షీణత ఉంది. రాబడులు మాత్రం రెండుశాతం పెరిగాయి. కంపెనీ రెండు డివిడెంట్లు కూడా ఇచ్చింది. మూడో మధ్యంతర డివిడెండ్ ఒక్కోషేరుకు రూ.11 చొప్పున చెల్లించనున్నట్లు టిసిఎస్ ప్రకటించింది. స్పెషల్ డివిడెండ్ కింద ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.46 చొప్పున చెల్లించేందుకు టిసిఎస్ బోర్డు ఆమోదం తెలిపింది. ఈనెల 17వ తేదీని రికార్డుతేదీగా ప్రకటిస్తే ఫిబరవరి 3న చెల్లింపులుచేస్తామని టిసిఎస్ సిఇఒ ఎండి కె కృతివాసన్ తెలిపారు. ఎఐ నుంచి వచ్చే ఆదాయం 17శాతం వృద్ధిచెంది 1.8 బిలియన్ డాలర్లకు చేరిందని తెలిపారు. సమీక్ష త్రైమాసికంలో 9.3 బిలియన్ డాలర్ల కొత్త ఆర్డర్లు వచ్చాయన్నారు. అలాగే కంపెనీలో ఉద్యోగుల సంఖ్య కూడా క్షీణించింది. గడచిన మూడునెలల్లో ఉద్యోగులసంఖ్య 11,151 తగ్గినట్లు ఎక్స్ఛేంజిలకిచ్చిన నివేదికలో తెలిపింది. దీనితో మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,82,163కి చేరింది. కొత్త లేబర్ ఓడ్‌వల్ల తమ ఆదాయంపై రూ.2128 కోట్లప్రభావం పడింది కంపెనీ వెల్లడించింది. ఫలితాల నేపథ్యంలో టిసిఎస్ షేరు విలువ బిఎస్‌ఇలో 0.86శాతం లాభంతో రూ.3235.70వద్ద ముగిసింది.

# 11.14% తగ్గిన హెచ్‌సిఎల్ నికరలాభం



**ముంబయి, జనవరి 12:** హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఐటి సేవల కంపెనీ మూడోత్రైమాసికంలో 11.14శాతం నికరలాభాల్లో క్షీణతను ఎదుర్కొంది. మార్కెట్ల తర్వాత ఆర్థిక ఫలితాలనుప్రకటించిన సంస్థ మూడోత్రైమాసికంలో రూ.4082 కోట్లు వచ్చిందని, అదే గత ఏడాది ఇదేకాలంలో 4594 కోట్లు వచ్చినట్లు చూపించింది. లేబర్ కోడ్‌లకోసం కేటాయింపుఇఉ 956 కోట్లకారణంగానే నికరలాభాల్లో క్షీణత వచ్చిందని తేలింది. కంపెనీ రాబడులు డిసెంబరు త్రైమాసికంలో రూ.33,872కోట్లుగా ఉంది. ఆరుశాతంపెరిగాయి. గత ఏడాది ఇదేకాలంలో వచ్చిన రాబడులకంటే 13.3శాతంపెరిగాయి. స్థిరమైన కరెన్సీ విలువలపరంగా రాబడులు త్రైమాసికం వారీగాచూస్తే 4.2శాతం, వార్షిక పద్ధతిలోచూస్తే 4.8శాతంపెరిగాయి. కంపెనీ మూడో త్రైమాసికంలో మొత్తం రాబడులు 34,257 కోట్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం 30,367 కోట్లనుంచి 12.8శాతంపెరిగింది. సేవలరంగపరంగా రాబడులు స్థిరంగా ఉన్నాయి. 1.8శాతం పెరిగింది. అడ్వాన్స్డ్ ఎఐనుంచి రాబడులు 20శాతంపెరిగాయి. 146 మిలియన్ డాలర్లుగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. పన్నుల చెల్లింపులకుముందున్న నిర్వహణ లాభాలు రూ.6285 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదేకాలంలో వచ్చిన లాభాలకంటే 8శాతంపెరిగాయి. మాక్లయింట్లకు పారిశ్రామికరంగాలు, సేవలరంగాలపరంగా ఎఐ డిమాండ్‌కు అనుగుణంగా సేవలు అం దిస్తామని కంపెనీ సిఇఒ ఎండి సి విజయ్‌కుమార్ తెలిపారు.

# రిటైల్ ద్రవ్యోల్బణం 1.66%
## కొన్ని రంగాల ఉత్పత్తులు పెరగడమే కీలకం




**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్ రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరు నెలలో 1.66 శాతానికి చేరింది. అదే నవంబరులో 0.71శాతం ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం నెలతిరిగేసరికి గణనీయంగాపెరిగిందని కేంద్ర అర్ధగణాంకశాఖ తెలిపింది. పర్సనల్‌కేర్ ఉత్పత్తులు, మాంసం, చేపతలు, కోడిగుడ్లు, చక్కెర, బేకరీ ఉత్పత్తుల ధరల్లో పెరుగుదలవల్లనే ద్రవ్యోల్బణం పెరిగిందని తెలుస్తోంది. వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు 28.07శాతంపెరిగాయి. మాంసం, చేపలు 5.12శాతం పెరిగితే కోడిగుడ్లు 4.76శాతం పెరిగాయి. ఇక కూరగాయల దరలు, పప్పుదినుసులు ధరలు కొంతమేర తగ్గాయి. కూరగాయల ధరలు 18శాతం తగ్గితే పప్పుదినుసులధరలు 15శాతంవరకూ తగ్గాయి. ఆహార ద్రవ్యోల్బణం మాత్రం ప్రతికూలంగానే ఉంది. డిసెంబరులో మైనస్ 2.71 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహారధరలు 3.08శాతం క్షీణించాయి పట్టణప్రాంతాల్లోకూడా 2.09 శాతం మేర క్షీణించాయి. ఆహార ఉత్పత్తులధరలు మాత్రం పెరిగాయి. కీలక ద్రవ్యోల్బణం గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబరునెలకుగాను 0.76శాతంగా ఉంది. పట్టణప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 2.03శాతంగా ఉంది. ఇక గృహనిర్మాణం, విద్య, ఆరోగ్యరంగాలపరంగా కూడా కొంతమేర సడలింపులు జరిగాయి. 2.95శాతంనుంచి 2.86 శాతంగా ఉన్నాయి. విద్యారంగానికి సంబంధించి 3.232శాతం, ఆరోగ్య రంగపరంగా 3.43శాతంమేర నమోదయ్యాయి. రవాణా రంగంపరంగా స్వల్పంగా క్షీణించింది. 0.88 నుంచి 0.76శాతానికి చేరింది. ఇక ఇంధనం, విద్యుత్‌రంగాల పరంగా 1.97శాతం, 2.32శాతంగా నమోదయినట్లు కేంద్ర మంత్రిత్వశాఖ ప్రకటించింది.

# రికార్డుస్థాయిలో ఇవి సేల్స్



**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్‌లో విద్యుత్ వాహనాల మార్కెట్ శరవేగంగా పెరుగు తోంది. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు 8శా తంగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ వాహన్ పోర్టల్ డేటానుచూస్తే ఈవీ సేల్స్ 2.3 మిలియన్ యూనిట్లుగా ఉన్నాయి. ఇండియా ఎనర్జీ స్టోరేజి అలయన్స్ ప్రకారంచూస్తే విద్యుత్ టూవీలర్లు ఈవీ సేల్స్‌లో భారీ వృద్ధితో ఉన్నాయి. 1.28 మిలియన్ యూ నిట్లుగా ఉన్నాయి. మొత్తం ఈవీ సేల్స్‌లో 57శాతంవాటాతో ఉన్నాయి. ఎలక్ట్రిక్ త్రీవీలర్లు కూడా 0.8మిలియన్లుగా ఉన్నాయి. మొత్తం ఈవీ సేల్స్‌లో 35శాతంగా ఉన్నాయి. నాలుగు చక్రాల వాహనాలపరంగా 1.75 లక్షలయూనిట్లు విక్రయాలు జరిగాయి. చిన్న, తేలికపాటి వాణిజ్య వాహణాలు, గూడ్స్ కారియర్లు ఎక్కువ ఉన్నాయి. భారత్ ఆటోమొబైల్ మార్కెట్ 2025లో 28.2 మిలియన్‌ల రిజిస్ట్రేషన్లు నమోదుచేసింది. వీటిలో టూవీలర్ వాటాయే 72శాతంగా ఉంది. ఇక ప్యాసింజర్ కార్లు 4.4 మిలియన్ యూనిట్లు ఉంటే ట్రాక్టర్లు ఇతర వ్యవసాయసంబంధిత వాహనాలు 1.06 మిలియన్ల యూనిట్లు ఉన్నట్లు వాహన్‌పోర్టల్ గణాంకాలుచెపుతున్నాయి.




# భారత్ ఆర్థికవృద్ధి 7.4%: ఫిట్జ్ రేటింగ్స్ బిఎంఐ అంచనా

**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్ ఆర్థికవృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4శాతం ఉంటుందని, వచ్చే ఏడాది అంటే 2027 ఆర్థికసంవత్సరానికి ఏడుశాతంగా ఉంటుందని ఫిట్జ్ గ్రూప్ కంపెనీ బిఎంఐ అంచనావేసింది. ప్రభుత్వ విదివిధానాలు సానుకూల తవల్లనే ఆర్థిక వృదిద సానుకూలం అవుతుందని అంచనావేసింది. జిడిపి వృద్ధి 7.4శాతం ఉంటుందని ఇప్పటికే కేంద్ర అర్ధగణాంకశాఖ వెల్లడించింది. ఈ ఆర్థికసంవత్సరంలో రెండో అర్థ భాగంలో వార్షిక ప్రాతిపదికన ఏడుశాతం వరకూ చేరుతుందని అంచనావేసింది. ముందస్తు అంచనాలు 7.2శాతంగా ఉంటే వాటిని 7.4 శాతానికి సవరించింది. అలాగే వచ్చే సంవత్సరానికి కూడా 6.6శాతంగా వేసిన అంచనాలను సవరించి 7శాతంగా ప్రకటించింది. మూడో త్రైమాసికంలో అయితే తొమ్మిది శాతానికిపైగా వివిధ రంగాల్లో వృద్ధికనిపించిందని చెపుతోంది. మొదటిత్రైమాసికంలో 7.8శాతం, రెండో త్రైమాసికంలో 8.2శాతం చొప్పున నమోదయ్యాయి. జిఎస్టీ సంస్కరణలు, వ్యక్తిగత ఆదాయపపన్ను వ్యవస్థల్లో సడలింపులు, పన్నుభారం తగ్గింపులతో ఆర్థికవృద్ధికి ఆస్కారం ఏర్పడినట్లు తెలుస్తోంది. దీనికితోడు రిజర్వుబ్యాంకు కూడా ఇప్పటివరకూ మొత్తంగా 125 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రభుత్వం కొత్త లేబర్‌కోడ్‌లను కూడా అమలులోకి తెచ్చింది. అలాగే స్థానిక బీమాసంస్థల్లో విదేశీ ఇన్వెస్టర్లకు 100శాతంపెట్టుబడులకు కూడా సడలింపులు రావడంతో వృద్ధి వేగవంతం అవుతుందని బిఎంఐ అంచనా.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.